## నేడు భూఅయస్కాంత తుపానులు



2


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - ఆదివారం 14 సెప్టెంబర్ 2025 | సంపుటి: 9 | సంచిక: 256 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## బెయిల్‌పై 2 నెలల్లో నిర్ణయించాలె

హైకోర్టులకు సుప్రీంకోర్టు సూచన



2

# మీవెంటే ఉంట

## మణిపూర్ హింసాబాధితులతో మోడీ



**ఇంఫాల్, సెప్టెంబర్ 13 :** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోడీ.. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత పీఎం ఆ రాష్ట్రానికి వెళ్లారు. జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం ఆ రాష్ట్రానికి వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ''మణిపూర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపూర్‌లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటుందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను'' అని మోడీఅన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కృష్ణా నీటి వాటాలో ఒక్క చుక్కా వదులుకోం



### అవసరమైన ఆధారాలన్నీ సిద్ధం చేయండి

### గత ప్రభుత్వం కృష్ణా జలాల వాటాలో తెలంగాణకు అన్యాయం చేసింది

### 23 నుంచి కృష్ణా ట్రిబ్యునల్ ఫైనల్ హియరింగ్

### ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, మనం బ్యూరో :** కృష్ణా నదిలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే... రాష్ట్రానికి చెందాల్సిన నీటివాటాలో ఒక్క చుక్క కూడా వదులుకునేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రి ఉత్తమ్, సాగునీటి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని అధికారులను ఆదేశించారు. ఇంత కాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతంగా వాదనలు వినిపించాలన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించతలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలనీ, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ...మిగతా 2లో

**కృష్ణా జలాల్లో 71 శాతం వాటా సాధిస్తం** 2

## మరో 2 రోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13 :** రాష్ట్రంలో రాగల రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తాంధ్ర తీరాలకు ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ అల్పపీడనం కారణంగా రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, కొన్నిసార్లు 60 కిలోమీటర్ల వేగాన్ని కూడా చేరుకోవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# దేశంలోనే తొలి ఏఐ గ్రామం!

## అడవి శ్రీరాంపూర్





తెలంగాణకే గర్వకారణంగా మారనున్న ఏజెన్సీ పల్లె

రేవంత్ రెడ్డి ప్రభుత్వ 'కోటి ఇళ్లకు టీ ఫైబర్' పథకం వల్లే ఇది సాధ్యం 2

ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఎంపిక



# హౌజింగ్ ఫండ్ ఏర్పాటు చేయండి

### పన్ను చెల్లింపుదారుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలంటూ కేంద్రానికి సుప్రీం సూచన



**ఢిల్లీ, సెప్టెంబర్ 13 :** పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక 'నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది.నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్లతో ...మిగతా 2లో

# ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలిచ్చే అంశం పరిశీలిస్తం

### అక్రమ మద్యం, డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపండి

### ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, మనం బ్యూరో :** గంజాయి, డ్రగ్స్, నాటుసారా, ఎన్డీపీఎల్ నేరాలపై ఉక్కుపాదం మోపాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆయుధాలు ఇచ్చే అంశంలో నిబంధనలు ఏం చెప్తున్నాయి? దీనికి ఉన్న అడ్డంకులు ఏంటి? ఇతర రాష్ట్రాలలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆయుధాలిచ్చారా? దీని కోసం ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. నాంపల్లిలోని రాష్ట్ర అబ్కారీ భవన్‌లో ఆబ్కారీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్టీఎఫ్, డీపీఎఫ్, అధికారుల పనితీరుపై మంత్రి సమీక్ష ...మిగతా 2లో

# కేటీఆర్.. నీది రాహుల్‌ను విమర్శించే స్థాయి కాదు

### ఎమ్మెల్యేల ఫిరాయింపుపై మాట్లాడే అర్హత నీకు లేదు

### కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే కిషన్‌రెడ్డి ఏం చేస్తున్నరు?

### ఎమ్మెల్యేలు అభివృద్ధి కోసం సీఎంను కలిస్తే పార్టీ మారినట్టేనా?

### మీడియా సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, మనం బ్యూరో :** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేటీఆర్ తన స్థాయిని మరిచి రాహుల్ గాంధీపై మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ మీ స్థాయి ఏంది? మీ కుటుంబ స్థాయి ఏంది? రాష్ట్ర సంపదనంతా కొల్లగొట్టిన మీ కుటుంబం ఎక్కడా? దేశం కోసం సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబం ఎక్కడ? అని నిలదీశారు. నిఖార్సైన తెలంగాణవాది జస్టిస్ సుదర్శన్ రెడ్డి బరిలో ఉంటే సిగ్గు లేకుండా దూరం ఉన్నారంటే బీజేపీతో లోపాయికారి ఒప్పందం ఏమేరకు ఉందో అర్థమవుతోందన్నారు. ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాల్సిన బాధ్యత మీది నాది కాదు, ఇది స్పీకర్‌కు ఎమ్మెల్యేలకు మధ్య జరుగుతున్న వ్యవహారమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో స్పీకర్‌కు వివరణ ఇస్తారనీ, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన మీ చరిత్ర అందరికీ తెలుసన్నారు. తమ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యేలు సీఎంను కలిస్తే పార్టీ మారినట్టా? అని ప్రశ్నించారు. సీఎంగా రేవంత్ రెడ్డి అన్ని పార్టీల ఎమ్మెల్యేలను కలుస్తారన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలనీ, హరీష్ రావు, కేటీఆర్ ప్రధాని మోడీని కలిశారనీ, అలాంటప్పుడు వాళ్లు బీజేపీలో చేరినట్టా? అని ప్రశ్నించారు. ఓట్ చోరీ అంశాన్ని రుజువులతో సహా రాహుల్ గాంధీ నిరూపిస్తుంటే వీటిని జీర్ణించుకోలేని మోడీ కేటీఆర్‌తో ఇలాంటి మాట్లాడిస్తున్నారని ఎద్దేవా చేశారు.



బీఆర్ఎస్, బీజేపీ రెండు వేరు కాదన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో తేల్చేస్తామన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గతంలో అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించి రోజులు గడుస్తున్నా ఆయన ఎక్కడ పడుకున్నారని నిలదీశారు. కాళేశ్వరంపై సీబీఐ కేసులో ఎందుకు కదలిక లేదని ప్రశ్నించారు. సీబీఐ కేసు నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీలో మోడీ, అమిత్ షా, నడ్డా చుట్టూ తిరిగింది నిజమా? కాదా? ఇప్పటికీ వారిని కలిసే ప్రయత్నం చేస్తున్నారా? లేదా? అని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిలదీశారు.

# కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు కృషి చేస్త

### బీసీలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే లక్ష్యం

### 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు పోవాలె

### బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, మనం బ్యూరో :** బీసీలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే తన జీవిత లక్ష్యమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీల్లో చైతన్యం పెరిగిందనీ, అన్ని రంగాల్లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బీసీ భవన్‌లో శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా ...మిగతా 2లో

# లొంగిపోయిన సుజాతక్క

### మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఆలియాస్ సుజాతక్కకు రూ.25 లక్షల రివార్డు ఇస్తున్నం 2

### ప్రకటించిన డీజీపీ జితేందర్

## భారత్‌పై సుంకాల విధింపునకు జీ7 అంగీకారం?

### ట్రంప్ ప్రతిపాదనలకు ఓకే చెప్పిన సంపన్న దేశాలు





**వాషింగ్టన్, సెప్టెంబర్ 13 :** ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే నెపంతో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను ట్రంప్ లక్ష్యంగా చేసుకున్న విషయం పాఠకులకు విదితమే. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనాలపై టారిఫ్లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

జీ7 దేశాల ఆర్థిక మంత్రులు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య టారిఫ్‌ల ...మిగతా 2లో

## పాలస్తీనాకు ప్రత్యేక దేశ ప్రతిపత్తి

### ఐరాస తీర్మానానికి భారత్ మద్దతు

**న్యూయార్క్, సెప్టెంబర్ 13 :** పాలస్తీనాకు సంపూర్ణ దేశ ప్రతిపత్తి కల్పించాలంటూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సభ చేసిన తీర్మానానికి భారత్ శుక్రవారం మద్దతు తెలిపింది. 193 సభ్యులు కలిగిన సర్వసభ్య సభలో భారత్‌తో సహా 142 దేశాలు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటేశాయి. 10 దేశాలు తీర్మానాన్ని వ్యతిరేకించాయి. పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడంతోపాటు ఇజ్రాయెల్, పాలస్తీనాలు తమ మధ్య ఉన్న వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న న్యూయార్క్ డిక్లరేషన్ ను తీర్మానం సమర్థించింది.

# సుశీలా కర్కిది 'యాప్' ఎన్నిక!

### డిస్కార్డ్ యాప్లో లక్ష మంది ఓటింగ్..



**ఖాట్మండు, సెప్టెంబర్ 13 :** జెన్-జడ్ నిరసనలతో అల్లకల్లోలమైన నేపాల్లో నెమ్మదిగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి శనివారం సైనిక కర్ఫ్యూ ఆంక్షలను ఎత్తివేశారు. శుక్రవారం దేశ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కార్కీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే ఆమె ఎంపిక అంతా ...మిగతా 2లో

**మార్చి 5న పార్లమెంటు ఎన్నికలు** 2

### మోడీ అభినందన

నేపాల్ తొలి మహిళా ప్రధాన మంత్రిగా నియమితులైన సుశీల కర్కికి ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. ఆమె నియామకం మహిళా సాధికారతకు ఒక ఉజ్వల ఉదాహరణ అని అన్నారు. నేపాల్ భారత్ కు సన్నిహిత దేశమని, 140 కోట్ల భారత ప్రజానీకం తరఫున ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నానని మణిపూర్ రాజధాని ఇంఫాల్లో మాట్లాడుతూ ప్రధాని అన్నారు.

## నేడు భూఅయస్కాంత తుపానులు

**ఢిల్లీ, సెప్టెంబర్ 13 :** మండే సూర్యుడిపై సీతాకోకచిలుక ఏమిటంటూ ఆశ్చర్యపోతున్నారా? అయితే, ఒక్క క్షణం ఆగండి! ఆ కీటకం ఆకృతిలో సూర్యగోళం బాహ్య పొరల్లో 5 లక్షల కి.మీ. విస్తీర్ణంతో ఏర్పడిన భారీ రంధ్రం ఇది. నాసాకు చెందిన సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ ఈ నెల 11న ఈ అరుదైన దృశ్యాన్ని చిత్రీకరించింది. ఈ భారీ రంధ్రం నుంచి వెలువడుతున్న సౌర గాలులు ఈ నెల 14న భూమిని తాకే అవకాశం ఉందని, దీనివల్ల స్వల్ప స్థాయి నుంచి ఓ మోస్తరు భూఅయస్కాంత తుపానులు ఏర్పడవచ్చని నాసా తెలిపింది. ఈ క్రమంలో అంతరిక్ష వాతావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందనీ పేర్కొంది. ఉపగ్రహాల కార్యకలాపాలకు, సాంకేతిక వ్యవస్థలకు అంతరాయం కలగవచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. భూమి, సూర్యుడికి మధ్య ఏర్పడే అయస్కాంత క్షేత్రాల అనుసంధానతపై అధ్యయనాలు జరిపేందుకు ఇదో అవకాశంగా భావిస్తున్నారు.

## జీఎస్టీ సవరణలతో తగ్గనున్న భారం

**ఢిల్లీ, సెప్టెంబర్ 13 :** 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని విమర్శించారు. దీని వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారింది అని అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి దీర్ఘకాల వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోడీ తెలిపారు.

# కృష్ణా నీటి వాటాలో ఒక్కచుక్కా వదులుకోం

(మొదటి పేజీ తరువాయి)

ట్రిబ్యునల్ కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా, ఏపీకి 512 టీఎంసీలు కట్టబెట్టి 299 టీఎంసీల వాటాకు ఒప్పుకుని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని పేర్కొన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఇప్పుడు ఏపీ ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గడచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించడంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్‌లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందనీ, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా సీఎం రేవతం రెడ్డి అధికారులను ఆదేశించారు.

# కృష్ణా జలాల్లో 71 శాతం వాటా సాధిస్తం

### 23 నుంచి ట్రిబ్యునల్‌లో మన వాదన బలంగా వినిపిస్తం

### గత పాలకుల నిర్లక్ష్యంతోనే రాష్ట్రానికి అన్యాయం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, (మనం బ్యూరో) :** కృష్ణా జలాల్లో రాష్ట్రానికి న్యాయమైన 71 శాతం వాటా సాధిస్తామని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇదే అంశంపై కృష్ణా ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని తెలిపారు. ఈనెల 23 నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ దృష్ట్యా నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో శనివారం మంత్రి ఉత్తమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71 శాతం వాటాను డిమాండ్ చేస్తున్నామన్నారు. న్యాయంగా రావాల్సిన వాటాను ఎట్టి పరిస్థితుల్లోనూ సాధిస్తామనీ, ఈ నీటితో తాగు, సాగునీరుతో పాటు పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. ట్రిబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వచ్చి సమీక్షిస్తారని వెల్లడించారు. రాష్ట్రాల పునర్విభజన చట్టం ప్రకారం...తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాలనీ, అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని ట్రిబ్యునల్‌కు సమర్పించామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీఎంసీల నీటిని అందుబాటులో ఉంచడంతో పాటు ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా ట్రిబ్యునల్ ముందు ఉంచుతామని పేర్కొన్నారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందనీ, రాష్ట్ర హక్కులను కూడా ట్రిబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీవోను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లనే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని విమర్శించారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

## భారత్‌పై సుంకాల విధింపునకు జీ7 అంగీకారం?

(మొదటి పేజీ తరువాయి)

విధింపుపై చర్చ జరిగింది. ఈ చర్చకు సంబంధించిన విషయాలను అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. 'ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి నిజంగా కట్టుబడి ఉంటే.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ముందుకురావాలని యూఎస్ వాణిజ్య మంత్రి స్కాట్ బెసెంట్ పిలుపునిచ్చారు. ఇందుకోసం మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై సుంకాలు విధించాలంటూ అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనలను ఉద్ఘాటించారు. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. ఈ క్లిష్ట సమయంలో అమెరికాతో కలిసి ఈ దేశాలు కూడా నిర్ణయాత్మక చర్యలు చేపడుతాయని ఆశిస్తున్నాం' అని జామిసన్ గ్రీర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య(ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమైన విషయం ఇక్కడ గమనార్హం.

## సుశీలా కర్కిది 'యాప్' ఎన్నిక!

(మొదటి పేజీ తరువాయి)

ఆన్ లైన్‌లో జరగడం విశేషం. డిస్కార్డ్ యాప్ ను వినియోగించుకొని ఆ దేశ యువత ఆమెను ఎంచుకున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి.

2015లో జాసన్ సిట్రాన్, స్టానిస్లావ్ విష్నేస్కీ ఈ డిస్కార్డ్ యాప్‌ను ఆవిష్కరించారు. తొలుత దీనిని గేమర్స్ కోసం రూపొందించారు. తర్వాత గేమ్స్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చాటింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. దాంతో 2016 నాటికి ఆ యాప్ 25 మిలియన్లకు పైగా ఫాలోవర్లను సొంతం చేసుకుంది. ఇక కరోనా సమయంలో అది మరింత ఆదరణను దక్కించుకొంది. ముఖ్యంగా జెన్-జడ్ యూజర్లను ఇది ఆకట్టుకుంది. గేమింగ్ పైనే కాకుండా యూజర్ల ఆసక్తికి అనుగుణంగా మరిన్ని డిస్కార్డ్ సర్వర్లు ఏర్పాటయ్యాయి. ఇప్పుడది కమ్యూనికేషన్కు వేదికగా మారిపోయింది. సర్వర్లు, ఛానళ్ల ద్వారా వినియోగదారులు చర్చల్లో పాల్గొంటున్నారు. తమ నిరసనల కోసం జెన్-జడ్ యువత ఈ యాప్ పైనే ఆధారపడింది. యూత్ అగైనెస్ట్ కరప్షన్ డిస్కార్డ్ సర్వర్ను ఉపయోగించి సుశీలాకార్కీని వారు ఎంచుకున్నారు. ఈ సర్వర్లో 1.3 లక్షల మంది సభ్యులు ఉన్నారని తెలుస్తోంది. నేపాల్ తదుపరి నాయకుడిని ఎంచుకోవడానికి ఈ సర్వర్లో పలు పోల్స్ నిర్వహించారు. అయితే, ఆ యాప్ లో ఓటింగ్ లో పాల్గొన్నవారంతా నేపాల్‌కు చెందినవారు కూడా అయ్యుండకపోవచ్చని తెలుస్తోంది. ఆ దేశానికి చెందనివారు కూడా ఓటు వేసే వీలుంటుందని కొన్ని మీడియా కథనాలు వెల్లడించాయి. పూర్తిస్థాయి నాయకుడిని ఎన్నుకునేందుకు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకే ఈ ఓటింగ్ జరిగినట్లు సమాచారం.

## మార్చి 5న పార్లమెంటు ఎన్నికలు

2026 మార్చి 5న పార్లమెంటుకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. నూతన ప్రధాని కార్కీ సిఫార్సు మేరకు దేశాధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు.

# సిద్దిపేట బీడీఎస్ కాలేజీని కొడంగల్‌కు తరలించారంటూ హరీశ్ ఆగ్రహం

### మా ప్రభుత్వం రాగానే కాలేజీని తిరిగి సిద్దిపేటకు తీసుకొస్త

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** సిద్దిపేటకు మంజూరైన బీడీఎస్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాలేజీని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ... ఒక సమాజ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, దానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు.

తాము సిద్దిపేటను ఒక ఎడ్యుకేషన్ హబ్గా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులపై అత్యంత ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందని తెలిపారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వ్యసనాల బారిన పడుతోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది కేవలం ఉద్యోగాలు, ర్యాంకుల కోసమే కాకుండా, ఒక ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు.

విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని, గెలుపు ఓటములను తట్టుకునే స్ఫూర్తిని అవి అందిస్తాయని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యా రంగంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. గురుపూజోత్సవం రోజున ప్రభుత్వం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సత్కరించి వారి సేవలను గుర్తించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## హౌజింగ్ ఫండ్ ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరాను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, ట్రిబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

# దేశంలోనే తొలి ఏఐ గ్రామం

**హైదరాబాద్, సెప్టెంబర్ 13 :** ఏజెన్సీ గ్రామం అంటే కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకుండా ఉంటాయి. అలాంటి ఒక ఊరు ఇప్పుడు ప్రపంచంలోనే ప్రముఖంగా వర్ధిల్లబోతున్నది. మరీ ముఖ్యంగా, ఆ గ్రామం తెలంగాణలో ఉండడం మనందరికీ గర్వకారణం. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామం దేశంలోనే మొట్టమొదటి ఏఐ గ్రామంగా ఖ్యాతినందుకోనున్నది. హైస్పీడ్ ఇంటర్ నెట్ సౌకర్యంతో ఈ ఊరు వెలుగులీనుతోంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) ద్వారా పాఠశాల విద్యార్థులకు విద్యా బోధన జరుగుతోంది. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఈ అడవీ శ్రీరాంపూర్‌కు ఇటీవలి వరకూ సెల్ ఫోన్ సిగ్నల్స్ సైతం అందేవి కావు. కరెంటు కోతలు తీవ్రంగా ఉండేవి. దీంతో విద్య బోధనకు ఈ ప్రాంత ప్రజలు దూరంగా ఉండేవారు. అయితే, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం తెలంగాణలో కోటి ఇళ్లకు టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాలను ఎంపిక చేశారు. ఆ జాబితాలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని అసెంబ్లీ నియోకవర్గంలోని ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామం కూడా ఉంది. దానితో ఈ గ్రామ దశ తిరిగిందని ఇక్కడి ప్రజలు సంతోషంగా చెప్పుకుంటున్నారు.

## కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు కృషి చేస్త

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ఆర్.కృష్ణయ్య పోరాటాల ఫలితంగా తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుతో బడుగు, బలహీన వర్గాల పేదల పిల్లలు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్నారనీ, దీంతో వారు సమాజానికి సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకై కృషి చేస్తానని వెల్లడించారు.

చదువుతోనే అభివృద్ధి సాధ్యమనీ, పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన బీసీ విద్యార్థులు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యారంగంలో రాణించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు ర్యాగ అరుణ్, వినయ్ , వినీత్, రాజ్‌కుమార్, రాజేశ్, అంజి, ప్రీతమ్, సతీష్, రాకేశ్, నాగరాజు పాల్గొన్నారు.

## లొంగిపోయిన సుజాతక్క



**హైదరాబాద్, సెప్టెంబర్ 13 :** మోస్ట్ వాంటెడ్.. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన అలియాస్ సుజాతక్క పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్లో 2011 జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్ జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్ గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్చార్జిగా ఉన్నారు. 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్న ఆమెపై రూ.కోటి రివార్డు కూడా ఉంది.

సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ''ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్ఎస్యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారు'' అని జితేందర్ తెలియజేశారు.

## ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలిచ్చే అంశం పరిశీలిస్తం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముర్తుజా అలీ, కమిషనర్ హరికిరణ్, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ, కల్తీ మద్యం, కల్తీ కల్లు, డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగం, రవాణా, ఎన్డీపీఎల్, చర్లపల్లి ఫ్యాక్టరీలో డ్రగ్స్ ముడి సరుకు తయారీ, ఎన్డీపీఎఫ్ కేసుల పురోగతి, శిక్షల రేషియో, పాత నేరస్తుల, నిందితులపై నిఘా తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. యువత భవిష్యత్తును అంధకారం చేస్తున్న గంజాయి మాదకద్రవ్యాల లాంటి మత్తు పదార్థాల విక్రయానికి అడ్డుకట్ట వేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిఘా, విస్తృత తనిఖీలను చేపట్టాల్సిన అవసరం ఉందనీ, మరింత అప్రమత్తతో పని చేయాలని స్పష్టం చేశారు. నిఘాను కేవలం చెక్‌పోస్టులకే పరిమితం కాకుండా ఆయా గ్రామాల్లోని ఇతర మార్గాలు, సోర్సులపై కూడా నిఘాను ముమ్మరం చేసి దీనిలో భాగస్వాములైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చర్లపల్లిలోని ఓ ఫ్యాక్టరీలో డ్రగ్స్ ముడిసరుకు తయారీ కేసులో పురోగతి, ఎక్సైజ్ శాఖ తనిఖీ, బయటపడ్డ అంశాలపై ఇచ్చిన నివేదికపై ఆరా తీసిన మంత్రి మహారాష్ట్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టులో ఏముందని అడిగారు. ఈ కేసులో మహారాష్ట్ర పోలీసులు స్వాధీనం చేసుకున్న నిషిద్ధ వస్తువులు, ఇతర వస్తువుల విలువ రూ.12000 కోట్లుగా వార్తలుగా వచ్చాయనీ, దీనికి ఎటువంటి ఆధారాలు లేవనీ, స్వాధీనం చేసుకున్న వాస్తవ విలువ గురించి ఆ రాష్ట్ర పోలీసుల నుంచి ఇంకా తెలియాల్సి ఉందనీ, విశ్వసనీయ సమాచారం ప్రకారం వాటి విలువ సుమారు రూ.11.95 కోట్లు మాత్రమేనని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

## బెయిల్‌పై 2 నెలల్లో నిర్ణయించాలె

### హైకోర్టులకు సుప్రీంకోర్టు సూచన

**ఢిల్లీ, సెప్టెంబర్ 13 :** రెగ్యులర్, ముందస్తు బెయిల్ పిటిషన్లపై రెండు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు శుక్రవారం అన్ని హైకోర్టులకు సూచించింది. బెయిల్ పిటిషన్లను దీర్ఘకాలం పాటు పెండింగ్లో పెట్టడం న్యాయాన్ని నిరాకరించడం కిందకే వస్తుందని వ్యాఖ్యానించింది. దీనిపై అన్ని జిల్లా కోర్టులకు సూచనలు ఇవ్వాలని హైకోర్టులను ఆదేశించింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన పిటిషన్లను సంవత్సరాల తరబడి 'అనిశ్చితి మేఘాల్లో' ఉంచడం సరికాదని జస్టిస్ జె.బి.పార్డీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ల ధర్మాసనం అభిప్రాయపడింది. కేసులోని మెరిట్ ఆధారంగా త్వరగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. అందువల్ల పిటిషన్ దాఖలయిన 2 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులపై దర్యాప్తు సంస్థలు కూడా త్వరగా విచారణలను ముగించాల్సి ఉంటుందని తెలిపింది. బెయిల్ పిటిషన్లు పేరుకుపోకుండా హైకోర్టులు తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని సూచించింది. ఫోర్జరీ, మోసం కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించిన బాంబే హైకోర్టు ఆదేశాలను కొట్టివేస్తూ ఈ వ్యాఖ్య చేసింది. బెయిల్ పిటిషన్ను దీర్ఘకాలంగా పెండింగ్లో పెట్టడాన్ని గుర్తించి అలా చేయకూడదని సూచనలు ఇచ్చింది.

# రాజధానిలో.. త్వరలో ఇందిరమ్మ క్యాంటీన్లు

### రూ.5కే.. ప్రతి రోజు 25 వేల మందికి టిఫిన్స్

### ముందుగా 60 ప్రాంతాల్లో ప్రారంభం

**రాజధానికి ప్రజలకు ఇది ఓ భారీ తీపి కబురు. అత్యంత శుభవార్త కూడా. గతంలో మాదిరిగా, నగరవాసులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పనుందా? అంటే అవుననే సమాధానమే ప్రభుత్వ వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై దృష్టి సారించారని, అ వైపుగా కసరత్తు కూడా మొదలైందని సమాచారం. అయితే, అత్యంత పకడ్బందిగా ఈ ఫ్లాన్‌ను అమలుజేసేందుకు రేవంత్ సైతం తన మార్క్‌ను చూపించబోతున్నార్నని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం వైపునుంచి కూడా అ దిశగా వడివడిగా అడుగులు పడ్తున్నాయిని, అన్ని అనుకూలిస్తే?.. ఓ మంచి రోజు చూసుకొని ఎవరు ఊహించని విదంగా గుడ్ న్యూస్ చేప్పేందుకు రేవంత్ సర్కార్ రెడీ అవుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో పేదలు, రోజువారీ కూలీల కోసం రూ.5కే అల్పాహారాలతో పాటుగా మిల్లెట్ టిఫిన్స్ అందించేందుకు.. ఇందిరమ్మ క్యాంటీన్లను ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం.**

హైదరాబాద్, మనం ప్రతినిధి : నగరవాసులకు రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పడానికి సిద్ధం అవుతుంది. ప్రతి రోజు నగరంలో సుమారు 25 వేల మందికి రూ.5కే టిఫిన్ అందించే అద్భుతమైన కార్యక్రమం ప్రారంభించబోతుంది. ఇంతకు ఇది ఏ స్కీమ్ అంటే ఇందిరమ్మ క్యాంటీన్లు. జీహెచ్ఎంసీ పరిధిలో పేదలు, రోజు వారి కూలీల కోసం రేవంత్ సర్కార్ ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. వీటి ద్వారా ఐదు రూపాయలకే ఇడ్లీ, ఉప్మా, పూరి, మిల్లెట్ టిఫిన్స్ వంటి వాటిని అమల్లోకి తీసుకురానున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నాడే ఇందిరమ్మ క్యాంటీన్లను తెరవాలని భావించినప్పటికీ.. అది సాధ్యం కాలేదు. ఈక్రమంలో త్వరలోనే మొదటి దశలో భాగంగా నగరంలోని 60 ప్రాంతాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభించనున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమయం ఇస్తే వెంటనే ఇందిరమ్మ క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. వీటి కోసం నగరవాసులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. తొలి దశలో భాగంగా నగరంలోని 60 ఏరియాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. అల్పాహారం, మిల్లెట్ టిఫిన్సును రూ.5కే అందించనున్నారు. ఇడ్లీ, మిల్లెట్ ఇడ్లీ, ఉప్మా, మిల్లెట్ ఉప్మా, పూరీ, పొంగల్ అందించనున్నారు. వారంలో ఆరు రోజులు ఇందిరమ్మ క్యాంటీన్లు అందుబాటులో ఉంటాయి. వీటికి ఆదివారం మాత్రం సెలవు ఉండనుంది. ఇందిరమ్మ క్యాంటీన్లలో ఒక్కో ప్లేట్ టిఫిన్ కోసం మొత్తం 19 రూపాయలు ఖర్చు అవుతుండగా.. దీనిలో జీహెచ్ఎంసీ వాటాగా రూ.14 చెల్లించనుండగా.. మిగతా 5 రూపాయలను జనాల నుంచి వసూలు చేస్తారు. ఇదిలాఉంటే పేద ప్రజలకు తక్కువ ధరకే భోజనం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో రూ.5కే భోజనం అందించేందుకు గాను అన్నపూర్ణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2013లో ఈ భోజన కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. పుష్కర కాలం నుంచి ఇవి పేద ప్రజలకు తక్కువ ధరకే ఆహారం అందిస్తున్నాయి. నగరంలోని పేదలు, కూలీలు, వివిధ పనుల మీద నగరానికి వచ్చేవారికి తక్కువ ధరలో భోజనం అందించాలనేది లక్ష్యం. నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఈ పథకాన్ని మొదటగా ప్రారంభించారు. రైల్వే స్టేషన్లు, ఆస్పత్రులు, కూలీలు అధికంగా ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నగరంలోని 150 అన్నపూర్ణ కేంద్రాల్లో ప్రతిరోజు సుమారు 30 వేల మందికి భోజనం అందిస్తున్నారు. ఇప్పుడు మాత్రం 128 కేంద్రాల్లో భోజనం అందుతోంది. మిగిలిన కేంద్రాల్లో మరమ్మతులు జరుగుతున్నాయి. రూ.5కి అందించే భోజనంలో 400 గ్రాముల రైస్, 120 గ్రాముల సాంబారు, 100 గ్రాముల సబ్జీ, 15 గ్రాముల పచ్చడి అందిస్తున్నారు. ఒక్కో ప్లేటు భోజనానికి రూ.27.63 ఖర్చు అవుతుంది. దీనిలో లబ్ధిదారులు రూ.5 చెల్లిస్తుండగా, మిగిలిన రూ.24.83లను ఎఏఇు భరిస్తుంది. ఈ పథకం కోసం ప్రతి సంవత్సరం సుమారు రూ.15 కోట్లు ఖర్చు చేస్తోంది. రూ.5కే భోజనం కార్యక్రమం మాదిరే టిఫిన్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించబోతుంది.

## రాజకీయ భిక్ష మీ వల్లే అంటివి?

### గద్వాల ఎమ్మెల్యేను నిలదీసిన కేటీఆర్

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారావని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమా? లేదా నీ సొంత అభివృద్ధి కోసమా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫాంతో పోటీచేసి గెలిచాక పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యే కృష్ణమోహన్రెడ్డికి వ్యతిరేకంగా.. అధికార పార్టీకి పెద్ద ఎత్తున పలువురు నాయకులు గుడ్‌బై చెప్పి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా గద్వాలలో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. నేను కాంగ్రెస్లో ఎందుకు చేరతానని కృష్ణమోహన్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో గద్వాల ప్రచారానికి వచ్చినప్పుడు, వైఎస్ఆర్ చౌరస్తాలో మీటింగ్ పెట్టానని తెలిపారు. ఆ సమయంలో కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అవసరమైతే రైలు కింద తలపెట్టి చచ్చిపోతా కానీ కాంగ్రెస్‌లో చేరానని అన్నాడని గుర్తుచేశారు. మరి ఇవాళ ఎవరి అభివృద్ధి కోసం కాంగ్రెస్లోకి వెళ్లావని కృష్ణమోహన్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమా? నీ సొంత అభివృద్ధి కోసమా? ఎందుకు పార్టీ మారవని నిలదీశారు. ఈ 22 నెలల్లో గద్వాలలో ఏం అభివృద్ధి జరిగిందని అడిగారు.



## సార్ జాంబి సినిమా పోస్టర్ విడుదల

రంగారెడ్డి సెప్టెంబర్ 13 (మనం న్యూస్) సార్ జాంబి సినిమా పోస్టర్ ను హైదరాబాద్ లో అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు విడుదల చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ చిన్న సినిమాలను కూడా ప్రజలు ఆదరించాలన్నారు. సినిమా హీరో గుడుగుంట్ల మహేష్ మరియు చిత్ర దర్శకుడు ఎన్ ఎన్ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్



రంగారెడ్డి సెప్టెంబర్ 13 (మనం న్యూస్) రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలో గల అన్ని కోర్ట్ ప్రాంగణాలలో శనివారము జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడమైనది అని రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి , రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కర్ణ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ లోకాదాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ లోకదాలత్ లో సెటిల్ చేసుకోవడం ద్వారా తాము సివిల్ కేసులలో చెల్లించిన కోర్ట్ ఫీస్ కూడా తిరిగి పొందొచ్చు అని చెప్పారు. తమ కేసులను అనగా ఆస్తి పరమైన కేసులు మరియు కుటుంబ సమస్యల కేసులు పరిష్కారం చేసుకోవడానికి ఈ లోక్ అదాలత్ , మధ్యవర్తిత్వం ఒక మంచి వేదిక అని చెప్పారు. లోక్ అదాలత్ లో కేసు రాజీ అవ్వడం ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్టే అని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి వాణి మాట్లాడుతూ రంగా రెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్ట్ ప్రాంగణాలలో 30 లోక్ అదాలత్ బెంచిలు ఏర్పాటు చేశామని ఇందులో రాజీకి ఆమోద యోగ్యమైన క్రిమినల్ కేసులు ,సివిల్ దావాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు, కన్స్యూమర్ కోర్టు కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించుకొన్నారు అని చెప్పారు. ఈ లోక్ అదాలత్ నిర్వహించుటలో పోలీస్ వారు, ఇన్సూరెన్స్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పానెల్ అడ్వొకేట్స్ మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తమవంతు సహాయసహకారాలను అందించారు కక్షిదారులు సంతోషం వ్యక్త పరిచారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కక్షిదారులకు ఉచితంగా భోజనాన్ని అందించింది.

జాతీయ లోక్ అదాలత్లో, డీపక్ అనే ఒక వ్యక్తి ఐసీఐసీఐ బ్యాంకు నుండి రూ.1,56,45,118 రుణంగా తీసుకున్నాడు. అయితే, ఆ మొత్తం తిరిగి ఇవ్వడం లో విఫలమైనందున, ఐసీఐసీఐ బ్యాంక్ రంగా రెడ్డి జిల్లా న్యాయ సేవా ప్రాధికారిలో ప్రీ-లిటిగేషన్ కేసు దాఖలు చేసింది. ప్రతివాదిగా ఉన్న డీపక్ ఐసీఐసీఐ బ్యాంక్కు రూ.1,12,00,000/- చెల్లించేందుకు అంగీకరించాడు. అందువల్ల, ఇరుపక్షుల మధ్య వివాదం పరిష్కారం అయింది., ఇందులో రాజీకి ఆమోద యోగ్యమైన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ వాహన ప్రమాదభీమా కేసులు, బ్యాంకు రికవరీ ప్రీటిగేషన్ కేసులు అన్ని కలిపి సుమారు 18068 పై చిలుకు కేసులు పరిష్కరించబడ్డాయి. అలాగే అన్ని కేసులలో కలిపి రూ. 21,78,05,546 రూపాయల వరకు నష్ట పరిహారాన్ని కక్షిదారులకు ఇప్పించడం జరిగింది.

## స్పిరిట్ మూవీ నిర్మాత నరసమ్మ వెంకటేశ్వర్లు సన్మానించిన శ్రీశైలం యాదవ్



హైదరాబాద్, సెప్టెంబర్ 13(మనంన్యూస్): మరొకసారి తన మానవత్వాని చాటుకున్నా ఇండియన్ యూత్ కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎల్క్టెడ్ వైస్ ప్రెసిడెంట్ మారమోని శ్రీశైలం యాదవ్ ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గా పరిచయమై ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరినో చేరదీస్తూ ఎందరికో ధైర్యమే ఇవ్వడం కాకుండా ఒక పేద రైతు కుటుంబ నికి చెందిన స్పిరిట్ మూవీ నిర్మాత ఐన నరసమ్మ వెంకటేశ్వర్లు తన ఇంటికి పిలిపించుకొని వారు చేసిన సినిమా గురించి ఆ సినిమా కోసం వాళ్ళు పడిన కష్టాలు నష్టాలు తెలుసుకొని వారి కుటుంబానికి అండగా ఉంటామని మీడియాతో మాట్లాడుతూ ఒక చదువు లేని మహిళా తన చిన్న వసులోనే ఒక ఒక కలకని ఆ కల కోసం తన జీవితనే పణంగా పేటి ఆమె కష్టపడి రూపాయి రూపాయి కూడా పెట్టుకొని అవి చాలక వారి జీవన ఆధారం ఐన మేకలు గేదెలను కుడా ఆమేసి సినిమా తీసి ఆమె కళని నిరవేర్చుకోని పని మనది ఫలితం ఆ దేవిని దయ అంటుగా ఆత్మ విశ్వాసం కొలిపోకుండా తన సొంత ఊరులోనే ఒక హోటల్ పెట్టుకోని మళ్లీ జీవనం సాగిస్తూ మొత్తం కోటిరూపాయలు పెట్టి జోగిని జీవితాలు ఆధారంగా 8త్ వండర్ అనే బ్యానర్ మీద ఒక చిత్రాన్ని రూపొందించి నెక్స్ట్ మంత్ మూవీని రిలీజ్ చేయాలని చూస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని శ్రీశైలం యాదవ్ గారు అంటూ ఇంకా సినీ వర్గాల నుంచి వీళ్లకు ఇంకా మరింత సపోర్ట్ రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు

# వడ్డెర సంఘం కులాలకు పూర్తి హక్కులు కల్పించాలి

- రాష్ట్ర వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం



తుర్కయంజాల్, సెప్టెంబర్ 13( మనం న్యూస్) తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోదాసు నరసింహ ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి

ముఖ్యఅతిథిగా వడ్డెర సంఘం రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం హాజరై వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర కులాలకు అనేక సమస్యల మీద ఎదుర్కొంటున్నారని, వడ్డెర కులాలకు ఎలాంటి రక్షణ లేదని అన్నారు. వడ్డెర కులాలకు శ్రమ ఫలితమే నేడు చెరువులు, కుంటలు, భవనాలు, రోడ్ల నిర్మాణాలు, దేవాలయ కట్టడాలు, వడ్డెర కులస్తుల కృషి ఎంతో ఉందని అన్నారు. క్వారీలపై, గుట్టలపై, పూర్తి హక్కు కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన వడ్డెర కులస్తులకు పింఛనివ్వాలని, అంగవైకల్యం చెందిన వారికి 15 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెరలు రాయి కొట్టే పనిలో కానీ, బిల్డింగ్ పనిలో కానీ,ఆకస్మికంగా చనిపోతే వడ్డెర సంఘం కులస్తులకు, 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ సభలో మరియు సమావేశంలో గౌరవ రాహుల్ గాంధీ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డెర సంఘం కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్, రాష్ట్ర కార్మిక విభాగం కార్యదర్శి వరికుప్పల కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటరమణ, గ్రామ అధ్యక్షులు వరికుప్పల చంద్రయ్య, నాయకులు గండికోట వెంకటేష్, గుర్రాల రాజు, పాల్గొన్నారు.



## విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేదే ఉపాధ్యాయ వృత్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 13(మనంన్యూస్): విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్ద దేశ భవిష్యత్తుగా నిలిపేది ఉపాధ్యాయ వృత్తి అని బీబీ నగర్ మండల విద్యాధికారి గార్లపాటి సురేశ్రెడ్డి పేర్కొన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధాయులను ఘనంగా సన్మానించారు. బీబీనగర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ ఓ సుదర్శన్ రెడ్డి, ఎంఈవో గార్లపాటి సురేశ్ రెడ్డి పాల్గొన్నారు. 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో మరింత ముందుకు సాగిపోవాలని ఆకాంక్షించారు.




## ఎమ్మెల్సీ డాక్టర్ ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారానికి ఉప్పల కుటుంబం సభ్యులు

రంగారెడ్డి సెప్టెంబర్ 13 (మనం న్యూస్) విధాన సౌద లో ఇటీవల గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన కర్ణాటక ఎన్నారై ఫోరం డిప్యూటీ చైర్పర్సన్ డాక్టర్ ఆరతి కృష్ణ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరెన్నో పదవులు పొందాలని ఆయన కోరుకోవడం జరిగిందీ.




## వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు కీలక పాత్ర

తుర్కయంజాల్, సెప్టెంబర్ 13( మనం న్యూస్): మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి ఆదేశానుసారము తుర్కయంజాల్ పరిధిలోని రాగన్న గూడ ఎన్ఎస్ఆర్ నగర్ రోడ్ నెంబర్ 10 లో శనివారం స్మశానవాటికలో ఇద్దరు వ్యక్తులు కానుగు చెట్లను నరకడం జరిగింది. అంతిమ దహన సంస్కార అనంతరం ఎండలకు చెట్ల నీడలో సేద తీర్చుటకు గాను మూడు పెద్ద కానుగు చెట్లను ఎన్ఎస్ఆర్ కాలనీకి చెందిన ఎస్ లక్ష్మయ్య, ఎస్ మల్లయ్య అను వ్యక్తులు, మున్సిపాలిటీ నుండి కానీ, కాలనీ పెద్దల నుండి కాని, ఎలాంటి అనుమతులు లేకుండా స్మశానవాటికలో చెట్లను నరకడం జరిగింది. బండి రాజశేఖర్ అనే వ్యక్తి వాహనంలో కట్టె లోడును తరలించినందుకు, 15 వేల రూపాయల జరిమానా వేయడం జరిగిందని మున్సిపాలిటీ అధికారులు తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు కీలకపాత్ర పోషిస్తాయని, ఆక్సిజన్ విడుదల చేస్తూ, గాలి, నీరు, మట్టి కాలుష్యాన్ని అరికట్టుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎన్ వనిత, ఈఈ సురేష్, జవాన్ మధు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి వ్యవస్థకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ

- రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అబ్బాస్




తుర్కయంజాల్, సెప్టెంబర్ 13( మనం న్యూస్): తుర్కయంజాల్ పరిధి అరుణ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వాస్తవాలు, వక్రీకరణలు అనే అంశంపై టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆవాజ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అబ్బాస్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విశిష్టతను, ఆనాడు కమ్యూనిస్టులు చేసిన త్యాగాలను,భూస్వాముల అణచివేతల నుండి ప్రజలను రక్షించడానికి, నిజాం ప్రభుత్వదమన కాండకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలను సవివరంగా ప్రస్తావించారు. మేధావులు మౌనంగా ఉంటే చరిత్రను వక్రీకరించే అవకాశం ఉంటుందని, ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగయ్య , సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు పగడాల యాదయ్య , టి ఎస్ యు టి యఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప , ఉపాధ్యక్షులు బింగి రాములయ్య , రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుగంధ , సీఐటీయూ నాయకులు కిషన్ , మహేశ్వరం మండలాధికారి కసనా నాయక్ , స్టడీ సర్కిల్ కన్వీనర్ బొడ్డుపల్లి రాములయ్య , జిహెచ్ఎం శ్రీనివాసులు, సహా అనేక మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.



## కర్ణాటక సీఎం సిద్ధరామయ్యని కలిసిన ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులు

రంగారెడ్డి సెప్టెంబర్ 13 (మనం న్యూస్): కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని తెలిపారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

రంగారెడ్డి సెప్టెంబర్ 13 (మనం న్యూస్) జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈనెల 26న రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ జిల్లా మహాసభలు కందుకూరు మండల కేంద్రంలో శుభం కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న కార్యక్రమానికి రావలసిందిగా సబితా ఇంద్రారెడ్డి ని మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గం టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి స్పందిస్తూ కచ్చితంగా హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ ఉంటారని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం సంక్షేమ కోసం ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తూ ఉంటారని వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యూనియన్ నాయకులు శ్రీరాములు, దేవేందర్,మహేశ్వరం టీ డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు తడక నర్సింహ, కార్యదర్శి సురేందర్, శ్రీనివాస్, రాజేంద్రనగర్ అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి బుచ్చన్న యూనియన్ జర్నలిస్టులు అందరూ పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ కార్ రేసు కేసులో పురోగతి

- విజిలెన్స్ కమిషన్‌కు ఏసీబీ రిపోర్ట్
- కేటీఆర్ ప్రాసిక్యూషన్‌పై తుది నివేదిక




హైదరాబాద్, మనం ప్రతినిధి : ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏసీబీ రిపోర్ట్ విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరుకుంది. దీంతో త్వరలోనే దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్న విజిలెన్స్ కమిషన్.. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కేసులో ఫైనల్ రిపోర్టును అందించనుంది. రాష్ట్ర సర్కార్ నుంచి ఆమోదం వచ్చిన వెంటనే నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేసేందుకు ఆ నివేదికను తిరిగి ఏసీబీకి పంపించనున్నారు. ఈ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌పై తుది నివేదికను సమర్పించనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో కీలక పురోగతి వచ్చింది. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ సహా పలువురు నిందితులు ఉన్న ఈ కేసులో ఇప్పటికే సమగ్ర దర్యాప్తు చేపట్టిన ఏసీబీ.. రిపోర్టును తయారు చేసింది. ఈ రిపోర్టును తాజాగా విజిలెన్స్ కమిషన్‌కు అందించింది. దీంతో ఈ రిపోర్ట్‌పై రెండు రోజుల్లో ఫైనల్ నిర్ణయం తీసుకోనున్న విజిలెన్స్ కమిషన్.. ఆ తర్వాత దీనిపై సమగ్ర నివేదికను తెలంగాణ ప్రభుత్వానికి అందించనుంది. అక్కడి నుంచి ఆమోదం రాగానే.. వెంటనే నిందితులపై చర్యలు తీసుకునేందుకు ఏసీబీకి అనుమతులు లభించనున్నాయి.

ఇక ఈ ఫార్ములా ఈ కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఏ1గా ఉన్నారు. ఇక సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఏ2గా.. హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏ3గా.. మరో ఇద్దరు ఏ4, ఏ5 నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఈ క్రమంలోనే గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ ఫార్ములా ఈ కారు రేసింగ్‌లో భారీగా అవినీతి జరిగినట్లు ఏసీబీ ఆరోపిస్తోంది. ఈ కేసులో క్విడ్ ప్రోకోను అధికారులు స్పష్టమైన సాక్షాధారాలతో నిరూపించనున్నట్లు తెలుస్తోంది.

**పరిధికి మించి డబ్బు బదిలీ.. కేటీఆర్ కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు..**

ఫార్ములా ఈ కార్ రేసు కోసం స్పాన్సర్షిప్ చేసిన సంస్థ నుంచి.. ఈ రేస్ నిర్వహించిన సంస్థకు రూ.44 కోట్లు చెల్లింపులు జరిగినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. దానికి బదులుగా ఆ స్పాన్సర్షిప్ సంస్థ నుంచి రూ.44 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్‌ను బీఆర్ఎస్ తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే విజిలెన్స్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరిన తర్వాత.. తిరిగి ఏసీబీకి ఆ రిపోర్ట్ చేరనుంది. ఇందులో కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి వంటి నిందితుల ప్రాసిక్యూషన్‌పై తుది నివేదిక ఉండనుండటం గమనార్హం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 ఫిబ్రవరిలో హైదరాబాద్ హుస్సేన్ సాగర్ వద్ద ఫార్ములా ఈ కార్ రేసును నిర్వహించారు.

**ఫార్ములా ఈ రేస్ కేసులో తెలంగాణ హైకోర్టు షాక్.. కేటీఆర్ ట్వీట్ వైరల్**

ఎలక్ట్రిక్ కార్ల రేసింగ్ కోసం బ్రిటన్‌కు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్, హైదరాబాద్‌కు చెందిన గ్రీన్కో సిస్టర్ కంపెనీ ఏస్ నెక్ట్స్ జెన్.. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్(ఎంఏయూడీ) మధ్య 2022 అక్టోబర్ 25న ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం 3 ఏళ్ల పాటు నాలుగు సీజన్లకు గాను రూ.600 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగానే హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాల్లో సీజన్ 9, 10, 11, 12 కోసం ట్రాక్ నిర్మాణం సహా ఇతర మౌలిక సదుపాయాలను ఎంఏయూడీ ఏర్పాట్లు చేయాల్సి ఉంది.

**కేసులో సుప్రీంకోర్టుకెక్కిన కేటీఆర్..**

2023 ఫిబ్రవరి 11న సీజన్ 9ను నిర్వహించగా.. పలు కారణాల వల్ల ఏస్ నెక్ట్స్ జెన్, ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థల మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయి. దీంతో ఫార్ములా ఈ ఆపరేషన్స్‌ను చెల్లించాల్సిన డబ్బును చెల్లించకపోవడంతో.. ఆ సంస్థ కార్ రేసింగ్లను నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది. ఈ క్రమంలోనే ఆ సమయంలో తెలంగాణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాలతో.. ఐఏఎస్ అర్వింద్ కుమార్ ఫార్ములా ఈ ఆపరేషన్స్, ఎంఏయూడీ మధ్య 2023 అక్టోబర్ 30వ తేదీన మరో కొత్త ఒప్పందం చేసుకున్నారు. ఈవెంట్ నిర్వహణ కోసం స్పాన్సర్ ఫీజు, ట్యాక్సు కలిపి మొత్తం రూ.110 కోట్లు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నారు. కార్ రేసింగ్ నిర్వహణ కోసం మున్సిపల్ సర్వీసెస్, సివిల్ వర్క్స్ కోసం మరో రూ.50 కోట్లు ఖర్చు చేసే విధంగా ఒప్పందం చేసుకున్నారు.

మనం Manam



## నీ చేతిలోనే

అభివృద్ధికి అవరోధాలైన
ఉచితాల ఊబిలో
అరవిందాలను పెంచుతూ,
వాటికై మోహపడేలా
ప్రజలను ప్రేరేపించి,
ప్రభంజనాలు సృష్టిస్తూ
రాబోవు తరాల భవితవ్యాన్ని
పీకల్లోతు ముంచేస్తున్న
ఓ రాజకీయనాయకుల్లారా!
ప్రజాస్వామ్యఫలాలు అందరికీ
సమంగా దఖలుపడాలన్న
రాజ్యాంగస్పూర్తి,
'కష్టార్జితంలో కొంతభాగాన్ని పన్నులరూపంలో
చెల్లిస్తోన్న
మధ్యతరగతి ప్రజల విషయంలో
నీరుగారిపోతోన్న విషయం
తమరికి తెలియదా!'
వారి వేదన అరణ్యరోదనేనా?

ఉపాధి కల్పించి, ప్రజలు అభివృద్ధి
సాధించే దిశగా సంక్షేమచర్యలుండాలి గాని
అప్పులు చేసి,పన్నులు పెంచి
ఉచితాలరూపంలో
పంచే పథకాలు కాదని గుర్తెరగండి.

సంక్షేమ నెపంతో ప్రజలకు డబ్బులిచ్చి,
ఆపై ఋణం కొరకు
రిజర్వ్ బ్యాంకు సన్నిధిని మోకరిల్లే ,
కాసుల్లేవని ఛిద్రమైనరోడ్లు బాగుచేయక
ప్రజలనేమార్చి వంచించే
ఓ పాలకుల్లారా! మీ ఈ విధానం
సరికాదని గుర్తెరగండి.
ఉచితాల తెరచాటున
పన్నుబడితి చేతబట్టి బాదుతుంటే,
తాళలేక వెర్రిచూపులు చూసే
ఓ పౌరుడా! మేలుకో.
'ఉచితాల ఊబికి' సమాధి
నీ చేతిలోనేనని తెలుసుకో.

**- వేమూరి శ్రీనివాస్**
9912128967

# 'విమోచన దినం' అనేందుకు భయమెందుకు?



నల్గొండ జిల్లా గుండ్రాంపల్లిలో ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 200 మంది గ్రామస్తులను చంపి బావిలో పడేశారు. 100 మహిళల పుస్తెలు తెంపోకొని ఎత్తుకెళ్లారు. ఇలాంటి ఉదంతమే ఇప్పటి సిద్దిపేట జిల్లా చేర్యాల తాలూకాలోని బైరాన్ పల్లిలో తెల్లవారు జామున నాలుగున్నర గంటలకే నిజాం ముష్కర మూకలు అత్యంత క్రూరంగా జరిపిన హత్యాకాండలో వేలాది మంది హిందువుల్ని వరుసగా నిలబెట్టి త్రినాట్ త్రీ రైఫిల్స్ ఎంతో మంది అమాయకులను ఊచకోత కోశారు. కనపడ్డ స్త్రీనల్లా బలాత్కరించారు. ఇలా వేలాది అతి క్రూరమైన ఉజ్వల ఘట్టలు..నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు, అణచివేత, దోపిడీలకు వ్యతిరేకంగా.. బండి వెనుక బండి కట్టి రజాకార్లను తరిమికొట్టి అన్నట్లు.. మరో క్విట్ ఇండియా తరహా ఉద్యమం జరిగింది. తెలంగాణ మాతభాష కోసం, భూమికోసం, భుక్తి కోసం మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు ధిక్కార స్వరమే విరోచిత రైతాంగ సాయుధ పోరాటం, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగింది. తెలంగాణ బిడ్డల త్యాగాలను గుర్తించి సెప్టెంబర్ 17న విలీన దినోత్సవాన్ని జరపడానికి పాలకులు ఎందుకు భయపడుతున్నారు?

1947 ఆగస్టు 15న దేశానికి బ్రిటిష్ పాలకుల నుంచి స్వతంత్రం వచ్చి దేశం మొత్తం మువ్వన్నెల జెండాలు ఎగురవేస్తూ సంబరాలు చేసుకుంటే.. హైదరాబాద్ రాష్ట్రం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయింది. అప్పటికే 224 యేండ్లు పాటు నిజాం పాలకులు ఇక్కడ పాలిస్తున్నారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత కనీసం ఇక్కడి ప్రజలను నిజాం, రజాకార్లు జాతీయ జెండాను ఎగర వేయకుండా కర్ఫ్యూ విధిస్తూ నిర్బంధాలను కొనసాగించారు. హైదరాబాదు సంస్థానం దేశంలోని 550 సంస్థనాలలో పెద్దది. ఇందులో 8 తెలుగు జిల్లాలు, 5 మరాఠీ జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలు ఉండేవి. కోటీ ఎనభై లక్షల జనాభాలో సగం మంది మాతృభాష తెలుగు, 25 శాతం మంది మరాఠీ, 12 శాతం మంది ఉర్దూ, 11 శాతం మంది కన్నడ, ఇతర భాషలు మాట్లాడేవారు. కాని ఉర్దూలో తప్ప పాఠశాలలు లేవు. ప్రైవేటుగా మాతృభాషలో పాఠశాలలు పెట్టుకోవడానికి వీల్లేదు. తెలంగాణ ప్రాంతంలో భూ కేంద్రీకరణ విపరీతంగా వుండేది. మొత్తం సాగులో వున్న భూమి దాదాపు 70% భూస్వాముల చేతుల్లో వుండేది. 7వ నిజాం ఆస్తి అనాడు 400 కోట్లు. అప్పుడు ప్రపంచంలో కెల్లా ధనవంతుడని పేరుండేది. రాష్ట్రంలో ప్రజలు మాత్రం దుర్భర జీవితం గడిపేవారు. అన్ని కులాలవారు, జమీందార్లు, ప్రభుత్వ అధికారుల దగ్గర వెట్టిచాకిరీ చేయాల్సి వచ్చేది. చాలా మంది హిందువులను ముస్లింలుగా మారాలని ఎంతో హింసించేవారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటం హైదరాబాద్ సంస్థాన ప్రజల మీద ప్రభావం చూపింది. అప్పటికే మజ్లిస్‌పార్టీకి ఖాశిం రజ్వీ అధ్యక్షుడై, హైదరాబాదును స్వతంత్ర ముస్లిం రాజ్యం చేస్తానని ప్రకటించి రజాకార్ల నిర్మాణానికి పూనుకుని వేలాదిమంది ముస్లింలను చేర్పించి దాడులు ప్రారంభించాడు. దీనికి నిజాం మద్దతి చ్చాడు. తెలంగాణను ముస్లిం మెజారిటీ సంస్థానంగా చేసేందుకు ఇతర రాష్ట్రాల నుండి 8 లక్షల మంది ముస్లింలను అంతకు ముందు తీసుకువచ్చారు. కరుడుగట్టిన



మతోన్మాదిగా రజకార్ల ఆయుధాలను హిందువులపై ఎక్కిపెట్టి తుపాకీ లతో కాల్చడం, వరుస పెట్టి ఉరి తీయడం, మహిళలను నగ్నంగా బతుకమ్మ ఆడిపించడం, హత్యలు, అత్యాచారాలు, సజీవ దహనాలు చేయించారు. ఈ విలీన ఉద్యమంలో సుమారు 2 లక్షల మంది వీర మరణాలు పొందారు. హైదరాబాద్ స్టేట్‌ను భారత యూనియన్‌లో విలీనం చేయాలని ఏకైక డిమాండ్‌తో గడ్డి కోసిన చేతులే కొడవళ్లు పట్టి.. అన్నం వండిన చేతులతో తుపాకీలు పట్టుకొని నిజాం రజాకార్లపై ఎంతో మంది తెలంగాణ బిడ్డలు గెరిల్లా పోరాటం చేశారు. దేశానికి స్వతంత్రం వచ్చిన 13 నెలల తర్వాత 1948లో అప్పుటీ కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ ధైర్య నిర్ణయంతో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పోలో వలన నిజాం నిరంకుశ పాలన అంతమై, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిన దినం. ఆపరేషన్ పోలో చేపట్టిన భారత సైనిక చర్య దేశంలో దేశం నలుమూలన నుంచి హైదరాబాద్ స్టేట్‌కు చేరి.. నిజం రాజును కిందికి దిగి వచ్చేలా చేసింది. కేవలం ఐదు రోజుల్లో ఆపరేషన్ పోలో ముగింప చేసి 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్‌ను భారత్‌లో విలీనం చేశారు. స్వయంగా నిజాం రాజు వచ్చి తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

**చరిత్ర తెలువకుండా చేసే కుట్ర..**

ఇంతటి చరిత్ర ఉన్న విమోచన దినాన్ని.. భవిష్యత్ తరాలకు తెలువకుండా చేసే కుట్రలు జరుగుతున్నాయి.. వారి స్వార్ధ రాజకీయాల కోసం ఇక్కడి బిడ్డల మరణాలను, వారి త్యాగాలను స్మరించుకోకుండా మరుగున పడేసేలా చూస్తున్నారు. అంతకుముందు హైదరాబాద్ సంస్థానంలో ఉన్న కర్ణాటక మూడు జిల్లాలు, మహారాష్ట్ర ఐదు జిల్లాల్లో అక్కడి ప్రభుత్వాలు ఇంతటి చరిత్ర కలిగిన రోజున ముక్తి దివాస్ పేరిట అధికారికంగా వేడుకలు నిర్వహిస్తున్నాయి. ఇక్కడి ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణ విమోచన వేడుకలు నిర్వహించేందుకు బీజేపీ 1998 నుంచి పోరాటం చేస్తుంది. రాష్ట్రంలో బిజెపి అధ్యక్షులుగా గతంలో పని చేసిన విద్యాసాగర్ రావు మొదలు దత్తాత్రేయ, లక్ష్మణ్, బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి, ఇప్పుడు రామచంద్ర రావు పోరాటం చేస్తున్నారు. మరుగున పడిన చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి ఎంతగానో కషి చేస్తున్నారు. అంతేకాకుండా మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ 2022 నుంచి కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా జరుపుతుంది. అంతేకాకుండా రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకాన్ని అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలనే ఫైల్ మీద సంతకం చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అధికారికంగా వేడుకలను చేయడం మాట పక్కన పెడితే ఇప్పుడు కనీసం తెలంగాణ విమోచన దినోత్సవం అనేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ భయపడుతున్నాయి.

బీఆర్ఎస్ - జాతీయ సమైక్యత దినం అని, కాంగ్రెస్- ప్రజా పాలన దినోత్సవమని ఇలా అమరుల త్యాగాలకు అవమానం చేస్తోంది. ఓటు బ్యాంకు, సంతుష్టి కరణ రాజకీయాలు, ఓవైసీకి భయపడటం కోసమే కదా..? మరింకేమిటి రైతులు, కూలీలు, మహిళలు ఇలా సబ్బండ వర్గాలు ఏకమై..కత్తులు, కొడవళ్ళు, కారంపొడి, బరిసెల్లు, తుపాకులు, రోకలి బండలతో ప్రాణాలు తెగించిన పోరాట చరిత్రను తెలియ కుండా చేస్తారు? పోరాట విలీన, స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆ పేరుతో దైర్యంగా ఎందుకు జరపలేక పోతున్నారో? అర్ధమనస్సుతో ఎందుకు జరుపుతున్నారో సమాధానం చెప్పాలి. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బిజెపి ప్రతియేటా నిర్వహిస్తుంది.. బిజెపి విమోచన కమిటీ ఆధ్వర్యంలో ఇందులో భాగంగానే ఈ సారి పరేడ్ గౌండ్స్ లో సెప్టెంబర్ 15వ తేదీన నిర్వహించే వేడుకలకు కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్, వేలాది తెలంగాణ బిడ్డలు రానున్నారు.ఏమైనా చరిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటం. మన దేశం కోసం, మన కోసం, మన స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన, పోరాడిన ఆ యోధులను స్మరించుకోవడం మన బాధ్యత. ఆ గొప్ప పోరాటాల వీర గాధను మార్చి తెలంగాణ చరిత్రనే కను మరుగు చేస్తున్నరు. ఇది ముమ్మాటికి నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన వారి త్యాగాలను అవమానించడమే.. వాళ్లకు చేతకాకుంటే కేంద్రం పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరు కావాలి. తెలంగాణ విమోచన దినోత్సవం అంటే నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన రోజు.మరిచిపోలేని రోజు..

**సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం**

**- డా. చిన్నమైల్ అంజిరెడ్డి**
తెలంగాణ బీజేపీ విమోచన కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ
9848010980

# గాడిచర్ల బహుముఖి సేవలు

ఆంధ్రులలో మొట్టమొదటి రాజకీయ ఖైదీగా పేరుపొందిన గాడిచర్ల హరిసర్వోత్తమ రావు (సెప్టెంబర్ 14, 1883 - ఫిబ్రవరి 29, 1960) స్వాతంత్ర్య సమర యోధుడిగా, పత్రికా రచయితగా, సంపాదకులుగా, సాహి తీకారుడిగా, గ్రంథాలయోద్యమ నాయ కుడి గా ఆయన తెలుగు జాతికి బహుముఖ సేవలు అందించారు. ఆంగ్ల పదం ఎడిటర్ కు సంపాదకుడు అనే తెలుగు పదాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తి. ఎం.ఏ డిగ్రీ పొందిన ఆంధ్రులలో ఆయన రెండవ వారు.



1883 సెప్టెంబర్ 14న కర్నూలులో భాగీ రథీబాయి, వెంకటరావుదంపతులకు హరి సర్వోత్తమరావు జన్మించారు. వారి పూర్వీకు లు కడప జిల్లా, సింహాద్రిపురం గ్రామానికి చెందినవారు. వారిది పేద కుటుంబం. కర్నూ లు, గుత్తి, నంద్యాలలో ప్రాథమిక, ఉన్నత విద్య చదివారు. ఇంకా చదువుకునే ఆర్థిక స్తోమత లేకున్నప్పటికీ, ప్రతిభా పారితో షికాల సహాయంతో 1906లో మద్రాసు లో ఎం.ఏ డిగ్రీ పూర్తి చేసారు. తరువాత రాజ మండ్రిలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతుం డగా,1907లో స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించారు. రాజమండ్రిలో బిపిన్ చంద్ర పాల్ చేసిన ఉపన్యాస స్ఫూర్తితో విద్యార్థులంతా వందేమాతరం బ్యాడ్జిలు ధరించి తరగతికి వెళ్ళారు. వారికి నాయకుడైన సర్వోత్తమ రావును కళాశాల నుండి బహిష్కరించడమే కాక, ఆయనకు ఎక్కడా ఉద్యోగమివ్వ రాదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

తరువాత ఆయన పత్రికా రంగంలోకి అడుగు పెట్టారు. స్వరాజ్య అనే తెలుగు పత్రికను ప్రారం భించి, బ్రిటిషు పాలనపై విమర్శలు ప్రచురిం చేవారు. 1908లో తిరునెల్వేలిలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు మరణించినపుడు 'క్రూరమైన విదేశీ పులి' అనే పేరుతో ఆయన రాసిన సంపాద కీయంపై ప్రభుత్వం కోపించి, ఆయనకు మూడేళ్ళ ఖైదు విధించింది.

ఆ విధంగా ఆయన ఆంధ్రులలో ప్రప్రథమ రాజకీయ ఖైదీ అయ్యారు. వెల్లూరు జైలులో, బందిపోట్లు, గజదొంగలూ ఉండే గదిలో ఆయనను బంధించి, అమాను షంగా వ్యవహరించింది, బ్రిటిషు ప్రభుత్వం. జైలు నుండి విడుదల అయ్యాక కూడా ఆయనపై ప్రభుత్వ నిఘా ఉండేది. ప్రజలు ఆయనతో మాట్లాడటానికి కూడా భయపడేవారు.

1914లో బాల గంగాధర తిలక్ యొక్క హోం రూల్ లీగ్‌కు ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శిగా విస్తృతంగా ప్రచారం చేసారు. 1924లో కాకినాడలో జరిగిన కాంగ్రెసు సభల సమయంలో హిందూస్థానీ సేవా దళ్ ఏర్పాటులో ఆయన ప్రముఖ పాత్ర వహిం చారు.

1927లో కాంగ్రెసు అభ్యర్థిగా నంద్యాల నియోజక వర్గం నుండి మద్రాసు కౌన్సిల్‌కు ఎన్నిక య్యారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యునిగా కూడా పనిచేసారు.

1930 నుండి రాజకీయ కార్యక్రమాలు తగ్గించుకుంటూ, తనకెంతో ప్రీతిపాత్రమైన గ్రంథాలయోద్యమం వైపు దృష్టి మరల్చారు. ఆంధ్ర గ్రంథాలయ సంస్థకు 1934 నుండి జీవితాంతం అధ్యక్షులుగా ఉన్నారు. గ్రంథాలయ కార్యకర్తలకు, వయోజన విద్యా ఉపాధ్యాయులకు ఉపయోగపడే పుస్తకాలు రచించారు, శిక్షణా శిబిరాలు నిర్వహించారు.

ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిం చారు. 1952లో జరిగిన అఖిలపక్ష సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. దాని తరపున రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటించి ఉద్యమాన్ని తీవ్రతరం చేసారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమే కాక, సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కూడా చూసి, 1960 ఫిబ్రవరి 29న గాడిచర్ల హరి సర్వో త్తమ రావు మరణించారు. ఆయన స్మారకార్థం విజయవాడలో సర్వోత్తమ భవనం వెలసింది.

పత్రికా రచయితగా, సంపాదకులుగా, పుస్తక రచయితగా ఆయన చేసిన కృషి బృహత్తర మైనది. తెలుగుతో పాటు ఇంగ్లీషు, తమిళం, మరాఠీ మొదలైన భాషలు కూడా ఆయనకు వచ్చేవి. ఎం.ఏ చదివే రోజుల్లోనే మొదలైన ఆయన సాహితీ వ్యాసంగం, జీవితాంతం కొనసాగింది. ఎన్నో కొత్త పదాలు సృష్టించారు.

ప్రముఖ దినపత్రిక ఆంధ్ర పత్రికకు ఆయన తొలి సంపాదకులుగా, 1916 నుండి 1918 వరకు సంపాదకుడుగా ఉన్నారు.

ది నేషనలిస్ట్, మాతృసేవ, ఎడల్ట్ ఎడ్యుకేషన్ రివ్యూ, కౌముది, ఆంధ్రవార్త అనే పత్రికలకు కూడా సంపాదకత్వం నిర్వహిం చారు. మహిళల సమస్యలు పరిష్కరం కోసం 'సౌందర్యవల్లి' అనే పత్రిక నడిపారు. మద్రాసు గ్రామ పంచాయితీ అనే పత్రిక యొక్క తెలుగు, తమిళ, ఇంగ్లిషు ప్రతులకు సంపాదకుడిగా ఉన్నారు. సంపాదకుడు, భావకవిత్వం అనే పదాలను పరిచయం చేసింది కూడా ఆయనే.

జి.హెచ్.ఎస్ పేరుతో హిందూ పత్రికకు వ్యాసాలు రాసారు. స్పిరిట్యువల్ స్వదేశీ నేషనలిజం అనే పుస్తకం రాసారు. ఆయన రాసిన శ్రీరామ చరిత్ర అనే పుస్త కాన్ని 11వ తరగతికి ఉపవాచకంగా ప్రభుత్వం తీసుకున్నది. ఆయన రచించిన పౌరవిద్య అనే పుస్తకాన్ని మద్రాసు ప్రభుత్వం 1నుండి 6 తరగ తుల వరకు పాఠ్య పుస్తకంగా నిర్ణయించింది. వయోజన విద్య అనే తెలుగు పుస్తకాన్ని రచిం చారు. ఆయన వ్రాసిన ఆబ్రహాము లింకను చరిత్ర (1907)అనే పుస్తకాన్ని కొమఱ్ఱాజు వెంకట లక్ష్మణరావు సంకలించి విజ్ఞాన చంద్రికా గ్రంథ మాలలో భాగంగా ప్రచురించారు.

రాయలసీమకు ఆ పేరు పెట్టింది ఆయనే. 1928లో కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో రాయలసీమ పేరును గాడి చర్ల, చిలుకూరు నారాయణ రావు చేసిన సూచనతో ఏకీభవించి ఆ పేరు పెట్టారు. అప్పటి వరకు దత్తమండలం (సీడెడ్) అని పిలిచేవారు.

**సెప్టెంబర్ 14...గాడిచర్ల జయంతి**

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# రాజకీయ సాహిత్య సవ్యసాచి బూర్గుల

అపర చాణక్యునిగా పేరెన్నిక గన్న దివంగత ప్రధాని పివి నరసింహారావుకు ఆయన గురువు. ఆయన న్యాయవాది, బహుభాషా వేత్త, స్వాతం త్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు. హైదరా బాద్ రాష్ట్రకాంగ్రెస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసిన తొలి తరం కాంగ్రెస్ నాయకులు. ఆయనే హైదరా బాద్ రాష్ట్రానికి ప్రజల ద్వారా ఎన్నికైన మొట్ట మొదటి, చిట్టచివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు. తొలి ముఖ్యమంత్రిగా బాధ్య తలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణా రావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు గురువు ఆయన. బూర్గుల న్యాయవాదిగా పనిచేసే రోజుల్లో ఆయన వద్ద పి.వి. సహాయకునిగా పని చేయడమే కాకుండా రాజకీయాల్లో ఆయన వారసునిగా ఎదిగారు.



రామకృష్ణరావు విళంబి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ విదియ 1899 మార్చి 13 న నరసింగ రావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి తాలూకా పడకల్లు గ్రామంలో తమ మాతామహులైన వెల్దండ శేషారావు గారి ఇంట జన్మించారు. ఇంటి పేరు పుల్లం రాజు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే ఇంటి పేరుగా మారింది. ధర్మపంత్ స్కూలు (హైదరాబాద్)లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. పూణెలోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివారు. బొంబాయి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి ఎల్.ఎల్.బి. పట్టాను పొందారు. న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఇండియన్ సోషల్ రీఫార్మర్ పత్రికలో వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ ఆంగ్లంలో వ్యాసాలు రాసి పాఠకులు, సంపాదకుల మన్ననలు పొందారు. 1922లో ఆంగ్ల ప్రభుత్వం వారు బీరార్ ను నిజాంకు ఇచ్చివేయాలని కూడా పై పత్రికల్లోనూ, ఉర్దూ పత్రికల్లోనూ వ్యాసాలు రాశారు.

బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్బీ పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివి నరసింహారావు జూని యర్ లాయర్‌గా పనిచేశారు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరారు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొన్నారు. ఆంధ్రోద్యమం,గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు అధ్యక్షుడిగా,కార్యదర్శిగాపనిచేసారు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకు ల్లో బూర్గుల ప్రముఖులు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన ఆంధ్రమహా సభకు బూర్గుల అధ్యక్షత వహించారు. శాసనోల్లంఘన ఉద్యమంలోను, క్విట్ ఇండియా ఉద్యమంలోను పాల్గొని కారాగారవాసం అను భవించారు.1948లో పోలీసుచర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి,వెల్లోడి ముఖ్యమంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యారు. రెవెన్యూ మంత్రిగా వినోబా భావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించారు.

1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగిపుడు, మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియో జక వర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజాప్రభుత్వంలో ముఖ్య మంత్రి అయ్యారు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్న నూ, పరిపాలనదక్షుడైన ముఖ్యమంత్రిగా పేరు గాంచారు. 1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమలతో కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగా, బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తులై, 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా కొనసాగారు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించారు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్క ృతిక రంగాల్లో ఆయన చేసిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నారు. చరిత్ర, శాస్త్రవిజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయవిద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా విశేష సాంస్కృతిక సేవలందించారు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా,దక్షిణభారత హిందీప్రచారసభ, సంస్కృత పరిషత్‌ల ఉపా ధ్యక్షులుగా భాషా సేవలు అందించారు. బూర్గుల బహు భాషావేత్త, సాహితీవేత్త. తెలుగు, హిందీ, ఆంగ్లం, కన్నడ, మరాఠీ, ఉర్దూ, పారశీక, సంస్కృత భాషల్లో బూర్గులకు ప్రావీణ్యం ఉంది. థామస్ గ్రే ఎలిజీని 'మృత సంస్కృతి' పేరుతో స్వతంత్ర రచన అనిపించే విధంగా అనువదించారు. ఆంగ్ల భాషలో ఆయన స్వయంగా రచించిన భావగీతాలు 'ద డ్రీమ్ ఆఫ్ పొయెట్రీస్ అండ్ అదర్ పోయెమ్స్' పేరుతో వెలువడ్డాయి. పారశీక వాఙ్మయ చరిత్ర ఆయన రచనలలో పేరు పొందినది. జగన్నాథ పండితరాయల లహరీ పంచకమును, శంకరా చార్యుల సౌందర్య లహరి, కనకధారా స్తవమును తెలుగులోకి అనువదించారు. కృష్ణశతకం, సంస్కృతంలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, శారదస్తుతి, గౌరీస్తుతి, వాణీస్తుతి, లక్ష్మీస్తుతి, శ్రీకృష్ణాష్టకం, రెడ్డి రాజుల కాలం-మత సంస్కృతులు (పరిశోధనా వ్యాసం) మొదలైనవి ఆయన ఇతర రచనలు. అయన రచించిన వ్యాసాలు 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో అచ్చయింది. పండిత రాజ పంచామృతం, కృష్ణశతకం, వేంకటేశ్వర సుప్రభాతం, నర్మద్.గీతాలు, పుష్పాంజలి, తొలిచుక్క (కవితలు), నివేదన (కవితలు), పారశీక వాఙ్మయ చరిత్ర మొదలైన గ్రంథాలు వెలువరించారు. వానమామలై, కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి ప్రోత్సాహంతో 'తెలంగాణ రచయితల సంఘం' ఏర్పాటు చేసి సాహితీలోక ప్రసిద్ధులైనారు.ఆయనకు1953లో ఆంధ్ర విశ్వ విద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది.1956లో ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది. బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న గుండె పోటుతో మరణించారు.

**సెప్టెంబర్ 14... బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి**

**-ఆర్‌కేఎస్**

# రావణుడిని సంహరించింది లక్ష్మణుడు



శ్రీమద్ రామాయణం ఎవరు రాశారు అంటే ఎంత ఆధునిక కాలం లో జీవిస్తున్న యువతరమైనా వాల్మీకి మహర్షి రాశాడని చెబుతారు. ఇప్పటికీ అంత ప్రాచుర్యం ఉంది. ఆయన తర్వాత అనేకమంది ఇంచుమించు అలాంటి పాత్రల్ని,సన్నివేశాల్ని తీసుకుని ఎవరిదైన శైలిలో వారు రాశారు. కాంబోడియా, వియాత్నం, ఇండోనేషియా , థాయ్ లాండ్ వంటి దేశాల్లో కూడా రామాయణాన్ని పోలిన భక్తి పరమైన గ్రంథాలు వచ్చాయి. అవి చదువుతుంటే ఇతివృత్త నిర్మాణం, కథ నడిచే పద్ధతి అంతా రామాయణాన్నే తలపిస్తాయి. కాకపోతే పాత్రల పేర్లు కొంత వేరే రూపాన్ని సంతరించుకున్నట్లు కనిపిస్తాయి. వాల్మీకి మహర్షి 24 వేల సంస్క ృత శ్లోకాల్లో ఈ మహత్తరమైన గ్రంథాన్ని వెలయించారు. క్రీ.పూ.7 నుంచి క్రీ.శ.3 శతాబ్దాల మధ్య కాలం లో వాల్మీకి రామాయణం రాయబడిందని ఆధునిక చరిత్రకారులు చెప్పారు.

అయితే ఈ ఇతిహాసం ఇంకా ప్రాచీనమైనదని మరికొందరు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఇన్ని వేల ఏళ్ళు భారతీయుల జీవితాల్లో ఒక భాగమై , మన సమాజాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేసిన ఇంకా చేస్తున్న గ్రంథరాజం మరియొకటి ఉందా అంటే లేదనే చెప్పాలి. దానిలోని పాత్రల్ని , విలువల్ని మీరు నచ్చినా నచ్చకున్నా ఇన్ని వేల ఏళ్ళపాటు జీవించగలిగిఉన్నదంటేనే ఆ కథనం లోని సృజనాత్మకత లో దేనిలోనూ లేని ఏదో మార్మికశక్తి ఉన్నదని అర్థం. మన భారత దేశం లోనే అనేక మంది పండితులు వాల్మీకి రామాయణాన్ని తిరిగి తమదైన శైలి లో రాశారు. రమారమి 300 కి పైగా వివిధ రామాయణాలు సాధ్యమైనంతవరకు వాల్మీకి రామాయణానికి దగ్గరగా ఉండేలా రాశారు. మరికొందరు కొంతమేరా స్వతంత్ర్య భావనల్ని చొప్పించారు. అంతమాత్రం చేత వాల్మీకి రామాయణం యొక్క ప్రాభవం ఏ మాత్రం చెక్కు చెదరలేదు.

జైన మతం లో కూడా రామాయణం ఉంది. హిందూ మత వటవృక్షం లో ఒక శాఖ వంటిది జైన ధర్మం అని చెప్పవచ్చును. పాత్రల పేర్లు అన్నీ అలాగే ఉంటాయి. ఇతివృత్తం లో వారిదైన స్వేచ్ఛని ప్రదర్శించారు. వారి ప్రధాన సిద్ధాంతాలైన అహింస ని, తీర్థంకరుల బోధనల్ని దాంట్లో సమ్మిళితం చేశారు. విమలసూరి అనే జైన పండితుడు ప్రాకృత భాష లో ఈ గ్రంథాన్ని క్రీ.శ. 3 లేదా 4 వ శతాబ్దం లో రాసినట్లు పరిశోధకులు చెబుతున్నారు.

ఈ రామాయణాన్ని పౌమచరియ లేదా పద్మచరిత్ర అనే పేరు తో వ్యవహరిస్తారు. రాముడికి , లక్ష్మణుడికి ఆ పేర్లతో పాటు బల్ దేవ్, వాసు దేవ్ అనే పేర్లు కూడా ఉంటాయి. రావణుడు విద్యాధర వంశానికి చెందిన రాజు. లంకా రాజ్యాన్ని పాలిస్తుంటాడు. రావణుడికి పది తలలు ఉండవు. కానీ ఆయన పుట్టిన తర్వాత శిశువు గా ఉన్న సమయం లో అతని శిరస్సు పది రకాలైన ఆభరణాల్లో ప్రతిఫలించినట్లు రాశారు. రావణుడు జైన ధర్మాన్ని పాటించే వాడైనప్పటికీ పూర్వ జన్మ కర్మల వలన సీతా దేవి ని అపహరిస్తాడు.

విచిత్రం ఏమిటంటే జైన రామాయణం లో రావణుడి పాత్ర ని చంపేది లక్ష్మణుడు. ఎందుకంటే రాముడు స్వతహగా జైన దీక్ష తీసుకున్న రాజు కనుక తన చేతి తో హింస చేయడు. ఆ విధంగా రావణుడు,లక్ష్మణుడు మూడవ నరకానికి వెళతారు. హనుమంతుడు కూడా విద్యాధర వంశానికి చెందిన వాడే. ఈయనకి కొన్ని అతీత శక్తులు ఉంటాయి. మామూలు మనిషి లాగే ఉంటాడు.

కోతి మూతి ఉన్నట్లు రాయలేదు.అయితే ఆయన రాజ్యం లో కోతులు ఉంటాయి. రావణుడు సీత ని తాకకుండా నే మాయోపాయం తో లంక కి తీసుకొస్తాడు. లక్ష్మణ రేఖ గీయడం, మారీచుని ఘట్టం వంటివి జైన రామాయణం లో లేవు. జైన ధర్మం ప్రకారం ఇష్టపడని స్త్రీ ని బలవంతం చేయకూడదు కనుక లంక లోనే ఒక వనం లో ఉంచే ఏర్పాటు చేస్తాడు.

లక్ష్మణుడు చనిపోయిన తరువాత ఆయన దేహాన్ని ఖననం చేయకుండా, రాముడు ఎనిమిదేళ్ళపాటు ఉంచి ప్రతిరోజు స్నానం చేయించడం చేయిస్తుంటాడు. 24 తీర్థంకరులలో ఒకరైన ముని సువ్రత్ స్వామి రామునికి జ్ఞానబోధ చేసి తపస్సు చేయమని చెప్పి, అలాగే లక్ష్మణుడి దేహానికి తుది సంస్కారాలు చేయమని చెబుతాడు. ఆ విధంగానే చేసి రాముడు తన శేష జీవితాన్ని తపస్సు చేస్తూనే గడిపి స్వర్గం లో ఉన్న సీతా దేవి ని కలుసుకుంటాడు. సీతమ్మ అగ్నిప్రవేశం దీనిలో వేరుగా ఉంటుంది.

నీరు వచ్చి అగ్నిని ఆర్పేస్తుంది. అలాగే రామసేతు ని నిర్మించడం , వానరసేన లంకలో ప్రవేశించడం వంటి ఘట్టాలు లేవు. రాముడిని గొప్ప నిష్ఠాగరిష్ఠుడైన జైన ధర్మాన్ని గౌరవించే రాజు గా దీనిలో చిత్రించారు. జైనులు 24 తీర్థంకరులను , మళ్ళీ వారిలో మహావీరుడు,పార్శ్వనాథుడు, నేమినాథుడు, రిషభనాథుడు వీళ్ళందరిని ఎంత పూజ నీయులుగా చూస్తారో అలాగే రాముడిని కూడా భావిస్తారు.

**- మూర్తి కెవివిఎస్**
(7893541003)



## రైతులందరికీ యూరియా అందిస్తున్నాం

● వ్యవసాయ అధికారి ఉమాపతి

**ఎలిగేడు, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామంలో శనివారం యూరియా బస్తాలు 270 మంది రైతులకు యూరియా అందించారు. గ్రామాల రైతులతో వ్యవసాయ అధికారి ఉమాపతి మాట్లాడుతూ. నానో యూరియా వాడను వల్ల అధిక లాభాలు వస్తాయని రైతులందరూ నానో యూరియాను వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,సిఈఓ విక్రమ్, ఏఈఓ, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి



**కోరుట్ల, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** కోరుట్ల నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని కోరుట్లకు చెందిన ఉదయ్ బేగం ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టగా స్థానిక వార్డు అధికారి బిల్లు చెల్లింపు సమయంలో రూ.15 వేల లంచం రూపంలో తీసుకున్నాడని ఈ విషయం బయటకు రావడంతో సదరు అధికారి తిరిగి ఆ డబ్బులు లబ్ధిదారుకు చెల్లించారని ఈ విషయం తమకు విశ్వసనీయంగా తెలిసిందన్నారు.

కోరుట్ల నియోజకవర్గంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందాలని నియోజకవర్గంలో ఇలాంటి అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కృష్ణారావు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలతో కూడిన విద్య




● వసతి గృహ సంక్షేమాధికారి శ్రీనివాస్

**పెద్దపల్లి, సెప్టెంబర్ 13(మనం ప్రతినిధి):** ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లోనే విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని వసతి గృహ సంక్షేమ అధికారి కంచెర్ల శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయం వద్ద గల సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులను, ఇతర అవసరాలను ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వైద్య సదుపాయాలను కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ హాస్టల్లల్లో విద్యనభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు ప్రస్తుతం గొప్ప గొప్ప హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్నారని వివరించారు. చివరి విద్యార్థి వరకు ప్రభుత్వ సదుపాయాలు అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తల్లిదండ్రులకు తెలిపారు. కాబట్టి ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో వసతి గృహ నాల్గవ తరగతి సిబ్బంది పద్మ, సరోజన, శైలజ, శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చేవెళ్ల డిక్లరేషన్ అమలయ్యేలా చూడాలని వినతి



**పెద్దపల్లి, సెప్టెంబర్ 13(మనం ప్రతినిధి):** దళితులకు 18 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు అయ్యేటట్లు చూడాలని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను దళిత శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం నేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేస్తే దళితులకు న్యాయం జరుగుతుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు అందేలా చూడాలని విన్నవించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కావొస్తున్నప్పటికి తెలంగాణలోని దళిత సమాజానికి ఇచ్చిన హామీలు రిజర్వేషన్ల పెంపు, అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు కావడం లేదన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సీఎం దృష్టికి తీసుకెళ్లి చేవెళ్ళ డిక్లరేషన్ అమలయ్యేట్లు చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# కక్షిదారులకు రాజీ మార్గమే.. రాజమార్గం

● పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల




**మంథని, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లోక్ అదాలత్‌లో కక్షిదారులు రాజీమార్గమే రాజీమార్గమని,రాజీ చేసుకోవడం ఇరువురు గెలుపునకు నాంది పలుకుతుందని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. శనివారం మంథని పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలతో కక్షిదారులు ఇరువురు స్నేహపూర్వ వాతావరణముతో కలుసుకొని, కోపాలు, భావోద్వేగా లేకుండా, డబ్బులు, సమయం వృధా కాకుండా వారి సమస్యలను పరిష్కరించుకోవడం ఇరువురికి సంతోష కారణమని, కక్షి దారులు రాజీమార్గంలో వచ్చినట్లయితే,ఒక ప్రక్క కోర్టుకు,మరొక ప్రక్క సమయం కూడా వృధా కాదని,ఇతర అత్యవసర కేసులో పరిష్కరించుటకు, సమయం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కక్షి దారులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో మంథని కోర్టులలో 271 కేసులు పరిష్కారమైనాయి. ఈ కార్యక్రమంలో సీనియరు సివిల్ జడ్జి వి.భవాని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి ఎ.సుదారాణి, ద్వితీయ శ్రేణి న్యాయాధికారిణి జూ అనురాధ, రెవెన్యూ డివిజనల్ అధికారి బి.సురేష్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, అసోసియేషన్ అధ్యక్షుడు హరి బాబు, తహసీల్దార్ కుమార స్వామి న్యాయవాదులు, వివిధ బ్యాంకుల అధికారులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి



● ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి: ఎస్పీ మహేష్ బి.గీతె

**వేములవాడ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని,వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్స్, విఐపి దర్శనం, కోడె మొక్కుల దర్శనం,వీఐపీ రోడ్డు, పార్కింగ్ స్థలాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు, ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజ్, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది, స్థానికులు, వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే ఠాకూర్

**గోదావరిఖని, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** రామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పోరేషన్ పరిధి పవర్ హౌస్ గుట్టపై వెలిసిన శ్రీ ధనుర్బాణ రామాంజనేయస్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ఆలయాభివృద్ధిపై కమిటీతో చర్చించారు. భక్తుల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. అనంతరం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయ సమీపంలో వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠాపనకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ప్రతిపాదిత స్థలంలో ఉన్న చెత్తాచెదారం, మట్టి కుప్పలను జేసిబి సహాయంతో తొలగించి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట నగరపాలక సంస్థ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి



**చిగురు మామిడి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11నుంచి 17వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈనెల 15న సోమవారం చిగురుమామిడి మండలంలో జరగనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చిగురుమామిడిలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం,సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మండలంలో జరగనున్న సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని చెప్పారు.ఇందుర్తి ప్రాంతంలో పార్టీ కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన గునుకుల జనార్దన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్తయ్య లతో పాటు అనేకమంది అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఇందుర్తిలో జరుగుతుందని అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా బైకు ర్యాలీ నిర్వహిస్తారని ఈ బైక్ ర్యాలీగా గాగిరెడ్డిపల్లి, సుందరగిరి, చిగురుమామిడి, రేకొండ, బొమ్మనపల్లి గ్రామాల మీదుగా వెళుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పిస్థామన్నారు.అనంతరం మండలం నుండి మందాపూర్ కు వెళ్ళి నిజాం రజాకర్ పోలీసుల ఎన్కౌంటర్లో అనభేరి ప్రభాకర్ రావు తో పాటు మరికొంత మంది అమరులైన వారికి నివాళులర్పించే కార్యక్రమం ఉంటుందని లక్ష్మారెడ్డి వివరించారు.మండలంలో జరిగే బైక్ ర్యాలీని,వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని లక్ష్మారెడ్డి కోరారు.

## యూరియ అందించడంలో కాంగ్రెస్ విఫలం

● పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుని రాజుల చేసిన కేసీఆర్

● సుంకె రవిశంకర్ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే



**కరీంనగర్, సెప్టెంబర్ 13(మనం ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలోని గ్రోమోర్ సెంటర్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులను చూసి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రైతులతో మాట్లాడారు. రైతులు రవిశంకర్ కి తమ గోడు వెళ్లబోసుకున్నారు. పాస్ బుక్ మీద ఒక్క యూరియా బస్తానే ఇస్తాం అంటున్నారు. మాకు ఐదు ఎకరాలు వ్యవసాయానికి ఒక్క బస్తా ఏం సరిపోతదంటూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్య విన్న రవిశంకర్ వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ చేసి యూరియా కోసం తల్లడిల్లుతున్న రైతాంగం గురించి వివరించారు. వెంటనే వారికి యూరియా తెప్పించి రైతులకు అందించాలని కోరారు. అనంతరం, రైతులతో ముచ్చటించిన రవిశంకర్, పంటలకు సరిపడా యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను చూస్తే మళ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. తెలంగాణ రాక ముందు ఎరువులు, విత్తనాల కోసం రైతులు చెప్పులను లైన్లో పెట్టి గంటల తరబడి నిరీక్షించారని, ప్రస్తుతం అదే పరిస్థితి ప్రతి చోటా కనిపిస్తుందన్నారు. అన్నదాతలు పది రోజులుగా యూరియా కోసం ఇబ్బందిపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకం, ఆధార్కార్డుపై ఒక్క యూరియా బస్తానే ఇస్తుండడంతో ఐదెకరాలు, పదెకరాల భూమి ఉన్న రైతులకు అది ఏ మూలకు సరిపోదని పేర్కొన్నారు. ఎకరాకు సుమారు రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు ఎరువు వేసే సమయంలో యూరియా లభించకుండా పంట దిగుబడిలో ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమరశీల పోరాటాలే..




**రామగిరి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కరించ కుంటే దశల వారీగా సమరశీల పోరాటాలు తప్పవని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి జి.జ్యోతి హెచ్చరించారు. సెంటినరీ కాలనీలోని సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో బి.వనజ రాణి అధ్యక్షతన యూనియన్ జిల్లా 4వ మహాసభ జరిగింది. ముఖ్య అతిథులుగా సీఐ టీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా ఉపాధ్యక్షుడు డి.కొమరయ్య పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం, చట్టబద్ధ సౌకర్యాలు ఇవ్వకుండా పనిభారం పెంచుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం, వేతనం 18,000, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రీ-ప్రైమరీ స్కూళ్లను అంగన్వాడీ కేంద్రాలకే అప్పగించాలని, ఒక్కటే ఆన్లైన్ యాప్ వాడకాన్ని అనుమతించాలని, సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని కోరారు. సెప్టెంబర్ 15 నుంచి దశలవారీగా పోరాటాలు ప్రారంభిస్తామని తెలిపారు. సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఈ.కుమార్, వెంకటేశ్వర్లు, ఎం.హేమలత, ఉమారాణి, కె.శోభ, శ్యామల, కనక లక్ష్మి, కృష్ణ కుమారి, రామలక్ష్మి, వసంత చంద్రకళ, సుగుణతో పాటు పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## డిపార్టుమెంటల్ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభం



**రామగిరి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఆర్జీ -3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతే కాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలన్నారు. రామచంద్రారెడ్డి, శర్వాన్, సుదర్శనం, వి.సునీల్ ప్రసాద్, జవ్వాజి అంజయ్య పాల్గొన్నారు.

# చిగురు మామిడిలో బొడ్డెమ్మ వేడుక



**చిగురు మామిడి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** చిగురు మామిడి మండలంలోని 17 గ్రామాలలో వాడవాడలో బొడ్డెమ్మ పండుగ ఘనంగా బాలికలు, అమ్మాయిలు, శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో బొడ్డెమ్మ పండుగకు ఒక విశిష్టమైన ప్రాధాన్యత ఉన్నది బతుకమ్మ పండుగకు ముందుగా బాలికలు ఆడుకునే పండుగే బొడ్డెమ్మ, తెలంగాణ ప్రాంతంలో కనిపించే ఈ వేడుకలు గ్రామీణ ప్రాంతంలోని గోచరించడం ఒక ప్రత్యేకత బతుకమ్మ బిడ్డగా బొడ్డెమ్మను కొలుస్తారు భాద్రపద శుద్ధ సప్తమి రోజు నుండి అమావాస్య వరకు 9 రోజుల పాటు బొడ్డెమ్మ పండుగ వేడుకలను జరుపుకుంటారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీ నుండి శనివారం రోజున ప్రారంభమై 21వ తేదీ ఆదివారం వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. చెక్క పీటపైన పుట్టమన్ను అలాగే, చెరువులో తీసుకువచ్చిన మట్టితో ఐదు సోపానాల వరకు వలయకారంగా పేర్చి, ఇంటి ముందు ఎర్ర మన్నుతో అలికి బియ్యపు పిండితో ముగ్గులు వేసి పసుపు కుంకుమలతో అలంకరించి ఆపైన గౌరమ్మను పెట్టి పువ్వులు ఉంచి పూజ చేస్తారు సాయంత్రం వేళలో ఇంటి ముందు లేక దేవాలయాల్లో పెళ్లి కాని అమ్మాయిలు బాలికలు ఈ బొడ్డెమ్మను ఆటపాటలతో ఆడుకుంటారు. బతుకమ్మ పాటల వల్లే ఉన్న బొడ్డెమ్మ పేరును జోడిస్తూ వలయాకారంగా తిరుగుతూ లయబద్ధంగా పాడుతూ ఆనందో ఉత్సవాలతో గడుపుతారు బొడ్డెమ్మ బొడ్డెమ్మ, కోల్ బిడ్డ ఎందరేకోల్ ఎందరే, కోల్, అంటూ పాడుతారు 9 రోజులు బొడ్డెమ్మ ఆటలను ఆడి యధావిధిగా చెరువులో నిమజ్జనం చేస్తారు, ఆ తర్వాత బతుకమ్మను పేర్చుతారు ఈ బతుకమ్మ వేడుకలను పెండ్లి అయినా మహిళలు జోరుగా సంబరంబుగా జరుపుకుంటూ ఉండగా బొడ్డెమ్మ వేడుకలు బాలికలు జరుపుకోవడానికి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్న బాలికలకు చక్కటి వరుడు లభిస్తాడన్నది గ్రామీణ ప్రగాఢ విశ్వాసం.

## యూరియా కొరతను వెంటనే తీర్చాలి

బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ ఇన్‌చార్జ్ అజయ్ కుమార్ గౌడ్

**చొప్పదండి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** అగమ్య గోచరంగా రైతుల పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బంది పడుతూ, రైతులు సొసైటీలలో షాపులలో యూరియా సరిపోకపోవడంతో ఇబ్బందుల పాలవుతున్నారని బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ యూత్ ఇన్‌చార్జ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ జిల్లాకి కేంద్ర మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు కలిసి పనిచేస్తున్నారు. కాబట్టి వెంటనే చొరవ తీసుకొని కరీంనగర్ జిల్లా రైతులకు వెంటనే యూరియాను సరిపడే అంత సరఫరా చేయాలని రోజుకు ఒక బస్తా రెండు బస్తాలు ఇస్తే రైతులు ఇబ్బంది పాలవుతున్నారని అవి సరిపోకపోవడంతో చాలా నష్టపోతున్నారని పంట చేతికొచ్చే సందర్భంలో ఇలా జరగడం బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వం రైతులపైన చిత్తశుద్ధి ఉన్నట్లయితే వెంటనే యూరియాని సరిపోయేంత సరఫరా చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవి నవరాత్రి ఉత్సవ గోడ ప్రతుల ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్, సెప్టెంబర్ 13(మనంన్యూస్): దేవి నవరాత్రి ఉత్సవాల గోడ ప్రతులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులు శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 నిర్వహించే దేవి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని శనివారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆలయ అధికారులు ఉత్సావ ఆహ్వాన పత్రిక అందించారు.అనంతరం మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా నవరాత్రి ఉత్సవాల గోడ ప్రతులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉత్సవాలు వైభవం గా నిర్వహించలని భక్తులు సౌకర్యాలు కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు.హైదరాబాద్ నివాసంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కు ఉత్సావ ఆహ్వాన పత్రిక అండదజేశారు.వీరి వెంట ఆలయ ఈఓ అంజన దేవి, ఏ ఈ ఓ సుదర్శన్ గౌడ్,ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి,సామవేద పండితుడు నవీన్ శర్మ, మాజీ సర్పంచ్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం



- అనాలోచిత నిర్ణయంతో కేబుల్ ఆపరేటర్లకు నష్టం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ సీ.అంజిరెడ్డి

రామచంద్రపురం, సెప్టెంబర్ 13(మనం న్యూస్): రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి విమర్శించారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కు బీజేపీ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో.. శనివారం రామచంద్రపురంలోని తన స్వగృహంలో ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డిని ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల తెలంగాణ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్, చిన్న స్థాయి కేబుల్ ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకొనే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆరోపించారు.

## జిల్లాలో తగ్గిన డెంగ్యూ కేసులు
### డాక్టర్ నాగ నిర్మల, డిఎం అండ్ హెచ్ ఓ



సంగారెడ్డి, సెప్టెంబర్ 13 (మనం ప్రతినిధి): సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జిల్లాలో చేపట్టిన జ్వర సర్వే, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని జిల్లా వైద్యాధికారి (డిఎం అండ్ హెచ్ ఒ) డాక్టర్ నాగ నిర్మల తెలిపారు. గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాదిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గుముఖం పట్టిందన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధుల వ్యాప్తి చాలా వరకు తగ్గుముఖం పట్టిందన్నారు. గత ఏడాది జూలై వరకు డెంగ్యూ కేసులు 236 నమోదు కాగా ప్రస్తుత సంవత్సరంలో ఆగస్టు నెల చివరి వరకు 151 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి అన్నారు. జిల్లాలో జూలై నెలలో 38 ,511 ఇండ్లలో జ్వర సర్వే జరుపగా ఆగస్టు నెలలో 25,539 ఇండ్లలో జులసర్వే జరిపినట్లు సెప్టెంబర్ 11 వరకు సెప్టెంబర్ నెలలో 11,134 ఇండ్లలో జ్వర సర్వే కార్యక్రమం పూర్తయినట్లు డిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గగా జ్వరం, డయేరియా కేసులు మాత్రం కొద్దిగా ఎక్కువగా నమోదవుతున్నాయని ఇవి మానసిక మరియు పర్యావరణ సంబంధిత సమస్యలకు సూచనగా డి ఎం అండ్ హెచ్ ఓ పేర్కొన్నారు. జిల్లాలో మలేరియా , జే ఈ చికెన్ గున్యా కేసులు చాలా తక్కువగా ఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి సీజనల్ వ్యాధుల, జ్వరము మరియు డయేరియా కేసులో నెలవారి మార్పులు గ్రాఫ్లను చూస్తే జూలై ఆగస్టు నెలలో డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా ఉండగా జ్వరం కేసులు మొత్తం సంవత్సరంలో స్థిరంగా ఉన్నట్లు జిల్లా వైద్యాధికారి ఒక ప్రకటన లో తెలిపారు.

## ఎమ్మెల్యే 'గూడెం' ఆధ్వర్యంలో..
# ఘనంగా ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవం

- 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి
- 25 ఏళ్లుగా గురుపూజోత్సవం.. ప్రశంసనీయం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- గురువులు నవ సమాజ నిర్దేశకులు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం, సెప్టెంబర్ 13(మనం న్యూస్): ఒక దేశ భవిష్యత్తు నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందని.. అలాంటి గురువులను గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకల ద్వారా గౌరవించడం అభినందనీయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. శనివారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్ చెరు నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రారంభమైన తన జీవితం నేడు పార్లమెంటు సభ్యుడు వరకు ఎదగడం వెనక ప్రధాన కారణం..తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులదే అని ప్రశంసించారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ వాడకం అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. టెక్నాలజీని మనిషి ఎదుగుదలకు ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని.. అదే టెక్నాలజీని దుర్వినియోగం చేస్తే సమాజానికి ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పదవ తరగతి పిల్లవాడు సైతం తనకు దొరకని వస్తువు కోసం తోటి విద్యార్థిని హత్య చేసే దారుణమైన పరిస్థితులు ఏర్పడడం ఆ విద్యార్థి మానసిక పరిస్థితికి అర్థం పడుతోందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి గదిలోని ప్రతి విద్యార్థి చదువుతోపాటు మానసిక ప్రవర్తన పై ఎప్పటికప్పుడు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని కొనియాడారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు, కుటుంబ బంధాలు, సమాజంలో వస్తున్న మార్పులను తెలియజేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల ద్వారా పోటీ ఏర్పడుతున్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని అభినందించారు.. ప్రతి రంగంలో పటాన్ చెరు నియోజకవర్గానికి వన్నెతెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు..ప్రభుత్వ ప్రైవేటు తేడా లేకుండా గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చేవెళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



చేవెళ్ల, సెప్టెంబర్ 13(మనం న్యూస్): చేవెళ్ల మున్సిపల్, మండల పరిధిలో సిసి రోడ్లు, వీధి దీపాలకు హెచ్ఎండీఏ నిధులు రూ.9 కోట్ల 90లక్షలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ఆధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్, మండల నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, బండారు ఆగిరెడ్డి,గోనే ప్రతాప్రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషి ఫలితంగానే చేవెళ్ల మున్సిపల్, మండలానికి హెచ్ఎండీఏ నిధులు మంజూరు చేశారని వారు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. మునుముందు నియోజకవర్గానికి మరిన్ని నిధులు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, గుండాల పీఏసీఎస్ చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, పామెన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, మల్కాపూర్ మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి,రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్, నాయకులు శేఖర్రెడ్డి, మాణిక్యం, మహిపాల్ రెడ్డి, యాదయ్య గౌడ్, విజయ్, గోపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్, రవీందర్, మహేశ్వర్ రెడ్డి, శశిధర్ గౌడ్, విష్ణు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడా సదస్సుకు ఎంపికైన అశోక్



కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): మొదటి అంతర్జాతీయ క్రీడా సదస్సుకు గుగులోత్ అశోక్ కుమార్ ఎంపికైనట్లుగా కరీంనగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డిలు హర్షం వ్యక్తపరిచారు. ఈనెల 18 నుండి 20 వరకు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ ఆధ్వర్యంలో మలేషియాలో జరగనున్న మొదటి అంతర్జాతీయ క్రీడా సదస్సులో కరీంనగర్లో గతంలో రెజ్లింగ్ కోచ్గా మరియు డివైఎస్ఓగా పనిచేసిన గుగులోత్ అశోక్ కుమార్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారు. ఇతను ఒక రెస్లింగ్ క్రీడాకారునిపై ఫిజికల్ ఎడ్యుకేషన్ లో రీసెర్చ్ చేస్తున్న సందర్భంగా అతనికి వచ్చిన ఆహ్వానం మేరకు పాల్గొనుచున్న సందర్భంగా ఆయనను అభినందిస్తూ క్రీడారంగంలో విశిష్టమైన సేవలు అందించి రాబోయే తరానికి ఒక దిక్సూచిగా ఉండాలని వారిని కోరారు.

## ప్రజలు పండుగలను వైభవంగా జరుపుకోవాలి

- పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం
- పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) : పటాన్ చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 29న, దసరా పండుగను అక్టోబర్ 2వ తేదీన నిర్వహించుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 29వ తేదీన సాయంత్రం పట్టణంలోని సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 2వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, నరసింహ చారి, నర్రా బిక్షపతి, ప్రకాష్ రావు, మాదిరి పృథ్వీరాజ్ పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గం




- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ భవాని చంద్ర

సంగారెడ్డి ,సెప్టెంబర్ 13 (మనం ప్రతినిధి): జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్టు లో శనివారం నాడు జాతీయా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు భార్య భర్తల చిన్నచిన్న వివాదాలు ఎక్సైజ్ కేసులు బ్యాంకు కేసులు తదితర ఏసీలు రాజీ చేయదగ్గ కేసులు ఇరువార్గాలు లోకాగాల ద్వారా రాజీ కుదిరించుకోవచ్చని అన్నారు క్షణికావేశంలో ఇరువర్గాల చిన్నచిన్న తగాదాల పడి కేసులు నమోదు జరిగి కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండా కోర్టులో తమపై ఉన్నటువంటి కేసులను రాజు చేసుకొని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు ఈ కేసులో సుమారు 4334 కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్తయ్య గౌడ్ కోర్టు సిబ్బంది న్యాయవాదులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంకు రూ. 51వేలు విరాళం



చేవెళ్ల, సెప్టెంబర్ 13(మనం న్యూస్ ): చేవెళ్ల మండల పరిధిలోని రేగడి ఘనాపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి గొల్లపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు విఘ్నేష్ తనవంతు రూ. 51వేలు విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణం కోసం తమ వంతు ఆర్థిక సాయం చేసిన దాత విఘ్నేష్ కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు.

## సింగరేణి యాజమాన్యంపై ఏఐటీయూసీ ఆగ్రహం
### సీఎండీ కమిటీ సమావేశం బహిష్కరణ




రామగిరి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ యాజమాన్యం నిర్లక్ష్య తీరుపై మండిపడింది. సీఎండీ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన కారణాలను వివరించేందుకు శనివారం సాయంత్రం సెంటినరీ కాలనీ లోని కేవెల్ మహేంద్ర భవనంలో జరిగిన ప్రెస్ మీట్లో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు మాట్లాడుతూ.. గత ఏడాది నుంచి డైరెక్టర్ (పా), సీఎండీ స్థాయిలో పలు సార్లు చర్చలు జరిగినప్పటికీ ఇప్పటివరకు ఒక్క సమస్యను కూడా పరిష్కరించకపోవడం దారుణమని విమర్శించారు. మారుపేర్ల సమస్య, సొంత ఇల్లు పథకం, మెడికల్ బోర్డు, వాస్తవ లాభాల్లో 35 శాతం వాటా, ఇన్కమ్ టాక్స్ పెర్క్స్, ట్రాన్స్ఫర్ పాలసీ, ఈపీ ఆపరేటర్ల ప్రమోషన్లు, డిస్మిస్ కార్మికుల పునరావకాశం, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, ఓవర్మన్ ప్రమోషన్ పాలసీ, క్లరికల్ ఖాళీల భర్తీ, ఎన్-1 ప్లే డే తొలగింపు వంటి అంశాల్లో యాజమాన్యం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాలను ముదురుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూపాక రామచందర్, ఎం.ఆర్.సి.రెడ్డి, బండారి క్రాంతి కిరణ్, డిటి రావు, మల్లేష్, రంజిత్, గంధం శీను, ఎన్.రమేష్, శ్రీనివాస రెడ్డి, సంపత్, ఎం.సురేష్, శివ సురేందర్, పరిపూర్ణ, టీ.ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
### చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య




చేవెళ్ల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ): లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య అన్నారు. శనివారం చేవెళ్ల కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ కుమార్ తో కలిసి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ... లోక్ అదాలత్ లో భాగంగా మొత్తం 1014 కేసులు పరిష్కరించి రూ.24 లక్షల 18 వేల 300 రూపాయలు జరిమాన వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్జీదారులు, కక్షిదారులు ఇరువురు కలిసి రాజీకి వచ్చే కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించ బడుతుందన్నారు. లోక్ ఆదాలత్ తో పరిష్కరించిన కేసులను తిరిగి పై కోర్టుకు అప్పీలు చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విశ్రాంత న్యామూర్తి సాంబశివరావు, కోర్టు అధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం



- అవకాశమున్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్
- జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం బ్యూరో):** రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూలమొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి ఉన్నత విద్యాసంస్థల నిరసన



**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఈ నెల 15 నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉన్నత విద్యాసంస్థలు నిరసన తెలుపనున్నాయి. డిగ్రీ, పిజి, ఫార్మసి, బి.ఈడి, యం.బి.ఎ., యం.సి.ఎ., ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జిల్లా ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంభశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబుర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబం, దించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరీ విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకొనివెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు మధ్యహ్నం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంభేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ధర్నాచౌక్ నందు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. కృష్ణ, విజయ కాలేజి ఉషాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్, మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ, డిగ్రీ కళాశాలల భాద్యులు ప్రభాకర్ రెడ్డి, ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



**చింతకాని, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతిగృహం నాగులవంచలో తల్లిదండ్రుల సమావేశం, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు .వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని మీ పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పడాలని, పిల్లలకు స్లిప్పర్లు, షూస్ ,నోట్ బుక్స్, దుస్తులు, బ్లాకెట్స్, కార్పెట్స్ అందించినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం విజయం సాధించినట్లు ఆయన తల్లిదండ్రులకు వివరించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుమాధవ్ హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారని ఆయన వివరించారు. మంచి అలవాట్లు ,వ్యక్తిగత పరిశుభ్రత ,పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ ,బి సుజాత ,విద్యార్థుల తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది వెంకటేశ్వర్లు, మహేందర్, కార్తీక్ ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్ సమగ్ర అభివృద్ధి కోరుతూ పాదయాత్ర




- ప్రారంభించిన కార్పొరేటర్ జ్యోతి రెడ్డి

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఖమ్మం నగరపాలక సంస్థ కైకొండాయిగూడెం, పాండురంగాపురంలలోని ఒకటి, నాలుగు డివిజన్లలో విస్తరించి ఉన్న విద్యానగర్ సమగ్ర అభివృద్ధి కోరుతూ, కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు శనివారం ఉదయం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి జాతీయ పతాకాన్ని ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి ఈ కాలనీలో నివాసం ఉంటున్నప్పటికీ కార్పొరేషన్, ప్రభుత్వం ఏ విధమైన అభివృద్ధి చర్యలు చేపట్టలేదని, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, వీధిలైట్లు అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు. రోడ్లకు నెంబర్లు కేటాయించి బోర్డులు పెట్టడం కూడా కనీసం చేయలేదని, దానితో కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వర్షాకాలంలో మురుగునీరు ఎక్కడకక్కడ నిలిచిపోయి దోమలతో రోగాలు వ్యాప్తి చెందడంతో పాటు బురద రోడ్ల వలన వాహనాల్లో వెళ్లే వారు జారి పడిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ 'సిటీజెన్ బడ్డీయాప్ లో' విద్యానగర్ పేరు చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కాలనీలో నివసిస్తున్న ప్రజల సమస్యల మీద సర్వే నిర్వహించి ఖమ్మం కార్పొరేషన్ మేయర్ కు, కమిషనర్ కు ప్రాతినిధ్యాలు చేశామన్నారు. కాలనీలో 250 ఇళ్ళు, 350 కి పైగా కుటుంబాలు, 1200 జనాభా నివసిస్తున్నప్పటికీ, ఖమ్మం, పాలేరు రెండు నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్నప్పటికీ మారుమూల గ్రామాల కన్నా అధ్వాన్నంగా ఉందని, తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, సమస్యల పరిష్కారానికి ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులతో పాటు ఖమ్మం, పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఉన్న ఇరువురు మంత్రులు ప్రాధాన్యతనిచ్చి కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ హాజరైన నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం తన శక్తి మేరకు ప్రయత్నం చేస్తున్నానని,రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నాని మిగిలిన సమస్యల పరిష్కారం కోసం కూడా కాలనీవాసులతో కలిసి పాటుపడతానని హామీ ఇచ్చారు. టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర రావు, రైతు సంఘం నాయకులు బత్తిన ఉపేంద్ర సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బానోత్ బాలు నాయక్, జాలాది లెనిన్, గోదా వెంకట నాగమల్లేశ్వరరావు, బండి నాగేంద్ర, వసుంధర, తూము రాంబాబు, రబ్బానీ,జగదీష్, వెంకటేశ్వరరెడ్డి, రేగులగడ్డ రామరావు, బసవ నాగేశ్వర రావు, పద్మ, పద్మారాణి, శ్రీనివాస్, మస్తాన్ బి, శంకర్రావు, కృష్ణ, మహేష్, నారాయణరావు, ఉద్దండు షరీఫ్, సోమయాచారి, రమేష్, రాములు, డాక్టర్ వెంకటేశ్వర్లు, అపర్ణ, సరిత, రవికిరణ్, వసంత లక్ష్మి పాల్గొన్నారు.

# చిర్రావూరి జీవితం ఆదర్శనీయం



- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రావూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రావూరి లక్ష్మినర్సయ్య వర్ధంతి సందర్భంగా రైల్వే స్టేషన్ వద్దనున్న ఆయన స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాన నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చిర్రావూరి లక్ష్మినర్సయ్య పాత్ర మరువలేనిదన్నారు. ధనిక కుటుంబంలో పుట్టి బడుగు, బలహీన వర్గాల కోసం చివరి శ్వాస వరకు జీవించిన మహనీయుడు చిర్రవూరి లక్ష్మినర్సయ్య అని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఉరి తీసిన సమయంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే జైలు కు వెళ్లి శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. జైల్ లో వుండి ఆనాడు ఖమ్మం టౌన్ లోని వార్డు మెంబర్ గా నామినేషన్ వేసి ఘన విజయం సాధించిన చరిత్ర ఆయనకు మాత్రమే దక్కిందని కొనియాడారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ ఛైర్మన్ గా 35 సంవత్సరాలు సుదీర్ఘంగా నీతి, నిజాయితీ గా ప్రజా పరిపాలన అందించారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శిగా పార్టీని అభివృద్ధి పరచడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమన్నారు. నగరంలో మాలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి టౌన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ప్రజా పరిపాలన చేశారని తెలిపారు. ముందుచూపు తో ఆనాడే ఖమ్మంలో రహదారులు, డ్రైనేజీ లు, వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పించారని తెలిపారు. ఆయన చేసిన అభివృద్ధి నేటికీ ఖమ్మం నగరంలో కనపడుతుందని తెలిపారు. 40 సంవత్సరాలు ముందే తాగు నీరు కోసం దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్ ఆయన హయాంలో నిర్మాణం చేశారని నేటికీ దాని ద్వారానే ప్రజలకు తాగు నీరు అందుతుందని తెలిపారు. రాబోయే కాలంలో చిర్రావూరి లక్ష్మినర్సయ్య ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనువాసురావు, మాదినేని రమేష్, జబ్బార్, దొంగల తిరుపతిరావు, నవీన్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, ఖయ్యాం, నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి గడ్డుకాలం

- ఈ ఏడాది ఎన్ కౌంటర్లలో ఆరుగురు సిసి సభ్యులు మృతి



**చర్ల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** మావోయిస్టు పార్టీ చరిత్రలో మునుపెన్నడూ లేని గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక పాత్ర వహించేది కేంద్ర కమిటి. పార్టీ ఆవిర్భావ సమయంలో 42 మందితో కేంద్ర కమిటీ ఏర్పడింది. వామపక్ష పార్టీలలో కేంద్ర కమిటీ తీసుకున్న నిర్ణయమే ఫైనల్. ఒకసారి కమిటిలో నిర్ణయం జరిగితే దానిని అమలు చేసి తీరురారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి బలహీన పడుతోంది. క్రమంగా కేంద్ర కమిటీ సభ్యుల సంఖ్య తగ్గిపోతోంది. వరుస ఎన్ కౌంటర్లు, లొంగుబాట్లు, అనారోగ్య సమస్యలతో పలువుకు నాయకులు మృతి చెందటం వంటి కారణాలతో ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుల సంఖ్య భారీ స్థాయిలో తగ్గిపోయింది. రెండు దశాబ్దాల క్రితం 42 మంది ఉన్న కేంద్ర కమిటీ ప్రస్తుతం 12 మందికే పరిమితమయింది. ఈ నెల 27వ తేదీ నుండి పార్టీ 21 వ వార్షికోత్సవాలను సిద్ధమవుతున్న మావోయిస్టులకు ఈ ఏడాది కలసి రాలేదనే చెప్పాలి. 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో ముందుకు వెలుతున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా భద్రతా బలగాలు మావోయిస్టు పార్టీపై తీవ్ర నిర్బంధం అమలు చేస్తోంది. వేలాది మంది బలగాలను దండకారణ్యంలో మోహరించి విస్తృతంగా గాలింపు చేపడుతున్నాయి. ముమ్మర గాలింపుతో మావోయిస్టులు కకలావికలం అవుతున్నారు. వరుస ఎన్ కౌంటర్లు, లొంగుబాట్లు, అరెస్టులతో వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు జరిగిన ఎదురుకాల్పులలో ఆరుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 20 మంది రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు మొత్తం 396 మంది మావోయిస్టులు మృతి చెందగా ఇందులో ఒక్క ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోనే 265 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఏడాది పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నంబాల కేశవరావు, కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, లక్ష్మి నర్సింహాచలం, ప్రయాగ్ మాంజీ, గాజర్ల రవి, మొడెం సుధాకర్ లు మృతి చెందారు. వీరి మృతితో భారీ షాక్ లో ఉన్న మావోయిస్టు పార్టీకి తాజాగా కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన అలియాస్ సుజాత అలియాస్ పద్మక్క 43 ఏళ్ల అజ్ఞాత జీవితాన్ని వీడి తెలంగాణ డిజిపి జితేందర్ ముందు లొంగిపోవడం భారీ ఎదురుదెబ్బగా చెప్పవచ్చు. ఇలా వివిధ కారణాలతో 42 మంది కేంద్ర కమిటీ సభ్యుల సంఖ్య 12 కు పరిమితమయింది. ఇక ప్రస్తుతానికి కేంద్ర కమిటీలో మిగిలింది ఇటీవల జాతీయ ప్రదాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తిప్పర్తి తిరుపతి అలియాస్ దేవ్ జీ, మల్లోజుల వేణుగోపాలరావు అలియాస్ సోను, కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోస, మల్లా రాజారెడ్డి అలియాస్ సంగ్రామ్, ముప్పాల్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి, పాక హనుమంతు అలియాస్ ఊకే గణేష్, కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజుదొర, పసుమూరి నరహరి అలియాస్ విశ్వనాథ్, మిరిస్ బెస్రా అలియాస్ సునీల్, సహదేవ్ అలియాస్ అనూస్, మాజీ దేవ్ అలియాస్ రాంజి, మడివి హిడ్మాలు ఉన్నారు. ప్రస్తుతం కేంద్రం, ఛత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు దండకారణ్యంలో తీవ్ర నిర్బంధం అమలు చేస్తున్న వేళ ఉన్న కొద్దిమంది ముఖ్య నాయకులు జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. గతంలో కేంద్ర కమిటీ సభ్యులకు ఒక కంపెనీ (60 మంది) కాపలాగా ఉండేది. ప్రస్తుతం నెలకొన్న నిర్బంధ పరిస్థితుల కారణంగా ఒక ప్లాటూన్ (30) మాత్రమే సెక్యూరిటీగా ఉండటంతో మావోయిస్టులు పలువురు కీలక నేతలను కోల్పోతున్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రభుత్వం విఫలం

**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన**
**పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌వి రాకేష్**




**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, వీటి నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ పేర్కొన్నారు. ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతలోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లోనూ పాఠశాలల కళాశాలలో చేరువ వరకు వెళ్లాయంటే యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున బలవుతున్నారని అర్థం చేసుకోవచ్చనన్నారు. వీటి నియంత్రణకై ప్రభుత్వాలు బాధ్యతగా పనిచేయడం లేదనేది వాస్తవమన్నారు. యువత భవిష్యత్తుని కాపాల్సిన పాలకవర్గాలు, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా బీరు బ్రాందీ వైన్ షాపులకు పర్మిషన్ ఇస్తూ వ్యాపారులకు మేలు చేసి యువతకు నష్టం చేసే ప్రకియను చేస్తున్నారని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాల నిర్మూలనకై యువత ,విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. వాటి సరఫరా చేస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించకపో వడం, నిరుద్యోగ యువతను పట్టించు కోకపోవడం దుర్మార్గమన్నారు. 40 ఏళ్ల వయసున్న యువకులు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతుంటే ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం మొద్దు నిద్ర విడటం లేదన్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలను నియంత్రించాలని, ఉద్యోగ ఉపా ధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్, సహాయ కార్యదర్శి జిక్కుల భ రత్, రాపోలు కృష్ణ ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణ్ కృష్ణనా యకులు గోడ్డేటి అశోక్ ఇస్లావత్ రమేష్ పాల్గొన్నారు.

# మల్లారం వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలి



**దమ్మపేట, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి నుండి మల్లారం రైతు వేదిక వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణని కోరుతున్నారు. కోర్టు, డబుల్ బెడ్రూం ఇళ్లు,పామాయిల్ ఫ్యాక్టరీ,ఈ మార్గంలో ఉండటంతో అక్కడ కూడా సెంట్రల్ లైటింగ్ అవసరం ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. పామాయిల్ ట్రాక్టర్లు, ఆయిల్ ట్యాంకర్లు, భారీ వాహనదారులు, మల్లారం రోడ్ నుండి తిరుగుతున్నాయి. స్థానికుల భద్రత కోసం.సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే ఆదినారాయణకు విన్నవిస్తున్నారు.

# డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** నగరంలోని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ స్వయం ప్రతిపత్తి డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి ఈ నెల 15, 16 తేదీలలో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న దోస్త్ పోర్టల్ లో వివరాలను అప్లోడ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో నేరుగా కళాశాలకు రావాలని సూచించారు. ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు కళాశాల లో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ సలీం పాషా ను సంప్రదించాలని సూచించారు.

# లింక్డ్ఇన్డ్‌పై యస్.బి.ఐ.టి.లో అవగాహనా సదస్సు

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు వ్యక్తిగత ప్రొఫైల్ ను కలిగి ఉండాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాలలో ఐలెర్న్ శిక్షణా సంస్థ వారిచే నిర్వహించిన అవగాహనా సదస్సులో సంస్థ సి.ఒ.ఒ. శ్రీరామ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి లింక్డ్ ఇన్ పోర్ట్ ఫోలియో కలిగి ఉండాలని, పొందిన శిక్షణ సర్టిఫికెట్స్, చేసిన ప్రాజెక్ట్స్, సాధించిన ఇంటర్న్‌షిప్స్ వంటి వివరాలను అంతర్జాలంలో ఉంచాలని తద్వారా ఉద్యోగ సంస్థలకు తమ వివరాలు అందుబాటులో ఉండగలవని సూచించారు. లింక్డ్ఇన్, గిట్, గిట్ హబ్ వంటి సామాజిక మాధ్యమాలు విద్యార్థులు తప్పక కలిగి ఉండాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డ్యా జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు అకౌంట్ తయారి, ఉద్యోగ, ఇంటర్న్‌షిప్ అన్వేషణలపై లింక్డ్ ఇన్ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. మొదటి సంవత్సర విద్యార్థులందరితో ప్రొఫైల్ ఖాతాలు తెరిపించి వారి వ్యక్తిగత వివరాలను ఎలా నమోదు చేయాలో ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా అందించగలిగామని తెలిపారు. ఇంటర్నెట్ ద్వారా ప్రపంచం ఓ కుగ్రామం లా మారిందని, ఎక్కడినుంచైనా ఎవరైనా సులువుగా తెలుసుకోగలమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఉద్యోగ సంస్థలు అభ్యర్థులను ఎంపికచేసే విషయంలో అంతర్జాలంలో అందుబాటులో ఉంచిన వివరాలను గమనిస్తారని కనుక విద్యార్థులు తమ సర్టిఫికెట్స్, ఇంటర్న్‌షిప్, ప్రాజెక్ట్స్ ఎప్పటికపుడు ఇంటర్నెట్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐలెర్న్ సంస్థ సి.ఒ.ఒ. శ్రీరామ్, హెచ్. ఆర్. మేనేజర్ జె. రేణురామన్, బి.డి.యమ్. యస్.కె. మన్సూర్, కళాశాల ఇన్నోవేషన్ సెల్ హెడ్ డ్యా మురళిమోహన్, కోఆర్డినేటర్ పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా
# రాజన్న ఆలయ అభివృద్ధి

- వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం
- మొదటి దశలో 111 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ పనులు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రత్యేక చొరవ తో 47.86 కోట్లతో 80 ఫీట్ల ఆలయ రోడ్డు విస్తరణ పనులు
- సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు
- 2027 నాటికి ఆలయ అన్ని దశల పనులు పూర్తి చేయడమే లక్ష్యం







**వేములవాడను టెంపుల్ సిటీగా మార్చడమే లక్ష్యం:** ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక వేములవాడ ను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నది. శృంగేరి పీఠాధిపతులు, వాస్తు పండితులు, ప్రముఖుల సలహాలు, సూచనలు మేరకు రాజన్న ఆలయాన్ని విస్తరిస్తున్నాము. భక్తులకు సులభంగా.. వేగంగా దర్శనం కల్పిస్తం..ఆలయ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు.

ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే

**వేములవాడ, సెప్టెంబర్ -13(మనం న్యూస్):** రాజన్న భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం. వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ, అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూల వాగు నుంచి ప్రధాన ఆలయం వరకు బ్రిడ్జి, రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది.

వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏకపక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం, పండితులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయ నిర్మాణ డిజైన్ల ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.

### మార్గం.. సుగమం..

వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం వరకు ఇప్పుడు ఉన్న 40 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు వి.టి.డి.ఏ. వైస్ చైర్మన్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గార్ల ప్రత్యేక చొరవ తో రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు అందజేసిన తరువాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మూల వాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. రూ. 6 కోట్ల 56 లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.

### ఆకర్షణీయంగా మహా మండపం, గోపురాలు

మొదటి దశలోనే 111 కోట్ల రూపాయల వ్యయంతో మహా మండపం, నిత్య కల్యాణ మండపం, ధర్మ గుండం పునరుద్ధరణ, కొత్త రాజ గోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం విశాల ప్రాకారాలు, ప్రత్యేక క్యూ లైన్లు కూడా సిద్ధమవుతున్నాయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, (బ్యూటిఫికేషన్), మల్టీ లెవెల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్సులు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఆలయం వద్ద రూ. 25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కానున్నది.

### ఒకేసారి వెయ్యిమంది భోజనం చేసేలా..

రూ. 35.25 కోట్లతో అన్న దానసత్ర భవనం నిర్మాణం జరుగుతోంది. ఒకే సారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయిటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం, ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.

### కొత్త నిర్మాణాలకు ..

వేములవాడలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు, నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్ట్ కింద 150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ, 3.40 కోట్లతో భూసేకరణ, కంపౌండ్ వాల్ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.

### భీమేశ్వర ఆలయంలో పనులు..

శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ. 10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ. 12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ. 3 కోట్ల 44 లక్షలతో కల్యాణ మండపం, హోమ, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి.

### రాజన్న కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు. కోడెల సంరక్షణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గోశాలలో సీ.సీ ఫ్లోరింగ్, షెడ్లు నిర్మింపజేశారు. ఇతర పారిశుద్ధ్య పనులు నిత్యం చేయిస్తున్నారు. ఇప్పటిదాకా చిన్న సన్నకారు రైతులకు మొత్తం 2 వేల కోడెలను పంపిణీ చేయించారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పశు వైద్య సిబ్బందిని నియమించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గోశాలలోని జీవాలకు పచ్చగడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చగడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించడం జరిగింది. జీవాలకు నిత్యం పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది.

### ప్రణాళిక ప్రకారం పనులు..

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వీ.టీ.డీ.ఏ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నాము. ఆలయ విస్తరణ, రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తున్న వేములవాడ ప్రజలకు ధన్యవాదాలు.

### ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ

వేములవాడ ఆలయ అభివృద్ధి పై మంతులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, వీ టీ డీ ఏ వైస్ చైర్మెన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తరచూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. రహదారులు, డ్రైనేజీ, భూసేకరణ, భద్రతా చర్యలపై ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ పట్టణం, శ్రీ రాజరాజేశ్వర ఆలయం అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా అవతరించనుంది.

---

## జిల్లా జనరల్ ఆస్పత్రిలో
# మృతశిశువు జననం

- కామారెడ్డిలో కలకలం రేపిన ఘటన
- వైద్యులతో వాగ్వాదానికి దిగిన బాధిత కుటుంబ సభ్యులు
- ఉమ్మనీరు మింగడంతోనే శిశువు మృతి చెందిందని స్పష్టం చేసిన వైద్యులు



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 13 ( మనం న్యూస్ ):** కామారెడ్డి పట్టణంలోని జిల్లా జనరల్ ఆస్పత్రిలో మృతశిశువు జన్మించడం కలకలం రేపింది. దీనికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బాధితులు ఆరోపించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడ్వాయి మండలం బ్రహ్మాజీవాడి గ్రామానికి చెందిన అఖిలకు శుక్రవారం అర్ధరాత్రి పురిటినొప్పులు ఎక్కువ కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను జిజిహెచ్ కామారెడ్డి తీసుకొచ్చారు. మొదటి కాన్పు కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది, నొప్పులు భరించలేకపోతుందని ఆపరేషన్ చేయాలని వేడుకున్నామని తెలిపారు. అయినప్పటికీ, మొదటి కాన్పు కావడంతో వైద్యులు సాధారణ ప్రసవం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. తాము ఎంత వేడుకున్నా సాధారణ ప్రసవం వైపే వైద్యులు మొగ్గుచూపి కాన్పు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్ల పుట్టడంతో మహాలక్ష్మి పుట్టిందని సంతోషించే లోపే, మృత శిశువు జన్మించిందని వైద్యులు చెప్పడంతో అర్ధరాత్రి బాధిత కుటుంబ సభ్యులు వైద్యులతో వాగ్వాదానికి దిగారు. తాము చెప్పినట్లు ఆపరేషన్ చేస్తే బిడ్డ బతికేదని, వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ కడుపులోనే మృతి చెందిందని మండిపడ్డారు.

---

# రోడ్డెక్కిన రైతులు

- యూరియా కావాలంటూ జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై బైఠాయింపు
- రాస్తా రోకోతో నిలిచిపోయిన వాహనాలు



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** యూరియా కోసం రైతన్నలు రోడ్డెక్కారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఎమ్మెల్యే రావాలి, అధికారులు రావాలి యూరియా అందజేయాలంటూ నినాదాలు చేశారు. యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలమవుతున్నదని విమర్శించారు. పోలీసులు వారిని నచ్చజెప్పి ఆందోళన విరమింప జేశారు. సంఘటనకు సంబంధించిన వివరాలు.. నాగర్ కర్నూల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం పట్టణానికి వచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర రైతులు ఉదయం నుంచి పడికాపులు కాయగా 20 మందికి మాత్రమే యూరియా ఇచ్చి యూరియా లేదని, సోమవారం మాత్రమే యూరియా బ్యాగులు ఇస్తామని చెప్పి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం మూసుకుని సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో ఆగ్రహించిన రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. దీంతో రెండువైపులా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడించి. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే ఇప్పటికైనా రైతుల గురించి పట్టించుకుని యూరియా ఇప్పించాలని కోరారు. వ్యవసాయ అధికారి రైతులు టోకెన్లు తీసుకున్న వారు మరుసటి రోజున యూరియా బ్యాగులు తీసుకోవాలని చెప్పారు. రైతులకు అందరికి వారం రోజులలోగా ఏరియా సరిపడా అందిస్తామని హామీ ఇచ్చారు. కాగా రైతులు ఈ నెల 8వ తారీఖున ఇచ్చిన టోకెన్ల ప్రకారం యూరియా బ్యాగులు ఇవ్వడంలేదని, ఏవోతో వాగ్వాదానికి దిగారు. సీఐ అశోక్ రెడ్డి, పోలీస్ సిబ్బంది అక్కడి చేరుకుని రైతులను నచ్చజెప్పి పంపించేశారు. ఆందోళనలో శ్రీపురం, నల్లవెల్లి, అవురాసిపల్లి, కుమ్మెర, ఎండబెట్ల, బొందలపల్లి గ్రామాల రైతులు ఉన్నారు.

---



## ఫోటోగ్రాఫర్ వీరేశం ను
# శాలువాతో సత్కరించిన ఎస్ఐ

**ఓదెల సెప్టెంబర్ 13,(మనం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీ రంగంలో విశేష కృషి చేస్తూ ముందుకు సాగుతున్నాడు.పొత్కపల్లి గ్రామంలో మాస్టర్ ఫోటో స్టూడియో నిర్వహిస్తూ, తన సృజనాత్మకతతో ఫోటోగ్రఫీలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాడు. తాజాగా ఆగస్టు నెలలో జరుపుకున్న వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో విజేతగా నిలిచి ఘనత సాధించాడు.ఈ విజయాన్ని పురస్కరించుకొని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ శనివారం ప్రత్యేకంగా ఫోటోగ్రాఫర్ వీరేశం ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

---




## సహాయ నిరాకరణ బాటలో
# బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ఇంటర్ మీడియట్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాల బాటలోనే తాము కూడా సహాయ నిరాకరణకు సిద్ధమవుతున్నామని బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాలు పేర్కొన్నాయి. జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం స్కూలు లో శనివారం ఉమ్మడి కరీంనగర్ మరియు వరంగల్ జిల్లాల బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాల సమావేశం నిర్వహించుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ స్కూళ్లకు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇంటర్ మీడియట్ మరియు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల వలె స్కూళ్లు కూడా సహాయ నిరాకరణ బాటలో పయనించాలని నిర్ణయించారు. సుమారు యాభై స్కూళ్ల యాజమాన్యాల పాల్గొన్న ఈ సమావేశంలో అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ...

పాఠశాలల దసరా సెలవుల తర్వాత పునః ప్రారంభం కష్టతరం అవుతుందని అన్నారు. బాస్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రులు సంబంధిన అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లి పాఠశాలలకు రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. పాఠశాలలు తిరిగి పునః ప్రారంభం చేయలేని పరిస్థితి ఉందని ఈ నెల 18 తేదీ లోపు బకాయిలు చెల్లించని పక్షంలో తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని చెప్పారు. వృత్తి విద్యా కళాశాలలు మరియు జూనియర్ డిగ్రీ కళాశాలలు వారి కార్యాచరణకు మద్దతు ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షులు కోరం సంజీవ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతి రెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు డా. పుల్లూరి సంపత్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివార్ రెడ్డి, కరీంనగర్, వరంగల్ జిల్లాల స్కూళ్ళ యాజమాన్యాలు పాల్గొన్నాయి.

---

# పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దహనం



- దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేసి బై ఎలక్షన్ కు రండి...
- బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్...

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 13(మనం న్యూస్):** పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ నేత కంచర్ల రవి గౌడ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం చేనేత చౌక్ దగ్గర ఫిరాయింపు ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరి ఇప్పుడు మేము పార్టీ మారలేమంటూ మాట్లాడటం సిగ్గుచేటని నిజంగా దమ్ము ధైర్యం ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి బై ఎలక్షన్కు రావాలని డిమాండ్ చేశారు. ధైర్యం లేకపోయే కారణంగానే రాజీనామా చేయకుండా కుర్చీలకు అతుక్కుపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన రోజే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు. ఇప్పుడు బీఆర్ఎస్ లోనే ఉన్నామనడం ప్రజలకే అవమానం. తెలంగాణ ప్రజలు మీ అందరినీ అసహ్యించుకుంటున్నారు అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పాట పాడుతూ తిరిగే మీరు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు రావడం ఎందుకు లేదని ప్రజల కష్టాలపై మాట్లాడే ధైర్యం మీకుందా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరిస్తున్నమన్నారు. ఇప్పటికైనా దమ్ము ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయండి అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కే. అఫ్రోజ్, బూత్ కురి శివరాజ్, కోడం వెంకటేశం, ముద్దం అనిల్ గౌడ్, అందే సుదర్శన్, హరీష్, శ్రీనివాసరావు జగన్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

---



## ఆర్థిక సహాయాన్ని అందజేసిన
# టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 13 ( మనం న్యూస్ ):** కామారెడ్డి పట్టణానికి చెందిన మహమ్మద్ నసీరుద్దీన్ కుటుంబం ఎదుర్కొంటున్న వైద్య సమస్యలను గమనించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శనివారం 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అబ్దుల్ కరీం తనయుడు మహమ్మద్ నసీరుద్దీన్, ఇటీవల పాల్వంచ గ్రామంలో హౌస్ ఎలక్ట్రీషన్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై చేతి వేళ్లకు తీవ్ర గాయాలు కావడంతో నెల రోజులుగా చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ ఫలితం లేకపోవడంతో అనంతరం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు. అయితే పరిస్థితిలో మార్పు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ముందడుగు వేసి సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడి బాధితునికి అవసరమైన వైద్య సేవలు సమకూరేలా చూడాలని కోరారు. కాగా.., బాధిత కుటుంబానికి అండగా నిలిచినందుకు కుటుంబ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మాజీ కౌన్సిలర్లైన చాట్ల వంశీ, పిడుగు మమత, సాయిబాబా, పంపరి లత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- మరో నిజాం లాగా కేసీఆర్ చరిత్రలో మిగిలిపోయారు
- అధికారికంగా నిర్వహించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం
- లింగంపేట మండల బీజేపీ అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్ డిమాండ్




**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 13 ( మనం న్యూస్ ):** ఈ నెల 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట మండల బీజేపీ అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన మండల బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., తెలంగాణ పేరుమీద పార్టీ పెట్టి 9ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించలేకపోయిందని విమర్శించారు. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించకుండా మరో నిజాం లాగా కేసీఆర్ చరిత్రలో మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలిచి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నా.. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేకపోయిందని, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడినటువంటి మాటలను, ఇప్పుడు మర్చిపోయారా..? ఆనాడు కేసీఆర్ను వ్యతిరేకించినటువంటి రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీఎం అయ్యుండి కూడా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారింగా ప్రకటించే చిత్తశుద్ధి లేకుండా పోయిందా..? అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసే ప్రభుత్వాలే అని, ప్రాంతీయ తత్వాన్ని మరిచి కేవలం రాజకీయ పబ్బం కోసం మాత్రమే నిజాం తత్వాన్ని బయట పెట్టకుండా, మాట్లాడకుండా ప్రభుత్వాలు ఉండడాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మీకు రాజకీయ సమాధానం చెప్పడానికి ప్రజలు తెలంగాణలో సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సని దత్తు, రాములు, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్ర చారి, బీజేవైఎం మండల అధ్యక్షులు మార్గం రజనీకాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఆంధ్యాల ఉదయ్, మండల ప్రధాన కార్యదర్శులు ఆకుల విష్ణువర్ధన్, మార్గం సుభాష్, లింగంపేట పట్టణ అధ్యక్షులు తిరుమల నరేష్, మండల సీనియర్ నాయకులు చేపూరి పోశెట్టి, బీజేపీ మాజీ అధ్యక్షులు వడ్ల ఎల్లేశం, మోతే మల్లయ్య, బూత్ అధ్యక్షులు సంతోష్, బొల్లు గణేష్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎల్లారెడ్డిలో మెగా రక్తదాన శిబిరం



- రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపు.
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ )** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ కామారెడ్డి జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నేడు మెగా రక్తదాన శిబిరాన్ని ఎల్లారెడ్డి మైనారిటీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి గయాజీద్దిన్ మరియు సభ్యుల సహకారంతో స్థానిక మైనారిటీ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్ లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం చేసే వారికి గుండె జబ్బు, క్యాన్సర్, కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని సర్వేల్లో వెల్లడి కావడం జరిగిందని పేర్కొన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని, యువత రక్తదానానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## మనం కథనానికి స్పందన
# చెత్తను తొలగించిన అధికారులు




చెత్త ఎత్తరు... అధికారులు పట్టించుకోరు!


**బోధన్, సెప్టెంబర్ 13 ( మనం న్యూస్ ):** చెత్త ఎత్తరు అధికారులు పట్టించుకోరు అనే శీర్షికతో మనం పత్రికలో శనివారం ప్రచురితమైన వార్తకు పంచాయతీ అధికారులు వెంటనే స్పందించారు. స్థానిక ప్రజల ఆందోళనను గమనించిన అధికారులు శనివారం ఉదయం పంచాయతీ కార్మికుల ద్వారా చెత్త తొలగింపు పనులు చేపట్టారు. ట్రాక్టర్ల సాయంతో చెత్తను ఎత్తివేసి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ చర్యతో గ్రామ ప్రజలు ఉపశమనం పొందారు. సమస్యను సత్వరమే పరిష్కరించడంపై ప్రజలు 'మనం దినపత్రిక' కు, అధికారులను అభినందించారు. గ్రామ పరిసరాల్లో ఎక్కడైనా ఇలాంటి సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారులు తెలియ చేశారు.

## జాతీయం- అంతర్జాతీయం

# నేపాల్ క్యాబినెట్ కూర్పుపై కార్కీ కసరత్తు.. పార్లమెంటు ఎన్నికలపై క్లారిటీ



**కాఠ్మాండూ, సెప్టెంబర్ 13 :** సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో అట్టుడికిన నేపాల్లో పరిస్థితులు కుదుటపడుతున్నాయి. విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలోనే పార్లమెంటు ఎన్నికలపై అధ్యక్ష కార్యాలయం కీలక ప్రకటన చేసింది. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. నూతన ప్రధాని కార్కీ సిఫార్సు మేరకు దేశాధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ఇప్పటికే పార్లమెంటును రద్దు చేశారు. నూతన ప్రధాని సుశీలా కార్కీ ఆదివారం కొద్దిమంది మంత్రులతో క్యాబినెట్ను ఏర్పాటు చేయనున్నారు. మంత్రివర్గం కూర్పు విషయమై ఆమె జెన్-జడ్ ప్రతినిధులతో చర్చల్లో నిమగ్నమయ్యారు. హోం, విదేశాంగ, రక్షణ తదితర శాఖలు ఆమె చేతిలోనే ఉండనున్నట్లు సమాచారం. ఇటీవలి ఆందోళనల్లో ప్రధాని కార్యాలయం దగ్ధమైన నేపథ్యంలో.. సింగ్దర్బార్ కాంప్లెక్స్లో హోంశాఖ కోసం కొత్తగా నిర్మించిన భవనం నుంచి పాలన కొనసాగించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు.. హింసాత్మక ఘటనల్లో గాయపడి, కాఠ్మాండూలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆమె పరామర్శించారు.

# డిజిటల్ అరెస్ట్.. వృద్ధుడి నుంచి రూ.3.72 కోట్ల దోపిడీ



**తిరువనంతపురం, సెప్టెంబర్ 13 :** డిజిటల్ అరెస్ట్ ... ఈ మధ్య సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న కొత్త పంథా. కేసుల్లో ఇరుక్కున్నారంటూ నమ్మించి వారిని భయపెట్టి, ఒత్తిడికి గురిచేస్తారు. దాన్ని ఆసరాగా తీసుకొని ఆ తర్వాత డబ్బులు దండుకుంటారు. ఇలాంటి వాటిపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నా.. ఇంకా పలువురు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని మోసపోతున్నారు. తాజాగా కేరళ లోని కొల్లాంలో 79 ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు మోసగించారు. కొల్లం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దక్షిణ కేరళ జిల్లాలోని ఓ వృద్ధుడికి జులై 7న వాట్సాప్లో వీడియో కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి తనను తాను బీఎస్ఎన్ఎల్ అధికారిగా పరిచయం చేసుకున్నాడు. అక్రమ కార్యకలాపాలకు మొబైల్ నంబరు వినియోగించినందుకు ముంబయి సైబర్ పోలీసులు ఈ నంబర్ను ట్రాక్ చేస్తున్నట్లు తెలిపాడు. కొద్దిసేపటికి దుండగులు పోలీసు దుస్తుల్లో వాట్సాప్ వీడియో కాల్ చేసి తాము ముంబయి సైబర్ పోలీసులమని పేర్కొంటూ.. నకిలీ అరెస్టు వారెంట్ జారీ చేశారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడినందుకు డిజిటల్ అరెస్టు చేశామని వృద్ధుడిని బెదిరించారు. ఇందుకుగాను వీడియో కాల్ ద్వారా వర్చువల్ కోర్టు ముందు హాజరుకావాలని ఆదేశించారు. బాధితుడు వారు చెప్పినట్లు చేయగా.. వాట్సాప్ కాల్ను కట్ చేయకుండా దర్యాప్తు అధికారి నిఘాలో ఉండాలనే షరతుతో వర్చువల్ కోర్టు అతడికి బెయిల్ మంజూరుచేసింది. ఎక్కడికీ వెళ్లొద్దని చెప్పి.. పరిశీలన కోసం ఖాతాల్లో ఉన్న డబ్బును వేర్వేరు ఖాతాల్లోకి బదిలీ చేయాలని బెదిరించారు. లేదంటే ఈ కేసులో శిక్ష పడుతుందని బెదిరించడంతో ఆందోళన చెందిన వృద్ధుడు.. వారు చెప్పినట్లుగా వివిధ ఖాతాలకు జులై 23 నుంచి ఆగస్టు 29 మధ్య 17 లావాదేవీలలో రూ.3.72 కోట్లను బదిలీ చేశాడు.

# కెనడా కార్మిక విధానంలో మార్పులు
## విదేశీ వృత్తి నిపుణులపై కత్తి!



**ఒట్టావా, సెప్టెంబర్ 13 :** తాత్కాలిక విదేశీ కార్మికుల విధానంలో మార్పులపై కెనడా సంకేతాలిచ్చింది. నిర్దిష్ట రంగాలు, ప్రాంతాల్లో ఎవరు పని చేయాలనే నిబంధనల్లో సంస్కరణలు తీసుకురానుంది. ప్రధాని మార్క్ కార్నీ ప్రకటనతో సాఫ్ట్వేర్, వైద్యరంగానికి చెందిన విదేశీ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. శ్రమతో కూడిన పనులు చేసేవారికి మాత్రమే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తే తమ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని భయపడుతున్నారు. తాత్కాలిక విదేశీ వర్కర్ల కార్యక్రమం ఒక 'కేంద్రీకృత విధానం'గా ఉండాలని పార్టీ కార్నీ వ్యాఖ్యానించారు. అది కార్మిక అవసరాలను లక్ష్యంగా చేసుకొనేలా ఉండాలన్నారు. గృహనిర్మాణం, మౌలిక సదుపాయాలు, సామాజిక సేవారంగాలపై ఒత్తిడిని తగ్గించేలా మార్పులు అవసరమని పేర్కొన్నారు. శాశ్వత నివాసులు కాని వారి వాటాను తగ్గించాలని కార్నీ భావిస్తున్నారు. 2027 చివరికి జనాభాలో వారి వాటాను 7 నుంచి 5 శాతానికి తీసుకురావాలని ప్రణాళిక రచిస్తున్నారు. ఇది కార్యరూపం దాలిస్తే తాత్కాలిక కార్మికుల సంఖ్య భారీగా తగ్గనుంది. ఏ మార్పులు తీసుకొస్తామనే విషయంపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించలేదు. కానీ, లేబర్ మార్కెట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ నిబంధనలు కఠినతరం కావొచ్చని విశ్లేషకులు చెబుతున్నమాట. డాక్యుమెంటేషన్ ప్రమాణాలు పెంచడం, విదేశీ కార్మికులు త్వరగా ఉపాధి పొందే రంగాలు, ప్రాంతాలను పరిమితం చేయడం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే తమకు అడ్డంకులు తప్పవని అంతర్జాతీయ ప్రతిభావంతులపై ఆధారపడే టెక్, ఆరోగ్య సేవాసంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం ఇలా ఆంక్షలు పెడితే ప్రాజెక్టులు ఆలస్యమవుతాయని, వృద్ధిరేటు మందగిస్తుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. కెనడాకు ఇంకా నైపుణ్యం కలిగిన వలసదారుల అవసరం ఉందని కొందరు వ్యాపారవేత్తలు అభిప్రాయ పడుతున్నారు. అయితే, ప్రస్తుత వ్యవస్థ వేతనాలను తగ్గిస్తోందని, స్థానిక సేవలను ఒత్తిడికి గురిచేస్తోందనేది విమర్శకుల వాదన. ఈ రెండు వర్గాల మధ్య సమతుల్యం తీసుకురావడానికి ప్రభుత్వం ప్రస్తుతం కసరత్తు చేస్తోంది.

బాధ్యతాయుతమైన వలసల నిర్వహణ నిమిత్తం మార్క్ కార్నీ ప్రభుత్వం కొంతకాలంగా సంస్కరణలు చేపడుతోంది. వ్యూహాత్మక రంగాలు, ప్రాంతాలను కుదిస్తూ ముందుకెళ్తోంది. తాత్కాలిక నియామకాలపై అతిగా ఆధారపడటాన్ని తగ్గిస్తోంది. నూతన విధానంపై త్వరలో ప్రావిన్సు, కంపెనీ ప్రతినిధులు, సెటిల్మెంట్ ఏజెన్సీలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే మార్పులు తీసుకొస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే, అత్యధిక డిమాండ్ ఉన్న రంగాల్లో పనిచేస్తున్న వృత్తి నిపుణులపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని పలువురు ఒట్టావాను కోరుతున్నారు.




# ఓటరు సర్వేపై ఆదేశాలు.. మా పరిధిని అతిక్రమించడమే: ఈసీ

**ఢిల్లీ, సెప్టెంబర్ 13:** బీహార్లో ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ను నిర్వహించాలని సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. రాజ్యాంగానికి అనుగుణంగా ఎన్నికల జాబితా సవరణ, ఎన్నికల ప్రక్రియను చేపట్టే ప్రత్యేక అధికారం తమకు ఉందని ఈసీ పేర్కొంది. అలాంటప్పుడు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్యానించింది. ప్రతి సాధారణ, శాసనసభ ఎన్నికలకు ముందు అక్కడ ఉన్న ఓటర్ల జాబితాలలోని ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత తమకు ఉంటుందని.. అందువల్లే బిహార్ ఎన్నికలకు ముందు ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించామని సుప్రీంకు తెలిపింది. ఓటర్ల జాబితా స్వచ్ఛత, సమగ్రతను కాపాడుకోవడం తన చట్టబద్ధమైన బాధ్యత అని.. ప్రస్తుతం తాము అదే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసింది. బీహార్లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ దాఖలైన 10కి పైగా పిటిషన్లను ఈనెల 10న సుప్రీంకోర్టు విచారించింది. ఈ ప్రక్రియను చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఈసీకి ఉందని స్పష్టంచేసింది. అయితే, ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న తరుణంలో దీన్ని చేపట్టడం సమర్థనీయం కాదని అభిప్రాయపడింది. అదే సమయంలో దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ ప్రక్రియను కొనసాగించవచ్చని చెబుతూనే.. ఓటర్ల గుర్తింపునకు పరిశీలించే పత్రాల జాబితాలో ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డునూ చేర్చాలని ఈసీకి సూచించింది.



# నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీలా కార్కీకి మోడీ అభినందనలు

**ఢిల్లీ, సెప్టెంబర్ 13 :** హింసాత్మక అల్లర్ల అనంతరం నేపాల్లో తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధానిగా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా భారత ప్రధాని మోడీ ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్లో పోస్టు పెట్టారు. 'నేపాల్ తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సుశీలా కార్కీకి నా శుభాకాంక్షలు. పొరుగుదేశంలోని ప్రజల శాంతి, పురోగతికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది' అని ఆయన రాసుకొచ్చారు. ఉత్తరప్రదేశ్లోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న కార్కీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో భారత్తో తనకున్న సంబంధాల గురించి మాట్లాడారు. మోడీ గురించి మాట్లాడుతూ.. 'ఆయనకు ముందుగా నమస్కారం అని చెబుతాను. ఆయనపై నాకు చాలా మంచి అభిప్రాయం ఉంది. ఇరువురి మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి' అని కార్కీ పేర్కొన్నారు. భారత్- నేపాల్ మధ్య సంబంధాలకు ఒక చరిత్ర ఉందని ఆమె తెలిపారు. ప్రభుత్వాల మధ్య భిన్నాభిప్రాయాలు సహజమేనన్న ఆమె.. ఇరుదేశాల ప్రజల మధ్య ప్రేమపూర్వక సంబంధాలు ఉన్నాయన్నారు. తమ బంధువులు, పరిచయస్థులు ఎంతోమంది ఆ దేశంలో ఉన్నారని కార్కీ వెల్లడించారు. ఈసందర్భంగా బెనారస్ యూనివర్సిటీలో చదువుకున్న రోజులను ఆమె గుర్తుచేసుకున్నారు.

# కాంగోలో పడవ ప్రమాదాలు.. 193 మంది మృతి!



**కాంగో, సెప్టెంబర్ 13 :** డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో జరిగిన రెండు వేర్వేరు పడవ ప్రమాదాలు 193 మందిని బలి తీసుకున్నాయి. మరికొందరు గల్లంతయ్యారని ఆ దేశ మీడియా సహా అధికారులు పేర్కొన్నారు. ఈక్వెటార్ ప్రావిన్స్కు 150 కిలోమీటర్ల దూరంలో బుధ, గురువారాల్లో ఈ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం లుకోలెలా భూభాగం నుంచి దాదాపు 500 మందితో ఓ పడవ బయలుదేరింది. మార్గ మధ్యలో ఉండగా అందులో మంటలు చెలరేగాయి. దీంతో ఆ పడవ బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 107 మంది చనిపోయినట్లు కాంగో ప్రభుత్వం ప్రకటించింది. 209 మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు. మలాంగే గ్రామానికి చెందిన పడవ సాయంతో ప్రయాణికులను ఒడ్డుకు చేర్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నివేదిక ప్రకారం 146 మంది గల్లంతయ్యారని ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ పేర్కొంది.

అంతకుముందు రోజు బసాన్కుసు ప్రాంతంలో ఓ పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 86 మంది మృతి చెందారు. అందులో ఎక్కువమంది విద్యార్థులేనని తెలిసింది. మరికొందరు గల్లంతు కాగా.. కచ్చితమైన సంఖ్య వెల్లడి కాలేదు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. లోడింగ్, నావిగేషన్ వ్యవస్థలో లోపం కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉంటుందని అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని పౌర సంఘాలు ఆరోపించాయి. విస్తారమైన వర్షారణ్య ప్రాంతాలతో కూడిన కాంగోలో నదీ రవాణా ఒక జీవనాడి. ఇక్కడి గ్రామాల మధ్య పాత చెక్క పడవల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు రవాణా కంటే జలరవాణా చౌక కావడంతో పడవలు కొన్నిసార్లు కిక్కిరిసిపోతుంటాయి.

# రష్యాలో భారీ భూకంపం



**మాస్కో, సెప్టెంబర్ 13 :** రష్యాలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. కామ్చాట్కా తీరంలో రిక్టర్ స్కేలు 7.4గా తీవ్రత నమోదైంది. ఈవిషయాన్ని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. 39.5 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ మాత్రం 7.1 తీవ్రత ఉన్నట్లు పేర్కొంది. భూకంపం కారణంగా సునామీ వచ్చే అవకాశం లేదని పసిఫిక్ సునామీ హెచ్చరిక వ్యవస్థ ప్రకటన విడుదల చేసింది. జపాన్లో కూడా ఎలాంటి సునామీ హెచ్చరిక జారీ కాలేదు. ఇటీవలే కామ్చాట్కా తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం సంభవించింది.

# నా టైం వేస్ట్ చేస్తున్నట్లే!.. నాటోపై ట్రంప్ వ్యాఖ్యలు



**వాషింగ్టన్, సెప్టెంబర్ 13 :** రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీ సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా నాటోను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. నాటోదేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయడం తోపాటు, చైనాపై సుంకాలు విధించినప్పుడే ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగుస్తుందన్నారు. లేదంటే తన సమయంతోపాటు అమెరికా డబ్బునూ వృథా చేస్తున్నట్లేనని అన్నారు. మరోవైపు మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు చైనాపై 50 నుంచి 100శాతం సుంకాలు విధించాలన్నారు. నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం షాక్కు గురిచేస్తోందని సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్లో ట్రంప్ పేర్కొన్నారు. ఈ చర్యలే రష్యాతో చర్చలు, బేరసారాల శక్తిని చాలా బలహీన పరుస్తున్నాయని చెప్పారు. ఇందుకు నాటో దేశాలపై విమర్శలు చేసిన ట్రంప్.. యుద్ధంలో విజయం సాధించాలనే పూర్తి నిబద్ధత వారిలో కనిపించడం లేదన్నారు. చమురుపై నాటో నిషేధంతోపాటు చైనాపై 50 నుంచి 100శాతం సుంకాలు విధించడం వంటి చర్యలు ఈ యుద్ధం ముగింపునకు దోహదపడతాయన్నారు. రష్యాపై బీజింగ్ పట్టు సాధించిందని.. సంకాలు విధించ డం ద్వారా దీన్ని బలహీనపర చవచ్చని అన్నారు. ఈ యుద్ధానికి మునుపటి అధ్యక్షుడు బైడెన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీలే కారణమని మరోసారి ఆరోపించారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాలపై టారిఫ్లు విధించాలని ఈయూ, జీ7 దేశాలకు విజ్ఞప్తి చేసిన మరుసటి రోజే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి అత్యధిక స్థాయిలో చమురు కొనుగోలు చేస్తున్న దేశం చైనా. ఆ తర్వాతి స్థానంలో భారత్ ఉంది. మూడో స్థానంలో తుర్కియే ఉండగా.. అది నాటో కూటమిలో భాగం. ఇందులో సభ్యదేశాలుగా ఉన్న హంగేరి, స్లొవాకియా కూడా మాస్కో నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నాయి.

# మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు
## మోడీ మణిపూర్ పర్యటనపై ప్రియాంక



**వయనాడ్, సెప్టెంబర్ 13 :** జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోడీ మణిపూర్లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపూర్లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోడీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు.

# రాజీ మార్గమే రాజమార్గం



**కోదాడ, సెప్టెంబర్ 13 ( మనం న్యూస్):** రాజీమార్గమే రాజా మార్గమని లోక్ అదాలత్ ల ద్వారా కేసులు రాజీ పడి ఇరుపక్షాలు తమ సమయం,డబ్బు ఆదా చేసుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇరుపక్షాలు లోక్ అదాలత్ లో తమ కేసులు రాజీ పడడం ద్వారా సమన్యాయం జరుగుతుందని,కోర్టుల చుట్టూ తిరిగి తమ అమూల్యమైన సమయం,డబ్బు వృధా చేసుకోవద్దని,క్షణికావేశంలో జరిగే తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీ మార్గం మంచిదన్నారు.అన్నివర్గాల ప్రజలు చట్టప్రకారం తమ జీవన విధానాన్ని కొనసాగిస్తూ,నేరాలకు దూరంగా సక్రమమైన మార్గంలో వెళ్లాలని కోరారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె భవ్య గారు,1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్డి జాకీయా సుల్తానా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ,లోక్ అదాలత్ సభ్యులు తమ్మినేని హనుమంతరావు,కోడూరు వెంకటేశ్వరరావు,టి.సీతారామరాజు,జె.శివకృష్ణ ,సీనియర్ న్యాయవాదులు ఎస్.రాధాకృష్ణ మూర్తి,సిలివేరు వెంకటేశ్వర్లు,గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య,నాగుబండి కృష్ణమూర్తి, నవీన్,చలం,కె.మురళి,గోవర్ధన్,హేమలత,ఏ పి.పి.గౌస్ పాషా,కోర్టు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. శనివారం జరిగిన లోక్ అదాలత్ లో పరిష్కారం అయిన కేసుల వివరాలు చెక్ కేసులు 11, డివిసి కేసులు 5, బ్యాంక్ కేసులు 19 ద్వారా 1,51,558/-రూ. లు, బిఎస్ఎన్ఎల్ కేసులు 5,సివిల్ కేసులు13, క్రిమినల్ కేసులు రాజీపడినవి 51, నేరం ఒప్పుకున్నవి 41 కేసుల ద్వారా ఫైన్ రూ.1,11,050/-రూ.లు, ఈ పెట్టీ కేసుల ద్వారా ఫైన్ రూ.5,93,280/-రూ.లు వసూలు జరిగి కేసులు పరిష్కరించబడినాయని మండల లీగల్ సర్వీస్ కమిటీ తెలిపింది.

# యూరియా కోసం క్యూలైన్‌లో మహిళలు

**తుంగతుర్తి సహకార సంఘం ముందు కిలోమీటర్ మేర అన్నదాతల క్యూ లైన్**

**రెండు రోజులుగా క్యూ లైన్‌లో పెట్టిన రెండు జతల చెప్పులు పోయాయింటున్న రైతులు**




**తుంగతుర్తి, సెప్టెంబర్ 13,( మనం న్యూస్ ):** ప్రభుత్వం రైతులకు యూరియా అందించలేక రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని శుక్రవారం అర్ధరాత్రి నుంచి క్యూ లైన్ లో నిలబడిన ఫలితం మాత్రం దక్కడం లేదని యూరియా అందరి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు యూరియా కోసం టోకెన్లను అందించడంతో యూరియా కోసం కిలోమీటర్ మేర భారీ క్యూ లైన్ లో రైతులు మహిళలు నిలబడ్డారు. కేవలం ఒక రైతుకు రెండు బస్తాల యూరియా మాత్రమే అందిస్తున్నారని సమృద్ధిగా వర్షాలు కురుస్తున్న ప్రభుత్వం సకాలంలో యూరియా అందించలేకపోతుందని రైతులు తెలిపారు. గత రెండు రోజులుగా క్యూ లైన్ లో పెట్టిన రెండు జతలు చెప్పులు పోయాయింటున్న రైతులు. ఇంట్లో పనులు ,వ్యవసాయ పనులు, వదులుకొని ప్రతిరోజు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని రైతులు తెలిపారు. అర్ధరాత్రి నుంచి క్యూ లైన్ లో నిలబడిన యూరియా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.

# దొండపాడు వ్యక్తికి అరుదైన అవకాశం



**చింతలపాలెం ఆగస్టు 13(మనం న్యూస్):** మండల పరిధిలోని దొండపాడు గ్రామనికి చెందిన చింత్రియాల రవీంద్ర ను సూర్యాపేట జిల్లా సమాచార హక్కు చట్టం ప్రచార సమితి జిల్లా సెక్రటరీగా నియమించడం జరిగింది శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దొండపాడు లోని ఖి.ఇ.వర్గానికిచెందిన రవీంద్ర డిగ్రీ పూర్తి చేసి నిరుద్యోగి గా ఉన్న టధి విద్యార్థులను చదువుకోమని ప్రోత్సహిస్తూ సమాజానికి సేవ చేస్తూ ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారు ఈ రోజు జిల్లాసమాచార హక్కు చట్టం ప్రచార సమితి సెక్రటరీ గా నియమితులైనందుకు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# సొసైటీ చెరువులలో అక్రమంగా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకోవాలి



**నేరేడుచర్ల సెప్టెంబర్ 13 మనం న్యూస్:** సొసైటీ చెరువులలో అక్రమంగా చేపలు పట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నేరేడుచర్ల మత్స్య సహకార సంఘం చైర్మన్ పేర బోయిన వీరయ్య అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నరసయ్యగూడెం పరిధిలో గల సొసైటీ చెరువులో అక్రమంగా చేపల వేట లో శుక్రవారం నాడు ఐదుగురిని, శనివారం నాడు ముగ్గురిని పట్టుబడి చేసి పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేశామని, సొసైటీ ఆ దినంలో ఉన్న చెరువుల్లో అనుమతి లేకుండా చేపల వేట చేసిన ఎవరైనా శిక్ష తప్పదని తెలిపారు. లక్షల రూపాయలు వెచ్చించి చెరువులను కాపాడుకుంటుంటే, ఇప్పటికే వరదలు వచ్చి మచ్చ సంతల పోతుంటే చేపల దొంగలతో మరింత నష్టం జరిగే అవకాశం ఏర్పడిందని. అధికారులు వీధిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆత్మహత్యలకు ప్రభుత్వానిదే బాధ్యత



**సూర్యాపేట, సెప్టెంబర్ 13 (మనం ప్రతినిధి):** జిల్లాలో 16ప్రభుత్వ శాఖల్లో దీర్ఘ కాలికంగా పని చేస్తున్న 1404 మంది ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వక పోవడం తో ఎవ్వరికీ చెప్పిన లాభం లేక ఆత్మ హత్యలకు పాల్పడే పరిస్థితి దాపురించిందని సి ఐ టి యు.జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు ... ఈ సందర్భంగా చిరు ఉద్యోగం, చాలి చాలని వేతనాలు, నెలల తరబడి బకాయి వేతనాలు, అద్దెలు చెల్లించ లేక, పిల్లల ఫీజులు కట్టలేక, ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యం అందించే పరిస్థితి లేక మానసికంగా కుంగిపోయే పరిస్థితులు ఏర్పడి ఆత్మా హత్యలు చేసుకుంటున్నారని అందులో భాగంగానే మండల పరిషత్ కార్యాలయం లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సోమిరెడ్డి రైలు కింద పడి చనిపోయినారనీ దీనిని ప్రభుత్వ మే బాధ్యత వహించాలని నెమ్మాది హెచ్చరించారు...సోమిరెడ్డి సూసైడ్ నోట్ లో రాసిన లేఖ లో నా ఆత్మ హత్యకు వేతనాలు ప్రభుత్వం ఇవ్వక పోవడం వల్ల కుటుంబ ఆర్థిక ఇబ్బందులు భరించలేక, మానిషికంగా కుంగి పోయి తప్పని పరిస్థితుల్లో మరణిస్తున్నారని చెప్పడం చూస్తే ఇంతకన్నా దౌర్భాగ్య పరిస్థితి ఏమి ఉందని నెమ్మాది అన్నారు...సూర్యాపేట జిల్లాలో ఆరోగ్య మిత్రలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి శ్రీరంగం రమేష్ సవంత్సరా నుండి వేతనాలు రాక పోతే ఎలా బ్రతకాలో చెప్పాలని కలెక్టర్ ను అడిగితే సమాధానం చెప్పలేని పరిస్థితి జిల్లాలో ఉందని, జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పక పోతే ఎవ్వరికీ చెప్పాలని నెమ్మాది ప్రశ్నించారు... జిల్లాలో ఉన్న మెడికల్ అండ్ హెల్త్ ఎమర్జెన్సీ సర్వీసులో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సీఐటీయూ జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం 8వ తేదీ నాడు గ్రీవెన్స్ డే లో వినతి పత్రం ఇచ్చినప్పుడు రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నేటికి సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల 16 విభాగాలలో పని చేస్తున్న 1424 మంది ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల పి ఫ్, ఈ ఎస్ ఐ కట్టలేక జీవితాలు బజారు పాలు ప్రభుత్వమే చేస్తుందన్నారు.. ఇప్పటికైనా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలని నెమ్మాది కోరారు లేకుంటే కలెక్టరేట్ వద్ద నిరవధిక దీక్షలు చేస్తామని నెమ్మాది హెచ్చరించారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్నినిర్మిద్దాం




- **మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన**
- **సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్**

**గరిడేపల్లి,సెప్టెంబర్ 13,(మనం న్యూస్):** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఎస్సీ బాలుర హాస్టల్లో విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ పొగాకు మత్తు పదార్థాలపై విచిత్ర వేషధారణలో ప్రచారం నిర్వహించారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడకూడదన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.నో డ్రగ్స్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వరప్రసాద్, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న రియంబర్స్మెంట్‌ను వెంటనే చెల్లించాలి



**తుంగతుర్తి, సెప్టెంబర్ 13 ( మనం న్యూస్ ):** ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులు మట్టపల్లి వెంకట్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు రాకపోవడంతో పేద ,బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు కొన్ని పాఠశాలలు శిదిలావస్థకు వచ్చాయని విద్యార్థులు భయం భయంగా విద్యను అభ్యసిస్తున్నారన్నారు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలకు ప్రభుత్వం పక్క భవనాలు కట్టించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే మంత్రులు ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ 10 వేల కోట్ల రూపాయల బకాయిలు ఉందని వాటిని విడుదల చేయుటలో ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వాటి పై ఇప్పటికే ప్రభుత్వం రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు కూడా బందుకు పిలుపునిస్తున్నాయని ఇదే జరిగితే దాదాపు పది లక్షల మంది విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని కూడా నియమించకపోవడం అసమర్థ ప్రభుత్వ పరిపాలనకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. తక్షణమే విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# తుంగతుర్తి కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్

**ట్రాఫిక్ చాలాన్ల నుంచి కుటుంబ కలహాల వరకు వెంటనే పరిష్కారం**

**రాజీ మార్గమే రాజ మార్గం**

**తుంగతుర్తి కోర్టు న్యాయమూర్తి గౌస్ పాషా**



**తుంగతుర్తి: సెప్టెంబర్ 13,( మనం న్యూస్ ):** జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని తుంగతుర్తి కోర్టులో శనివారం ఘనంగా నిర్వహించారు మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ గౌస్ పాషా కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ ల ద్వారా రాజీ పడదగిన చిన్న చిన్న విభాగాలను పరిష్కరించుకోవడమే కాకుండా రాజీ మార్గమే రాజ మార్గమని క్రిమినల్ మరియు సివిల్ కేసులకు తద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు చిన్నచిన్న వివాదాలతో కేసులు పెట్టుకొని కక్షలు పెంచుకొని సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవడం వలన ప్రయోజనం ఉండదు కనుక చిన్నచిన్న వివాదాలకు చాలామంది పోలీస్ స్టేషనులు ఎక్కుతున్న సంగతి తెలిసిందే ఈ క్రమంలోనే కేసుల సంఖ్య పెరిగిపోవడంతో వారికి సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ లు తీసుకొచ్చారని దీని ద్వారా ఇరువర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చన్నారు భారత సుప్రీంకోర్టుల నుంచి తాలూకా కోర్టుల వరకు అన్ని కోర్టులలో ఒకే రోజున కేసుల పరిష్కారం కోసం లోక్ అదాలతో నిర్వహించబడతాయన్నారు .ప్రతి సంవత్సరం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహిస్తుందన్నారు. వీటి ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాజీమార్గం ఉన్న క్రిమినల్ ,కాంపౌండ్ అన్ని సివిల్ కేసులను పరిష్కారం లభిస్తుందని లోకదాలత్ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందజేస్తాయన్నారు. లోక్ అదాలత్ లలో భూతగాదాలు , బ్యాంకు రుణాలు, కుటుంబ కలహాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, విద్యుత్తు చౌర్యం, యాక్సిడెంట్ తదితర కేసుల్లో కక్షిదారుడు రాజీ పడే అవకాశం ఉంటుంది కనుక ట్రాఫిక్ విషయానికి వస్తే హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయడం, సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, అతివేగం ,రాంగ్ పార్కింగ్, చెల్లుబాటు అయ్యే కాలుష్య నియంత్రణ ప్రతి లేకపోవడం, వంటి చిన్న ట్రాఫిక్ ఉల్లంఘనలు లోక్ అదాలత్ లలో పరిష్కరించుకోవచ్చని ఈ ఉల్లంఘన సంబంధించిన పెండింగ్ చాలాన్లపై ఖర్చు తగ్గడం లేదా పూర్తిగా మినహాయింపు పొందే ప్రయోజనం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా సమయం డబ్బును ఆదా చేసుకొనేందుకు అవకాశం లభిస్తుందని డ్రంక్ అండ్ డ్రైవ్, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల మరణం సంభవించడం వంటి తీవ్రమైన కేసులు దీని ద్వారా పరిష్కారం ఉంటుందని తెలియజేశారు .ఈ రోజున కోర్టుకు హాజరైన కక్షిదారులందరికీ భోజనం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఎం రవి కుమార్, ట్రెజరర్ బి సతీష్, నాగరాజు ,చంద్రమౌళి ,శ్రీనివాస్, తుంగతుర్తి, నాగారం మద్దిరాల సిఐ మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఘనంగా వేమూరి సురేష్ జన్మదిన వేడుకలు



**చిలుకూరు, సెప్టెంబర్13(మనం న్యూస్);** చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన టిడిపి సినియర్ నాయకులు వేమూరి సురేష్ జన్మదిన వేడుకలను గ్రామానికి చెందిన యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా యువత తీసుకొచ్చిన కేక్లను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి సిపిఐ పార్టీ మాజీ జడ్పీటీసీ గన్నా చంద్రశేఖర్,మొలుగూరి నాగరాజు, మైనార్టీ నాయకులు షేక్ మీరా, అమరగాని కృష్ణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నగా వీరితో పాటు మహాకూటమి యూత్ అధ్యక్షులు తాడేపల్లి.లింగయ్య, గ్రామ యువత వేముల.పుల్లారావు, ఆలేటి చార్లెస్, కాంపాటి చంద్రశేఖర్, తెలూరి. మధు. ఆలేటి గోపి,ఆరెకంటి ప్రశాంత్, వేముల.నవీన్, కత్తి.వీరబాబు,వేముల శివ,అయిలపంగు.గోపి, వేముల కార్తీక్ పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలిగా పనిచేయడానికి మహిళల నుండి దరఖాస్తుల ఆహ్వానం



**రామగిరి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న టైలరింగ్, మగ్గంవర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, డిటిపి(కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి ఆర్జీ-3 ఏరియా జీ.ఎం.కార్యాలయం లోని పర్సనల్ విభాగం నందు 20.09.2025. సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

# రోడ్డుపై గుంతలను పూడ్చరా



- **ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారి గుంతల మయం**
- **కోర్టు ముందు ప్రధాన రహదారిపై గుంతలు మరిచిన అధికారులు**
- **బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందర్**

**తుంగతుర్తి: సెప్టెంబర్ 13,( మనం న్యూస్ ):** ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారులు గుంతల మయంగా మారాయి. తుంగతుర్తి మండల కేంద్రంలోని కోర్టు ముందు మండల కేంద్రంలోకి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అవ్వడంతో వివిధ గ్రామాలకు వెళ్లే వాహనదారులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. అకాల వర్షాలతో ఈ రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. కోర్టు ముందు సుమారు 300 మీటర్ల మేర పూర్తిగా గుంతల మయం కావడంతో పలు గ్రామాలకు వెళ్లే ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు పాదాచారులు నడవలేని పరిస్థితి ఏర్పడింది.ప్రధాన మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ కు గత నెల 25 న విన్నవించగా వెంటనే వెంటనే స్పందించిన ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రధాన రహదారికి ప్యాచ్ వర్క్ చేయాలని ఆదేశించారు. ఈ విషయమై సూర్యాపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సెప్టెంబర్ 3న బహిరంగ విచారణ చేశారు. నాలుగు రోజుల్లో పని ప్రారంభం చేస్తామని చెప్పారు. కానీ నేటి వరకు కూడా పని ప్రారంభం కాకపోవడంతో ఏ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన రేపు వస్తాం మాపోస్తామని కాలం వెళ్లబుచ్చుతున్నారే కానీ ప్యాచ్ వర్క్ ఇంతవరకు ప్రారంభం కాలేదు అందుకే ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామని వెంటనే పనులు ప్రారంభించాలని కోరుకుంటూ రోడ్లు మరియు భవనాల అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ రోడ్డు మీద నుండి ముఖ్యమంత్రి కి ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ మరియు జిల్లా కలెక్టర్ లకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ట్రయిల్ థన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు




**రాయపర్తి, సెప్టెంబర్ 13 మనం న్యూస్:** రాష్ట్రస్థాయి కంబైన్డ్ స్విoగ్ క్రీడా పోటీలకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎల్. చరణ్ (10 ) తరగతి అబ్దుల్ తహర్ (9 ) తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీడీ పుట్ట సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ట్రయిల్ థన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో అంబర్ పేటలో శుక్రవారం నిర్వహించిన కంబైన్డ్ స్విoగ్ జిల్లాస్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి సర్టిఫికెట్లను అందుకున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మి పాఠశాల చైర్మన్ మండల అధికారులు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బీబీపేటలో యూరియా రసాబాస

**రైతులను పోలీస్ స్టేషన్‌కు తరలించి యురియా టోకెన్ల పంపిణీ**

**రైతులను పోలీస్ స్టేషన్‌కు తరలించడంపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం**

**దేశానికి అన్నం పెట్టే రైతులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నేరస్తులా?**

**ముఖ్యమంత్రి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీష్ రావు ట్వీట్**





**బీబీపేట్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** రైతుల యూరియా కష్టాలు అంతా ఇంతా కాదని బీబీపేట మండల కేంద్రంలో జరిగిన సంఘటనలు ఉదాహరణగా తీసుకోవచ్చు. బీబీపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్దకు యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు ఉదయం నాలుగు గంటల నుండి క్యూలో నిలబడి యూరియా కోసం ప్రయత్నం చేశారు. అయితే యూరియా విషయం ఆ నోట ఈ నోట బయటకి పొక్కడంతో బీబీపేట రైతులతో పాటు చుట్టుపక్కల గ్రామల రైతులు పెద్ద ఎత్తున సొసైటీ వద్దకు చేరుకున్నారు. సొసైటీ సీఈఓ నర్సాగౌడ్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీకి సిబ్బంది సిద్ధమయ్యారు. ఒక్క ఉదుటన రైతులు సొసైటీ వద్దకు చేరుకోవడంతో సిబ్బంది వారిని అదుపు చేయలేకపోవడం, వారి తాకిడి తట్టుకోకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు రైతులను క్యూ పద్ధతి పాటించి ఎరువులు తీసుకోవాలని నచ్చ చెప్పడానికి ప్రయత్నం చేశారు. పోలీసులను తప్పుపట్టి ఆగ్రహించిన రైతులు పోలీసులపై తీరుపై అసహనం వ్యక్తం చేశారు. దీనిని అదుపులోకి తెచ్చే ప్రయత్నంలో భాగంగా స్థానిక ఎస్సై ప్రభాకర్ రైతులందరిని పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడ టోకెన్లు ఇవ్వడం ప్రారంభించారు.

**బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం...**

యూరియా పంపిణీ పోలీస్ స్టేషన్ వద్ద జరుగుతుందన్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ పసులాది బాలమని, పోలీస్ స్టేషన్ కు వచ్చి ఎస్ఐపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఖైదీలా ?అని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను దోపిడిదారులుగా, దొంగలుగా, దోషులుగా, చిత్రీకరించి పోలీస్ స్టేషన్ కు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. అధికార కాంగ్రెస్ పార్టీ రైతులపై అక్కసును కక్కుతుందని, రైతు వ్యతిరేకతను ప్రదర్శిస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తిండి తిప్పలు మాని ఒక్క యూరియా బస్తా కోసం వేకువ జామున నుండి సొసైటీ వద్ద పడికాపులు కాస్తే రైతులను నిందితులుగా పోలీస్ స్టేషన్లో కూర్చుండబెట్టడం విడ్డూరంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. శనివారం 660 యూరియా బస్తాలు వస్తే 930 టోకెన్లను పంపిణీ చేసి యూరియా పంపిణీలో సిబ్బంది అవకతలకు పాల్పడ్డారని రైతులు మండిపడ్డారు.

**యూరియా కష్టాలపై హరీష్ రావు ట్వీట్**

బీబీపేట రైతుల యూరియా కష్టాలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ట్వీట్ చేసి స్పందించారు. 'భూమి కోసం పోరాడిన లగచర్ల దళిత, గిరిజన, బలహీన వర్గాల రైతులపై అక్రమ కేసులు బనాయించి సంకెళ్లు వేశావు, నేడు బస్తా యూరియా కోసం పొలాలు వదిలి పోలీస్ స్టేషన్లకు వెళ్లి పడిగాపులు కాసే దుస్థితి రైతన్నకు తెచ్చావు, దేశానికి అన్నం పెట్టే రైతులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నేరస్తులా?, నీ చేతగాని పాలనతో రైతులను అరిగోస పెడుతున్నావు, రైతులను పోలీస్ స్టేషన్లో పెట్టి ఎరువుల పంపిణీ చేసే పరిస్థితులు తెచ్చిన నువ్వు చరిత్రహీనుడిగా మిగిలిపోక తప్పదు, రైతులను నేరస్తులుగా పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టిన నీ దుర్మార్గ వైఖరి యావత్ తెలంగాణ సమాజం గమనిస్తున్నది, తగిన సమయంలో బుద్ధి చెబుతుంది ' అని ఆయన ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు.

## వనవాసి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**మంగపేట, సెప్టెంబర్ 13 మనం న్యూస్:** ములుగు జిల్లా మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామంలో 27 మందికి మరియు కొత్తచీపురుదుబ్బ గ్రామంలో 70 మంది మొత్తం 97 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ 'గొరట్ల అశోక్, ప్రఖండ ప్రముఖ్ చౌలం, సాయి బాబు, మెడిసిన్ డిస్టబ్యుటర్ పండా. జగదీశ్, గ్రామ పెద్ద మనిషి తాటి. సారయ్య, అంగన్వాడీ టీచర్. కొమరం, చంద్రకళ, ఆశా వర్కర్ పాయం పార్వతి, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు గట్టిపల్లి అర్జున్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్, టీచర్ తాటి. సుజాత, గ్రామస్తులు, పాయం వెంకట్, నాగేష్ పాలొగొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



**తొర్రూరు, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లయన్ లక్ష్మీనరసింహారావులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో షీల్డ్, గిఫ్ట్, పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు మన జీవితంలో వెలుగులు నింపే దీపస్తంభం లాంటివారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి గురువులకు ఉందన్నారు. గురు దేవో భవ అని మన సంస్కృతి చెబుతుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, జిఎల్టి కోఆర్డినేటర్ శారద, కూల్ గ్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదిరాల నవీన్, రీజినల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,తమ్మి రమేష్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ఉనికి కోసమే 'ఎర్రబెల్లి' కపట ప్రేమ

- **కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే యూరియా కొరత**
- **ఈదులకంటి రవీందర్ రెడ్డి**



**రాయపర్తి,సెప్టెంబర్ 13 మనం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ నాయకులే ధర్నాకు పిలుపునిచ్చి రైతుల ధర్నాగా చిత్రిస్తున్నారని కేవలం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయపబ్బం గడుపుకోవడానికి ధర్నా చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం రాయపర్తి మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు కేంద్రం యూరియా సరఫరా చేయకుండా మొండివైఖరి ప్రదర్శిస్తుందని, యూరియా కొరతపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న దొంగ నిరాహార దీక్షలను చేస్తున్నారని అన్నారు రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర బిజెపి సర్కార్ వైఫల్యం అనని ఆరోపించారు. కేంద్రం ఇతర దేశాల నుండి యూరియా దిగుమతి చేసుకోలేకపోయారని అందువల్లే దేశవ్యాప్తంగా యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. రైతుల సంక్షేమం పైన మాట్లాడే అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గంలో అధికారులను అప్రమత్తం చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులే ధర్నా చేస్తూ రాజకీయ పబ్బం గడిపిస్తున్నారని అన్నారు. రైతులు బిఆర్ఎస్ కపటమటలు నమ్మవద్దని రైతులందరికీ సకాలంలో యూరియ అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతుల పట్ల పక్షపాతిగా ఉంటూ రైతుల అభివృద్ధి దేంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకాలను చేసి దేశానికి ఆదర్శంగా ఉందని రైతుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పర్వన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్రావు టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల పార్టీ ఉపాధ్యక్షులు వల్లపు కుమార్ స్వామి మండల సీనియర్ నాయకులు మచ్చ నిలయ ముఖ్య నాయకులు, ఉల్లెంగల నరసయ్య మైలారం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి నాయకులు కాంచనపల్లి వనజారాణి కెవ్వు కాశీనాథం మల్యాల నరసింహమూర్తి, గుగులోత్ యాకుబ్ పట్టణ యువత అధ్యక్షుడు పీరని ప్రవీణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

**బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్**



**రాయపర్తి,సెప్టెంబర్ 13 మనం న్యూస్:** రాయపర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా పక్షం కార్యశాల సన్నహ సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్ హాజరై వారు మాట్లాడుతూ నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండల కేంద్రంలో,గ్రామాలలోవిజయవంతంగా నిర్వహించాలి అని అన్నారు. అలాగే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం రోజున అలాగే, నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలు తో పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులకు వరి కి ఇస్తానన్న బోనస్ ఇవ్వలేదు, రుణమాఫీ అందరి రైతులకు కాలేదు, యూరియా లభించక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రెడ్డి అభ్యర్థి ని నిలబెట్టినవారు తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ ఏర్పాటు చేస్తానంటే నమ్ముతారా అని, ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని అన్నారు ఈ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ కనిగంటి కృష్ణారెడ్డి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన గందుల శ్రావణ్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శులు మందపురి రాజు నిమ్మల అనిల్ మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్‌పై పీడి యాక్ట్ అమలు

- **నిందితునికి కరీంనగర్ జైల్లో పీడి ఉత్తర్వులు అందజేత**
- **హత్య, హత్యయత్నాలు, దోపిడీలు, బెదిరింపులు సహా 20 కేసుల్లో నిందితుడిగా బండి శ్రీకాంత్**
- **శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తాం**
- **జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**




**జగిత్యాలసెప్టెంబర్ 13( మనం న్యూస్ ):** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండితరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడీ ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తుని గా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగింది. ఇట్టి నిందితునిపై గతంలో హత్య ,పలు హత్యయత్నం లు ,దొంగతనా లు,బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగింది. ఈ సందర్భం గా ఎస్పి మాట్లాడుతూ.. సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాము. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ కూడా అమలు చేస్తాము. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



## గంజాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**మంగపేట, సెప్టెంబర్ 14 మనం న్యూస్ :** గంజాయి అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి చెక్పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక బజాజ్ ఆటో అనుమానాస్పదంగా కనిపించడంతో దాన్ని తనిఖీ చేయగా 1.820 గ్రాముల గంజాయి తరలిస్తున్నట్లు తెలిపారు. దీని విలువ సుమారు 90000 ఉంటుందని తెలిపారు. మణుగూరు కు చెందిన సతీష్ సాగర్ కలీం దుర్గాప్రసాద్ శ్రీనాథ్ లు ఒక టీం గా ఏర్పడి సీలేరు నుంచి గంజాయి తెచ్చి చుట్టుపక్క ప్రాంతాలలో అధిక ధరలకు అమ్ముతున్నారని ఈ మేరకు రమణక్కపేటకు చెందిన శ్రీను అనే వ్యక్తికి ఇచ్చేందుకు రాగా తనిఖీలు పట్టుబడ్డారని తెలిపారు. అనంతరం వాటి వద్ద నుండి గంజాయి బజాజ్ ఆటో, రెడ్మీ ఫోను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి సేవించిన అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని, గంజాయి తరలిస్తున్నట్లు ఎవరికి సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారికి తగిన పారితోషకం అందిస్తామని సీఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై టివిఆర్ సూరి, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం ఆందోళన పడొద్దు

- **మండలానికి 1200 మెట్రిక్ టన్నుల యూరియా**
- **ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి**



**తాడ్వాయి, సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి రైతులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారితో ఎంత యూరియా దిగుమతి అయింది అని అడిగి దిగమతి రిజిస్టర్ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తాడ్వాయి మండలంలో ముందు రోజు వచ్చిన యూరియా లారీలతో 1200 మెట్రిక టన్నుల యూరియా తాడ్వాయి మండలానికి వచ్చింది అని రైతులు ఆందోళన చెందొద్దని సూచించారు. గత ఏడాది ఇదే సమయానికి 1000 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది అయిన యూరియా కొరత ఏర్పడలేదని, ఇప్పుడు తాడ్వాయి మండలంలో ఇరవై వేల ఎకరాల పంట సాగులో ఉన్నాడని, అందులో 9150 ఎకరాలు వరి సాగులో ఉన్నదని, 7500 ఎకరాలు మొక్కజొన్న సాగులో ఉన్నదని, 2500 ఎకరాలు పత్తి పంట సాగులో ఉన్నదని, మిగిలిన ఎకరాల్లో ఇతర పంటల సాగులో ఉన్నదని అన్నారు. అలాగే గత ఏడాది కంటే ఈ ఏడాది మొక్కజొన్న సాగు ఎక్కువ అయినందున వరి పంటకు ఒక యూరియా బస్తా అవసరం అయితే మొక్కజొన్న పంటకు 3 బస్తాల యూరియా అవసరం పడుతున్నందున కొద్దిగా యూరియా కొరత ఏర్పడిందని, అయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియా కొరత గురించి స్పష్టంగా చెప్పి, వెంటనే కావలసిన యూరియాను తక్షణమే పంపించాలని కోరారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలని యూరియా కొరతను సాకుగా చూపిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, ప్రజల వారి మోసపూరిత, కుట్ర పూరిత మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు. ప్రతి ఒక్క రైతుకు ఇంకొక రెండు మూడు రోజుల్లో యూరియా అందిస్తానని హామీ ఇచ్చారు. అయితే గత ఏడాది ఇదే సమయానికి 1000 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది అలాగే గత ఏడాది కంటే ఈ ఏడాది మొక్కజొన్న సాగు ఎక్కువ అయినందున వరి పంటకు ఒక యూరియా బస్తా అవసరం అయితే మొక్కజొన్న పంటకు 3 బస్తాల యూరియా అవసరం పడుతున్నందున కొద్దిగా యూరియా కొరత ఏర్పడిందని, అయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియా కొరత గురించి స్పష్టంగా చెప్పి, వెంటనే కావలసిన యూరియాను తక్షణమే పంపించాలని కోరారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలని యూరియా కొరతను సాకుగా చూపిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, ప్రజల వారి మోసపూరిత, కుట్ర పూరిత మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు. ప్రతి ఒక్క రైతుకు ఇంకొక రెండు మూడు రోజుల్లో యూరియా అందిస్తానని హామీ ఇచ్చారు.

## బీఎస్పీ మండల అధ్యక్షుడిగా మచ్చ సంపత్



**కరీంనగర్ సెప్టెంబర్ 13(మనంప్రతినిధి):** బహుజన సమాజ్ పార్టీ కరీంనగర్ ఈసి సమావేశంలో చొప్పదండి అసెంబ్లీ అధ్యక్షుడు కంపల్లి రాజు ఆధ్వర్యంలో మచ్చ సంపత్ ను రామడుగు మండలం బిఎస్పి పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. వీరి నియామకం పట్ల జిల్లా అధ్యక్షుడు , జిల్లా కమిటీ అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ రామడుగు మండలంలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతానికి ముందుకు తీసుకుపోవడానికి నా వంతు కృషి చేస్తానని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల యొక్క సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నియమ నిబంధనల ప్రకారం పని చేస్తానని అన్నారు.

# బీసీసీఐ అధ్యక్షుడి రేసులో భజ్జీ..!



భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎన్నికలపై ఉత్కంఠ కొనసాగుతోంది. అధ్యక్షుడి పదవి సహా కార్యదర్శి, కోశాధికారి పోస్టులకు ఎలక్షన్స్ జరుగనున్న నేపథ్యంలో పలువురు పేర్లు తెరపైకి వస్తున్నాయి. ప్రెసిడెంట్ పదవి కోసం టీమిండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ పోటీ చేస్తారనే కథనాలు వినిపించాయి. కానీ, మాస్టర్ బ్లాస్టర్ విముఖత చూపినట్టు సమాచారం. తాజాగా బీసీసీఐ అధ్యక్షుడి రేసులో ఉన్నాడంటూ మరో వెటరన్ పేరు ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. అతడు ఎవరో కాదు.. మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్లో సుదీర్ఘ అనుభవం కలిగిన హర్భజన్ సింగ్ ప్రస్తుతం కామెంటేటర్గా కొనసాగుతున్నారు. పాకిస్థాన్తో క్రికెట్ మ్యాచ్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న భజ్జీ బీసీసీఐ అధ్యక్ష పదవిపై ఆసక్తితో ఉన్నాడని టాక్. టీమిండియా లెజెండరీ స్పిన్నర్ అయిన అతడిని ఈసారి బరిలోకి దింపాలని పంజాబ్ క్రికెట్ సంఘం భావిస్తోంది. సెప్టెంబర్ 28న జరుగబోయే ఎన్నికలకు భజ్జీని నామినేట్ చేయాలని పీసీఏ పావులు కదుపుతోంది.ప్రతి రాష్ట్రం ఒక మాజీ ఆటగాడిని నామినేట్ చేసేందుకు వీలుంటుంది. సెప్టెంబర్ 20-21 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తామని బీసీసీఐ ఎన్నికల అధికారి ఏకే జోటి తెలిపాడు. సో.. వచ్చే వారంలో ఆసక్తిగల అభ్యర్థుల జాబితా రానుంది. దాంతో.. అప్పుడుగానీ ప్రెసిడెంట్ పోటీలో ఉండేది ఎవరు? అనే విషయంపై స్పష్టత వస్తుంది. అయితే.. తాను బీసీసీఐ అధ్యక్ష పదవి రేసులో ఉన్నాననే విషయాన్ని హర్భజన్ ఇంకా ధ్రువీకరించలేదు.

# భారత్ 2 న్యూజిలాండ్ 0



న్యూజిలాండ్‌తో డేవిస్ కప్ ప్రపంచ గ్రూప్-1 పోరులో భారత్ శుభారంభం చేసింది. అరంగేట్ర ఆటగాడు దంత్తా చాటడంతో శుక్రవారం రెండు సింగిల్స్ మ్యాచ్లోనూ భారతే గెలిచింది. తొలి సింగిల్స్లో దక్షిణేశ్వర్ 7-6 (7-5), 6-3తో జెరోమ్ కిమ్ను కంగుతినిపించాడు. అనుభవం లేని దక్షిణేశ్వర్ ఈ మ్యాచ్లో అనూహ్య ప్రదర్శన చేశాడు. బలమైన సర్వీసులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టాడు. నెట్ గేమ్లోనే ఎక్కువ పాయింట్లు సాధించాడు. కిమ్ కూడా పుంజుకోవడంతో సెట్ టైబ్రేకర్కు మళ్లింది. టైబ్రేకర్లో సర్వీసులతో విజృంభించిన దక్షిణేశ్వర్ తొలి సెట్ను కైవసం చేసుకున్నాడు. రెండో సెట్లో మరింత ఆత్మవిశ్వాసంతో ఆడిన భారత కుర్రాడు 5-3తో ఆధిక్యంలో నిలవడమే కాక.. అదే జోరుతో సెట్తో పాటు మ్యాచ్ను కైవసం చేసుకున్నాడు. సింగిల్స్‌లో కిమ్ ర్యాంకు 179 కాగా.. దక్షిణేశ్వర్ 626వ ర్యాంకులో ఉండడం గమనార్హం. రిజర్వ్ ఆటగాళ్లలో ఉన్న దక్షిణేశ్వర్‌ను ఇటీవల మెరుగైన ప్రదర్శన కారణంగా నేరుగా సింగిల్స్ ఆడే అవకాశం కల్పించాడు కెప్టెన్ రాజ్పాల్. ఆ నమ్మకాన్ని దక్షిణేశ్వర్ వమ్ము చేయలేదు. రెండో సింగిల్స్లో సుమిత్ నగాల్ 6-3, 7-6 (7-4)తో మార్క్ హస్లర్ను ఓడించాడు. తొలి సెట్ను తేలిగ్గానే గెలిచిన నగాల్కు రెండో సెట్లో ప్రత్యర్థి నుంచి గట్టిపోటీ ఎదురైంది. ఈ సెట్ను అతడు టైబ్రేకర్లో గెలిచి భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. శనివారం డబుల్స్ పోరులో రిత్విక్ బొల్లిపల్లి-శ్రీరామ్ బాలాజీ జంట జాకబ్ పాల్-డొమినిక్ స్ట్రీకర్ ద్వయంతో తలపడనుంది. భారత ఐరోపా జట్టుపై విదేశాల్లో చివరగా 1993లో నెగ్గింది. లియాండర్పేస్, రమేశ్ కృష్ణన్లతో కూడిన జట్టు డేవిస్ కప్ క్వార్టర్స్‌లో అప్పుడు ఫ్రాన్స్‌పై 3-2తో గెలిచింది.



# ఫిట్‌నెస్ టెస్టులో పాస్

మహిళల వన్డే వరల్ కప్ ముందు భారత జట్టుకు గుడ్న్యూస్. కొన్నిరోజులుగా జట్టుకు దూరమైన ప్రధాన పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ ఫిట్నెస్ సాధించింది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో గాయపడిన రేణుకా ఈమధ్యే వైద్య పరీక్షలతో పాటు ఫిట్నెస్ పరీక్షలోనూ పాసైంది. దాంతో.. వరల్ కప్ సన్నాహక సిరీస్ అయిన ఆస్ట్రేలియా పర్యటనలో ఈ స్పీడ్‌స్టర్ బరిలోకి దిగనుంది. ఈ విషయాన్ని శనివారం కోచ్ అమోల్ మజందార్ వెల్లడించాడు.'రేణుకా సింగ్ జట్టుతో కలిసి నెట్స్ సెషన్లో పాల్గొంది. మహిళల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్లో గాయపడిన ఆమె ఈమధ్యే కోలుకుంది. ఫిట్నెస్ టెస్టుతో పాటు వైద్య పరీక్షల్లోనూ ఆమె పాసైంది. భారత జట్టులో రేణుక చాలా కీలకమైన ప్లేయర్. పేస్, మీడియం పేస్ దళానికి ఆమెనే నాయకురాలు. చెప్పాలంటే తను టీమిండియాలో అంతర్భాగం' అని మజుందార్ తెలిపాడు.గత కొంత కాలంగా రేణుకా భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. పవర్ ప్లేలో వికెట్లు తీస్తూ ప్రత్యర్థిని ఒత్తిడిలో పడేస్తూ.. జట్టుకు ఇప్పటివరకూ 19 వన్డేలు ఆడిన రేణుకా 4.85 ఎకానమీతో 35 వికెట్లు పడగొట్టింది. ఒకసారి ఐదు వికెట్లు, మరోసారి నాలుగు వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టింది పేస్ గన్.

# పసిడి పోరుకు జైస్మీన్, నుపుర్



ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జైస్మీన్ లాంబోరియా, నుపుర్ షెరాన్ అదరగొట్టారు. జోరు కొనసాగిస్తూ ఫైనల్ దూసుకెళ్లి పసిడికి అడుగు దూరంలో నిలిచారు. శుక్రవారం మహిళల 57 కేజీల సెమీస్లో జైస్మీన్ 5-0తో ఒమైలిన్ అల్కాలా (వెనిజువెలా)ను చిత్తు చేసింది. ఫైనల్లో ఆమె పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత జులియా (పోలెండ్)ను ఢీకొంటుంది. మరో సెమీస్లో నుపుర్ షెరాన్ (80 కేజీల విభాగం) 5-0తో డుజ్గస్ సెమ (తుర్కియే)ను ఓడించింది. మ్యాచ్ ఆరంభం నుంచి వ్యూహాత్మకంగా ఆడిన నుపుర్ ప్రత్యర్థిపై క్రమం తప్పకుండా పంచ్లు విసిరి.. ఆధిపత్యం చెలాయించింది. మరోవైపు మీనాక్షి హుడా స్ఫూర్తిదాయక ప్రదర్శనతో సెమీఫైనల్ చేరి పతకాన్ని ఖాయం చేసింది. 48 కేజీల క్వార్టర్‌ఫైనల్లో అండర్-19 ప్రపంచ ఛాంపియన్ అలిస్ పామ్ఫ్రే (ఇంగ్లాండ్)ను మీనాక్షి చిత్తు చేసింది. ఈ బౌట్లో తన ఎత్తును ఉపయోగించుకుంటూ ఆమె తెలివిగా ఆడింది. బ్యాక్‌ఫుట్‌పైనే ఉంటూ ప్రత్యర్థిపై దాడి చేసింది. బలమైన డిఫెన్స్‌లో ప్రత్యర్థి పంచ్లను కాచుకుని విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో స్థానం కోసం అల్టాంట్ (మంగోలియా)తో భారత బాక్సర్ అమీతుమీ తేల్చుకోనుంది. మరోవైపు పురుషుల్లో జాదుమణి సింగ్ పోరాటం ముగిసింది. 50 కేజీల క్వార్టర్స్లో ప్రపంచ ఛాంపియన్ సాన్జార్ (కజకిస్తాన్) చేతిలో జాదుమణి పోరాడి ఓడిపోయాడు. దీంతో పురుషుల్లో భారత్ పోటీ ముగిసింది. 2013 తర్వాత పురుషుల విభాగంలో భారత్ ఒక్క పతకం కూడా సాధించలేక పోవడం ఇదే తొలిసారి.

# దసరాకి ప్రారంభం!



'వీరసింహారెడ్డి' విజయం తర్వాత కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని కలిసి మరో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. 'ఎన్బీకే 111' వర్కింగ్ టైటిల్తో పట్టాలెక్కనున్న ఈ చిత్రాన్ని వెంకట సతీశ్ కిలారు నిర్మించనున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని దసరా పండగ సందర్భంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. చరిత్రను.. భారీ యాక్షన్‌ను ముడిపెట్టి ఓ వినూత్నమైన ఎపిక్ స్టోరీతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు.. బాలయ్య ఇందులో మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నట్లు చిత్ర బృందం ఇది వరకు ప్రకటించింది. బాలయ్య ప్రస్తుతం ఈ సినిమాతో పాటు దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోనూ ఓ చిత్రం చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. దీనిపైనా విజయ దశమికి స్పష్టత వచ్చే అవకాశమున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులు సమాంతరంగా చిత్రీకరణ చేసుకోనున్నట్లు తెలుస్తోంది.

# అనుష్క బాటలో ఐశ్వర్య



సినీ తారలు ఒక్కోకరిగా సోషల్ మీడియాకు దూరమవుతున్నారు. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి తాను సోషల్ మీడియా నుంచి బ్రేక్ తీసుకోబోతున్నట్లు శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుష్క ప్రకటించిన కొద్ది గంటల్లోనే తాజాగా మరో నటి సోషల్ మీడియా నుంచి దూరం అవుతున్నట్లు తెలిపింది. తమిళ నటి ఐశ్వర్య లక్ష్మి తాజాగా సోషల్ మీడియాకు పూర్తిగా దూరమవుతున్నట్లు ప్రకటించింది. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే సోషల్ మీడియా తప్పనిసరి తాను మొదట్లో అనుకున్నానని.. కానీ కాలంతో పాటు మనము కూడా అప్డేట్ అవ్వాలన్న ఆలోచన తనను ఎంతగానో ప్రభావితం చేసిందని ఐశ్వర్య తెలిపింది. అంతేగాకుండా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని.. తాను సోషల్ మీడియాకు బానిసగా మారిపోయానని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నటి తెలిపింది. ఈ సందర్భంగా ఇన్స్టా వేదికగా ఒక పోస్ట్ పెట్టింది.నేను నా పని, పరిశోధనలపై దృష్టి పెట్టకుండా, సోషల్ మీడియా నా ఆలోచనలను దారి మళ్లించింది. సోషల్ మీడియా వలన నాలోని క్రియేటివిటీ పోయింది. నాలో నెగిటివిటీని పెంచడమే కాకుండా ఒక సర్కిల్లో లాక్ అయ్యేలా చేసింది. నాకు నేను ఏదో ఒక సూపర్ నెట్గా మారిపోవడం నాకు ఇష్టం లేదు. ఒక మహిళగా, నేను చాలా కష్టపడి నన్ను నేను మెరుగుపరుచుకున్నాను, కానీ సోషల్ మీడియాకి లొంగిపోవడానికి నేను ఇష్టపడలేదు. ప్రపంచం నన్ను మర్చిపోతుందనే రిస్కుకు నేను సిద్ధంగా ఉన్నాను. నాలోని కళాకారిణిని, నాలో ఉన్న చిన్న పాపని కాపాడుకోవడానికి నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. నేను ఇంటర్నెట్ నుండి పూర్తిగా అదృశ్యమవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. భవిష్యత్తులో మరింత అర్థవంతమైన బంధాలను, మంచి సినిమాలు చేయాలని ఆశిస్తున్నాను. నేను నిజంగా మంచి సినిమా చేస్తే, మీరు పాత తరహాలోనే ప్రేమను పంచుతారని ఆశిస్తున్నానంటూ ఐశ్వర్య రాసుకోచ్చింది.

# మీరు నా కుటుంబాన్ని నిలబెట్టారు

## మంచు మనోజ్ ఎమోషనల్ స్పీచ్



తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన 'మిరాయ్' భారీ విజయాన్ని అందుకుంది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ సినిమా తొలిరోజు రూ.27 కోట్లు వసూలు చేసింది. ఈ నేపథ్యంలో చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ''ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. ఒకటి అనుకుంటే మరోటి అయ్యేది. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారు'' అని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. తన పిల్లల విషయంలో ఎప్పుడూ భయం ఉండేదని మనోజ్ తెలిపారు. ''నేను పెరిగినట్లు నా పిల్లల్ని పెంచగలనా అని ఎప్పుడూ భయపడుతూ ఉండేవాడిని. ఆ భయాన్ని కార్తిక్ తీసేశారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. ' 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ప్రతి ఇంట్లో నుంచి మనోజ్ గెలవాలి అని కోరుకున్న వారందరికీ పేరుపేరునా పాదాభివందనం.



# జరిగిందొకటి.. చూపిందొకటి.. : మంచు లక్ష్మి

నటి మంచు లక్ష్మి ఇటీవల నిషేధిత బెట్టింగ్ యాప్లకు ప్రచారం చేసిన వ్యవహారంలో ఈడీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. దర్యాప్తు జరిగిన దాన్ని పక్కనపెట్టి మీడియా మరోదాన్ని హైలైట్ చేసిందని అసహనం వ్యక్తం చేశారు.''ఈ కేసులో చిట్టచివరి వ్యక్తిని విచారించాలని వారు భావించడం హాస్యాస్పదంగా ఉంది. అసలు ఇది ఎక్కడ మొదలైందనే దానిపై వారు దృష్టిపెట్టాలి. ఈ విచారణ అంశంపై మీడియాలో నాపై వచ్చిన వార్తలు చూసి చాలా బాధపడ్డాను. ఎందుకంటే మేం విచారణ ఒక విషయంలో ఎదుర్కొంటే.. మీడియా మరోదాన్ని హైలైట్ చేసింది. ఈ బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో డబ్బు ఎలా సమకూరుతోంది.. ఎక్కడికి వెళ్తోంది.. అనే విషయంపై వారు దర్యాప్తు చేస్తున్నారు. ఉగ్రవాదులకు నిధులు వెళ్తున్నాయా.. అనే దానిపై కూడా దృష్టిపెట్టారు. నాకు ఇవేవీ తెలియదు. 100 మంది ఈ బెట్టింగ్ యాప్స్ను ప్రమోట్ చేశారని తెలిపారు. ఆ జాబితాలో నేనూ ఉన్నానని చెప్పారు. అందుకే నేను విచారణకు వెళ్లాను. ఇదంతా ఒక్క నిమిషం పని'' అని మంచు లక్ష్మి అన్నారు. అసలు ఈ యాప్లు ఎక్కడ ప్రారంభమవుతున్నాయి. వీటి ఉనికి ఏంటి అనే పెద్ద సమస్యను అధికారులు ఎందుకు పరిష్కరించడం లేదని ఆమె ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసిన వ్యవహారంలో పలువురు సినీ ప్రముఖులు ఆగస్టులో ఈడీ విచారణకు హాజరయ్యారు. ఆగస్టు 13న మంచు లక్ష్మిని అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో నటులు ప్రకాశ్రాజ్, విజయ్ దేవరకొండ, రానాలను ఈడీ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.



# విజయ్ దేవరకొండని కలిసిన 'లిటిల్ హార్ట్స్ టీమ్

చిన్న సినిమాగా వచ్చి టాలీవుడ్లో సూపర్ హిట్ అందుకున్న 'లిటిల్ హార్ట్స్' చిత్రంపై టాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అగ్ర కథానాయకులు అల్లు అర్జున్, నాని, అక్కినేని నాగ చైతన్య, సుమంత్ వంటి పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు. తాజాగా యువ కథానాయకుడు విజయ్ దేవరకొండ కూడా 'లిటిల్ హార్ట్స్' చిత్ర బృందాన్ని కలుసుకున్నారు. ఈ సినిమా చూసిన తర్వాత విజయ్ దేవరకొండ.. దర్శకుడు సాయి మార్తాండ్‌తో పాటు హీరో మౌళి తనుజ్, హీరోయిన్ శివానీలను అభినందించినట్లు తెలుస్తోంది. అనంతరం విజయ్ తన క్లాతింగ్ బ్రాండ్ అయిన రౌడీ బట్టలను హీరో మౌళికి గిఫ్ట్‌ని ఇచ్చాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవు తున్నాయి. యూట్యూబర్ మౌళి తనుజ్, శివానీ నాగారం ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సాయి మార్తండ్ దర్శకత్వం వహించగా.. ఆదిత్య హాసన్ నిర్మించారు. రాజీవ్ కనకాల, అనితా చౌదరి, సత్య కృష్ణన్ వంటి నటులు కూడా ఇందులో ముఖ్య పాత్రలు పోషించారు.

WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన ప్రాంతాలు

నల్గొండ జిల్లాలో: నల్గొండ ఆర్సీ - నార్కెట్ పల్లి, చిట్యాల, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి, శాలి గౌరారం, తిప్పర్తి, కనగల్.
మిర్యాలగూడ ఆర్సీ - వేములపల్లి, దామరచర్ల, అడవి దేవులపల్లి, మాడ్గులపల్లి, నిడమనూరు, త్రిపురారం, అనుముల, తిరుమలగిరి, పెద్ద సూరారం.
దేవరకొండ ఆర్సీ - కొండమల్లేపల్లి, పీఏ పల్లి, గుండ్లపల్లి, చందంపేట, నీరుడు గొమ్ము, చింతపల్లి, గుర్రంపోడు, గుడిపల్లి.
మునుగోడు ఆర్సీ - చండూర్, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ.

యాదాద్రి భువనగిరి జిల్లా : ఆత్మకూరు ఆర్సీ, భువనగిరి ఆర్సీ, బీబీనగర్ ఆర్సీ.
అడ్డగూడెం, చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, రామన్నపేట, సంస్థాన్ నారాయణ్ పూర్, మోత్కూర్, ఆత్మకూర్, గుండ్లపల్లి, రాజాపేట.

మంచిర్యాల జిల్లాలో : చెన్నూరు ఆర్సీ - చెన్నూరు, జైపూర్, భీమారం, కోటపల్లి, మందమర్రి, అస్నాద్, పారుపల్లి.
మంచిర్యాల ఆర్సీ- లక్సెట్టిపేట, మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్, దండేపల్లి, జన్నారం.
బెల్లంపల్లి ఆర్సీ - కాసిపేట, బెల్లంపల్లి, వేమనపల్లి, నన్నేల, తాండూర్, భీమిని, కన్నేపల్లి.

విలేకరులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్లు
93466 31006, 93912 85007

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.